# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

,,,

**గురువారం, 22 ఫిబ్రవరి, 2001**

**వాల్యూం -- I నంబరు -- 6**

**శకసంవత్సరము - 1922, ఫాల్గుణ - 3**

THURSDAY, THE 22nd FEBRUARY, 2001
VOL-- I -- NO. 6
3 - PHALGUN , 1922 - S.E.

#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము ః ఆరవరోజు )
## గురువారము, 22 ఫిబ్రవరి, 2001

**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

విషయ సూచిక

1. సభా కార్యక్రమము
వాయిదా తీర్మానముల 1నుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

4. జీరో అవర్

5.	అర్జీల సమర్పణ

6.	సభాసమక్షంలో ఉంచిన పత్రములు

7.	ప్రకటన
కోత తీర్మానములను ప్రతిపాదించుట గురించి

8.	304 వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
రాష్ట్రంలోని కమ్యూనిటీ ఆసుపత్రులు మరియు పి.హెచ్.సి.లలో
ఆపరేషన్ థియేటర్లను ఏర్పాటు చేయుట గురించి

9.	2001 – 2002 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక
సాధారణ చర్చ (మొదటిరోజు)

---------

## సభాకార్యక్రమము
## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

SRI N. INDRASENA REDD (Malakpet): Madam Speaker, the clocks in the House show eight or nine minutes slow. May be the Telephone Department wrong. Correct time may be ascertained from the Meteorological Department and the clocks may be corrected.

మేడమ్ స్పీకర్ : ఒ.కె.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : మేడమ్, మేము ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము, దానిని చర్చకు అనుమతించండి.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి (మడకశిర) : అధ్యక్షా, ఒక ఎస్.టి. మహిళ మీద అత్యాచారం జరిగిందని మేము ఎడ్జర్న్మెంట్ మోషన్ ఇచ్చాము., దానిని దయచేసి అడ్మిట్ చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) : గిరిజన మహిళపై జరిగిన అత్యాచారం గురించి చర్చించడానికి అవకాశం ఇవ్వండి.

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr. Y.S.Rajsekhar Reddy and others regarding brutal rape of a tribal woman by CRPF Jawans on 16th February, 2001 at Gudimalkapur village, Samsthan Narayanapur mandal, Nalgonda district and another Adjournment Motion given notice of by Sri N.Narasimhaiah and others regarding gang-rape of Smt. Lakshmi a tribal woman on 16th February, 2001 by four CRPF jawans under the jurisdiction of Vayupalli village, Samsthan Narayanapur mandal, Nalgonda district causing agitation in the minds of tribals and other public in the State have been dis-allowed.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

నేను చెప్పేది మీరు వినండి. I have received 304 also in this regard. మీ నేమ్స్ కూడా అందులో ఇన్‌క్లూడ్ చేసి, 304ను నేను అడ్మిట్ చేస్తాను. Please resume your seats.

(తిరిగి అంతరాయం)

నేను 304లో మీ పేర్లు ఇన్‌క్లూడ్ చేస్తానని చెప్పాను కదా, అప్పుడు మీరు డిస్కస్ చేద్దురు గాని.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అసలు ఎడ్జర్నమెంట్ మోషన్స్ ఎందుకు, తీసెయ్యండి. అన్నీ 304 లే అంటే ఎట్లా? 304లు ఇప్పటికే చాలా వున్నాయి. సంఘటన జరిగి 3 రోజులు అయింది. గవర్నమెంట్ షుడ్ గెట్ ప్రిపేర్డ్. ముందర అది అలా చేయండి. అన్నిటికీ ఒకటే మంత్రమంటే ఎట్లా?

మేడమ్ స్పీకర్ : మీరే అన్నిటికీ ఒకటే మంత్రం చెబుతున్నారు. నేను 304 అలా చేస్తానని చెప్పాను. వాటీజ్ దిస్? నేను క్లియర్‌గా చెబుతున్నాను, 304 ను నేను అడ్మిట్ చేస్తాను. టుమారో ఐ విల్ అడ్మిట్ ఇట్.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : ఇప్పటికే 3 రోజులైంది.

MADAM SPEAKER: I have received your Privilege Motion also. I will examine it. Please resume your seat. ఇంద్రసేనా రెడ్డిగారూ , మీరు ఇచ్చిన ప్రివిలేజ్ నోటీసు కూడా నాకు అందింది. I will examine it. Please resume your seat.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## తుఫాను కారణంగా సంపర నియోజక వర్గంలో తీరం వెంబడి ఉన్న రోడ్లు, భవనాలు దెబ్బతినుట

ప్రశ్న నెం .41(2135)

శ్రీమతి పిల్లి అనంత లక్ష్మి (సంపర) : గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) ఆగస్టులో సంభవించిన తుఫాను, భారీ వర్షాల మూలంగా తూర్పుగోదావరి జిల్లాలోని 6 మండలాలు, 70 పంచాయతీలు గల సంపర నియోజక వర్గంలోని కోస్తా ప్రాంతం వెంబడి రోడ్లు, భవనాలు పూర్తిగా నష్టపోయిన మాట వాస్తవమేనా?

(ఆ) రోడ్లు అద్వాన్న స్థితిలో వున్నందున ఆటోలు, స్కూటర్ల వంటి తేలిక వాహనాలు కూడా ఆ రోడ్లపై వెళ్లడం సాధ్య పడడం లేదన్న మాట కూడా వాస్తవమేనా?

(ఇ) నష్టపడిన రోడ్లను అభివృద్ధి పరచడానికి స్పెషల్ ఆర్.ఆర్.ఎం. గ్రాంట్ల క్రింద ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్లను మంజూరునిస్తుందా?

(ఈ) అయితే పనులను ఎప్పటినుంచి ప్రారంభిస్తారు?

పంచాయతీరాజ్ శాఖా మంత్రి (శ్రీ పి.శ్రీనివాస రెడ్డి)

(అ) రోడ్లు కొంతమేరకు నష్టపోయిన మాట వాస్తవమేనండీ
(ఆ) కాదండి
(ఇ) జిల్లా కలెక్టర్ ఎఫ్.డి.ఆర్. క్రింద 2 పాఠశాల భవనాల పనులు, ఒక రోడ్డు పని కోసం వరుసగా రు.1.30, రు.5.50 లక్షలను మంజూరు చేసారు.
(ఈ) జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన పై 3 పనులు పూర్తి కావస్తున్నాయి.

శ్రీమతి పిల్లి అనంత లక్ష్మి : అధ్యక్షా, సంపర నియోజక వర్గంలో 56 కి.మీ. పొడవున రోడ్డు వుంది, 6 మండలాలు, 70 పంచాయతీలు వున్నాయి. ఎక్కువగ్రామాలు సముద్ర తీర ప్రాంతంలో చేరి వున్నాయి. గతంలో మా నియోజక వర్గానికి ఆర్.ఆర్.ఎం, స్పెషల్ ఆర్.ఆర్.ఎం., జన్మభూమి నిధులు తక్కువగా కేటాయించడమైనది. రోడ్లు పూర్తిగా పాడైపోయాయి. కాబట్టి ఎక్కువగా నిధులను కేటాయించి, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించవలసిందిగా పంచాయతీరాజ్ శాఖామంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పినట్లుగా చెడిపోయిన రోడ్లకు ఇప్పుడు మంజూరు చేయబడిన నిధులే కాకుండా, మిగిలిన రోడ్ల గురించి వివరాలు తెప్పించుకుని, వివిధ గ్రాంట్ల క్రింద మరమ్మతులు చేపట్టడం జరుగుతుంది.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) : సంపర నియోజక వర్గం బలహీన వర్గాలు, మత్స్య కార్మికులు ఎక్కువగా నివసించే ప్రాంతం. అక్కడ ముఖ్యమైన సమస్య, సముద్రపు కోత . అక్కడ వున్న బలహీన వర్గాల వారి కాలనీలు కొట్టుకుపోతున్నాయి. పైనుంచి వచ్చే వాగులు, వంకల వల్ల కూడా రోడ్లు సర్వ నాశనం అయిపోయాయి. ఈ మధ్య నేను చూసాను. మీరు ఇచ్చే, 5, 6 లక్షల రూపాయలతో అక్కడ పనులేమీ కావు. సముద్రపు కోత నుంచి ఉప్పాడు లాంటి గ్రామాలలో రోడ్లు బాగా దెబ్బ తిన్నాయి. ఆ గ్రామాలలో బలహీన వర్గాల వారు ఎక్కువగా వున్నారు కాబట్టి వారికి ఎక్కువ నిధులను కేటాయించాలి. మీరు ఎప్పటిలోగా కేటాయిస్తారో చెప్పండి.

శ్రీమతి బి.శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ) : అధ్యక్షా, సంపర నియోజకవర్గమే కాకుండా ప్రతి చోటా కూడా పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ వారు రోడ్లు వేస్తున్నారు కాని, ఎక్కడా మెయిన్టెనెన్స్ అనేది సరిగా జరగడం లేదు. మా రాయలసీమ ప్రాంతంలో

కూడా వర్షాలకు రోడ్లు అన్నీ కొట్టుకుపోయాయి. వాటిని ఇంతవరకూ మరమ్మత్తు చేయలేదు. ఆర్.ఆర్.ఎం. గ్రాంట్ క్రింద రోడ్లు రిపేర్ చేస్తామని చెబుతున్నారు కాని ఆ గ్రాంట్ క్రింద కొత్త రోడ్లను జిల్లా పరిషత్ వారు జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో వేస్తుండంవల్ల ఆర్.ఆర్.ఎం. గ్రాంట్ క్రింద రిపేర్లకు నోచుకోని దుస్థితిలో పంచాయతీ రోడ్లున్నాయి. దీనికి తగిన చర్యలు తీసుకుని, ఆర్.ఆర్.ఎం. గ్రాంట్ క్రింద మంజూరు చేసే నిధులను రోడ్ల రిపేర్లకే వాడే విధంగా తగిన సూచనలను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకర రావు (బుగ్గారం) ః అధ్యక్షా, తుఫాను కారణంగా పంచాయతీరాజ్‌కు సంబంధించిన రోడ్లన్నీ కూడా పూర్తిగా చెడిపోయాయి. ప్రభుత్వ పక్షాన రోడ్ల రిపేర్లకు నిధులు మంజూరు అయినట్లుగా జిల్లా పరిషత్తులకు వివరాలతో పంపించడం జరిగింది. ఎస్టిమేట్స్ కూడా అయిపోయాయి, వర్క్స్ స్టార్ట్ చేద్దామంటే, పనులను ఆపివేయమని అన్నారు. వాటిని ఇమ్మీడియట్‌గా స్టార్ట్ చేయిస్తారా?

శ్రీ బి.జనార్ధన్ (చిన్నూరు) ః అధ్యక్షా, అడిగిన వెంటనే అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు. తుఫాను, భారీ వర్షాల కారణంగా అదిలాబాదు జిల్లాలో చెన్నూరు, సిర్పూర్ కాన్‌స్టిట్యుయెన్సీలలో రోడ్లు పాడై, 2 వీలర్స్ కాక, బస్సులు, లారీల లాంటి పెద్ద వాహనాలు కూడా తిరగలేని పరిస్థితి వుంది. గ్రామీణ ప్రాంతాలలో రోడ్లన్నీ తెగిపోయాయి. దీనిపై మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, స్పెషల్ ఆర్.ఆర్.ఎం. గ్రాంట్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డి ః ఈ ప్రశ్న సంపర నియోజక వర్గానికి సంబంధించింది.

మేడమ్ స్పీకర్ ః అంతవరకే సమాధానమివ్వండి.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డి ః గౌరవ సభ్యురాలు రెయిజ్ చేసిన సంపర నియోజకవర్గంలోని దెబ్బ తిన్న రోడ్ల విషయంలో, సముద్ర తీరాన వున్న రోడ్లకు ఇప్పుడు చేపట్టిన పనులే కాకుండా, మిగతా వివరాలన్నీ కూడా సమగ్రంగా సేకరించి, తగిన చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

## రైతులకు సరసమైన ధరలపై నాణ్యమైన విత్తనాల సరఫరా

LAQ.No. 42 (633)

Sarvasri Y.S.Rajasekhar Reddy (Pulivendl), N.Varadarajula Reddy (Proddutur), D.Nagender (Asifnagar), Younis Sultan (Khammam), and N. Indrasena Reddy : Will the Minister for Agriculture be pleased to state:

a) whether any steps have been taken by the Government for supply of sufficient quantity of quality seeds at reasonable price to the farmers; and

b) the steps taken by the Government in arranging liberal finance through Finance Institutions?

Minister for Agriculture (Sri Vadde Shobhanadriswara Rao) :

(a) and (b) : Yes Madam. Statement placed on the Table of the House.(Annexure - 1)

ఉ.8.40

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వ సబ్సిడి ద్వారా సప్లయి చేసే విత్తనాలు ప్రభుత్వ సంస్థలద్వారాకానీ, వారు నిర్ణయించిన ఏజెన్సీల ద్వారా కానీ సప్లయి చేసే విత్తనం మొలకెత్తకుండా పోయిన విషయం వాస్తవమా? అటువంటి విత్తనాలు సప్లయి చేసిన ఎంత మంది మీద కేసులు పెట్టారు? ప్రభుత్వం సప్లయి చేసిన వేరుశనగ విత్తనాలు రైతులు తీసుకుపోకుండా డిపోలలోనే ఉన్న మాట వాస్తవమా? రైతులకు 50 శాతం సబ్సిడీ క్రింద ఇచ్చిన నాణ్యతలేని విత్తనాలు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు సప్లయి చేసినా ఆ విత్తనాలు పనికి రావని , మొలవవని తీసుకెళ్లకుండా ఆ విత్తనాలు డిపోలలోనే ఉండిపోయాయి. వడ్లు, వేరుశనగ విషయంలో రైతులు సదరు హార్వెస్ట్‌లో నష్టపోయారు. వేరుశనగ విత్తనానికి ప్రభుత్వం 50 శాతం సబ్సిడి ఇచ్చినా రైతులు తీసుకువెళ్లకుండా ఉన్నారు. మార్కెట్‌లో వేరుశనగ బస్తా రు.500 లకు దొరికితే, ప్రభుత్వం రు.250 కి 50 శాతం సబ్సిడీకి ఇచ్చినప్పటికీ ఈ ఉద్యోగస్తులు, కొనుగోలుదారులు, దళారీలు 50 శాతం సబ్సిడీని ఏ మాత్రం రైతులకు ఉపయోగపడనివ్వకుండా తినేయడం జరుగుతోంది. వడ్లు 1 కిలోకి రు.2.00లు సబ్సిడీ లభిస్తోంది. అవి నాణ్యత లేనివి. ఎక్కడంటే అక్కడే కొని రైతులకు సప్లయి చేయడం వల్ల లక్షలాది వరినారుమళ్లు చెడిపోయాయి. రైతులు సర్వనాశనమయినారు. ఆ విధంగా సప్లయి చేసిన ఎంత మంది మీద చర్య తీసుకున్నారు.

లోన్స్ విషయం చూసినట్లయితే, బ్యాంకర్స్‌ని పిలిచి కలెక్టర్లు మీటింగ్స్ పెట్టినాకూడా , రైతులకు బ్యాంకులద్వారాకానీ, సహకార సంఘాల ద్వారా గాని లోన్స్ ఇవ్వనందువల్ల రైతులు బజారులో రెండు, మూడు రూపాయల వడ్డీ చొప్పున అప్పు తీసుకొని చేస్తున్నారు. అందువల్ల రైతులు అప్పులు తీర్చలేని స్థితికి చేరుకొని వందలాది మంది రైతులు చనిపోవడం జరిగింది.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావుః అధ్యక్షా, వ్యవసాయ రంగంలో విత్తనం ఒక ప్రధానమయిన ఇన్‌పుట్. గత సంవత్సరాలలో ఆయా జిల్లాలలో, ఆయా పంటలకు సంబంధించి ఏమేరకు విత్తనాలు విత్తారో దానికి కావలసిన టోటల్ విత్తనం రిక్వైర్‌మెంట్ ఏమిటి, అందులో కొంత మంది రైతులు తమ వద్ద పండించుకున్న దాని నుండే విత్తనాలు తీసుకుంటారు, కొంత మంది కొంటారు, దీనినే సీడ్ రీప్లేస్‌మెంట్ అంటారు. దానిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఒక అంచనా తయారుచేసి సీడ్ పొజీషన్‌ని చేయడం జరుగుతుంది. సీడ్ సరఫరాల్లో ప్రైవేట్ కంపెనీలవారు ఎక్కువగా హైబ్రీడ్స్, హైవాల్యూ సీడ్స్ అమ్ముతూ ఉంటారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ కార్పొరేషన్ కొన్న విత్తనాలను ఇస్తూ ఉంటాము. ఎక్కడయినా కొన్ని కొన్ని సందర్భాలలో కొన్ని విత్తనాల విషయంలో నాణ్యత, జర్మినేషన్ లోపం జరుగుతూ ఉంటుంది. అటువంటి సందర్భాలు కొన్ని ఉంటాయి. వాటిని పరిశీలించి ఏపిస్టేట్ సీడ్స్ కార్పొరేషన్ నుండి ఇచ్చి ఉంటే అది మన ప్రభుత్వ సంస్థ కాబట్టి వీలయినంతవరకూ ఆ సీడ్‌నీ రీప్లేస్ చేయడమో, లేకపోతే కొన్ని సందర్భాలలో నష్టం జరిగితే , దానికి ఒక అంచనా తయారుచేసి నష్టపరిహారాన్ని ఒక మారల్ అబ్లిగేషన్‌గా ఇవ్వడమో జరుగుతుంది.

సీడ్ ఆక్ట్ 1996లోగానీ, సీడ్ రూల్స్‌లోకానీ ఈ నాటికీ జర్మినేషన్‌లో నష్టం జరిగినా, పంట దిగుబడిలో నష్టం జరిగినా నష్ట పరిహారం ఇచ్చే అంశం అందులో లేదు. మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. సీడ్ ఆక్ట్‌లో మార్పు తీసుకురావాలి, దీని ద్వారా ప్రైవేట్ సీడ్ కంపెనీల విషయంలోనూ మార్పులువస్తాయి. ఇటీవల కాలంలో హైబ్రీడ్ సీడ్ ఎక్కువగా వాడుకలోకి వచ్చింది . వారి పాత్ర ఎక్కువగా వస్తూ ఉంది. కాబట్టి వారియొక్క యాక్టివిటీస్ సీడ్ ఆక్ట్‌లో తీసుకురావాలని, అదే విధంగా రైతులకు నష్టపరిహారం ఇచ్చేటట్లుగా తీసుకురావాలని కోరడం జరిగింది. దీనిని ఇంకా కేంద్ర ప్రభుత్వం పరిశీలించవలసి

ఉంది. మన రాష్ట్ర ప్రభుత్వం ఇంతకుముందు పెస్టిసైడ్స్ ఆక్ట్‌లో మార్పు తీసుకురావాలని కోరడం జరిగింది. మార్పు తేవడం జరిగింది. ఇక సీడ్ ఆక్ట్ పరిశీలనలో ఉందని చెప్పారు. అది వచ్చినట్లయితే, మనం ఈ విషయంలో సమర్థవంతంగా నియంత్రించడానికి అవకాశం ఉంటుంది. ఈ రోజు ఉన్న పరిస్థితిలో రైతు తనకు నష్టపరిహారం జరిగిందని భావిస్తే, కన్స్యూమర్‌ఫోరమ్‌కి అప్లయి చేయాలి. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌వారు రైతుకు సదరు కంపెనీ నుండి సంభవించిన నష్టం గురించి అనలైజ్ చేసి కన్స్యూమర్‌ఫోరంకి పంపిస్తారు. ఆ ఫోరమ్ జడ్జిమెంట్ ఇస్తుంది. ఆ విధంగా కంపెనీ కాంపెన్‌సేషన్ చెల్లిస్తుంది. వేరుశనగ విత్తనానికి సంబంధించినంతవరకూ, ఈ ప్రభుత్వం అత్యంత శ్రద్ధ తీసుకొని 2,30,000 క్వింటాల్ సీడ్స్‌ని గత సంవత్సరం సప్లయి చేసింది. అంతకుముందు సంవత్సరం 1,40,000 క్వింటాల్స్ ఇచ్చింది. మన ప్రభుత్వం రైతుకు సీడ్‌ని అందించాలనే దృష్టితో , ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో వరి, తరువాత వేరుశనగ ప్రధానమయినవని , వేరుశనగ ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ఎక్కువగా పండుతోందని తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా మన చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి సీడ్స్‌ని సేకరించి ప్రక్క రాష్ట్రాలకన్నా ఎక్కువ సబ్సిడి కూడా ఇచ్చాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: మంత్రిగారు ఎంతో పెద్దగా చెప్పారు. మాకు ఏమీ అర్థం కాలేదు. ఉపన్యాసం మాత్రం ఇచ్చారు. గత సంవత్సరం చాలా విత్తనాలు ఇచ్చామని అన్నారు. కాని వారు ఇచ్చిన కాగితంలో 9 శాతం మాత్రం ఇచ్చినట్లు ఉంది. క్రితం సంవత్సరం వేరుశనగ విషయంలో రైతులు ముఖ్యంగా రాయలసీమలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అనేకసార్లు ఈ విషయమై చెప్పినాకూడా, వారు సప్లయి చేశామని అంటూనే ఉన్నారు. ఈనాడు వారు ఎంత ఇచ్చారనేది చూసినట్లయితే, 9 శాతం మాత్రమేఅని ఉంది. అన్ని చోట్లా తీసుకువచ్చి ఇచ్చామని అంటున్నారు కాగితంలో మాత్రం 9 శాతమనే ఉంది. అసలు అడిగేదేమంటే ఈనాడు క్వాలిటి లేని విత్తనాలు ఇవ్వడంవల్ల , డూప్లికేట్‌వి ఇవ్వడంవల్ల అనేక మంది రైతులు నష్టపోయారు. నష్టపోయి చాలా మంది ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. ఈ ప్రభుత్వం ఇంతకుముందు ప్రైవేట్ కంపెనీ సీడ్ ఏజెన్సీలతో ఒక మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్‌కి వచ్చి వారిచ్చిన విత్తనాలు మొలకెత్తనట్లయితే, మొలకెత్తినా సరిగ్గా పువ్వు రానట్లయితే, పువ్వు వచ్చినా విత్తనం రానట్లయితే సదరు ఏజెన్సీనే బాధ్యత తీసుకోవాలనీ, దాని కోసం నంబర్స్ ఇచ్చి, ఏ దుకాణం ద్వారా ఏ నంబర్ అమ్ముతున్నారో ఆ రైతు నుండి ఆ సమాచారం తీసుకొని కంప్లయింట్ చేసి వారి నుండి కాంపెన్‌సెషన్ తీసుకురావడం కోసం యం .వొ.యు వారితో చేసామని ఇంతకుముందే ఈ ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు ఆ విధంగా దీనిని అమలుచేస్తారా, లేదా?

రెండవ విషయం, విత్తనాలు వచ్చే జూన్‌లో వేసుకునేవాటికి ఇప్పుడు ఫిబ్రవరి, మార్చ్ నెలల్లో ప్లాన్ చేయాలి. అగ్రికల్చర్ ఇయర్లీ ప్లాన్ ఈ ప్రభుత్వం దగ్గర ఉందా? ఉన్నట్లయితే ఎప్పుడు ప్రారంభం చేస్తారు, ఇప్పటి వరకూ పూర్తి చేస్తారు? ఎప్పుడు ఈ ఇయర్లీ ప్లాన్ ఫైనల్ చేస్తారు. క్రితం సంవత్సరం వర్షాలు పడిన తరువాత సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో ప్లాన్ చేసారు. ఫిబ్రవరి, మార్చ్ నెలల్లో చేస్తే ప్రొడక్షన్ ప్రాపర్‌గా చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ రెండు ప్రశ్నలకు సమాధానం మంత్రిగారి నుండి కరెక్ట్‌గా రావాలని కోరుతున్నాను.

శ్రీ వి. శోభనాదీశ్వరరావు: మన రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా దేశంలో ఇతర ఏ రాష్ట్ర ప్రభుత్వాలు చేయని విధంగా చేసింది. ఈనాడు సీడ్ ఆక్ట్‌లో కొన్ని లోపాలు ఉండడంవల్ల, సీడ్ కంట్రోల్ రూల్స్‌లో కొన్ని లోపాలు ఉండడంవల్ల రైతులకు ప్రయోజనాలు సక్రమంగా కలగడంలేదనే ఉద్దేశ్యంతో ఒక యం .వొ.యు. తీసుకువచ్చి సీడ్ ఉత్పత్తిదారులను మరింత అకౌంటబుల్ చేసి వారిని రెస్పాన్సిబుల్ చేసి సరయిన విత్తనాలు రైతులకు అందేటట్లుగా చేయడం, ఒకవేళ సరఫరా చేసిన విత్తనాలలో లోపం ఉంటే దానికి అప్రాప్రియేట్‌గా నష్టపరిహారం చెల్లించే విధంగా ఒక అవగాహనా ఒప్పందపత్రాన్ని తయారుచేసి డిస్కస్ చేయడం జరిగింది .

ఉ.8.50

డిస్కస్ చేయడం జరిగింది. దానిని న్యాయ శాఖకు పంపితే క్లియరెన్స్ కూడా వచ్చింది. 114 సీడ్ కంపెనీల వారు మెమోరండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ (ఎమ్.ఓ.యు) కి అంగీకరిస్తామని తెలిపారు. జాతీయస్థాయిగా ఉన్న సీడ్ కంపెనీలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విధంగా కండీషన్స్ పెట్టి నియంత్రించడానికి ప్రయత్నించడమేమిటని అడిగితే, కేంద్ర వ్యవశాయ శాఖ వీటిని పరిశీలించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తయారు చేసిన ఎమ్.ఓ.యు. ని ఇతర రాష్ట్రాల వ్యవసాయ శాఖల వారు పరిశీలించి చేస్తే బాగుంటుందని చెప్పడం జరిగింది. అతి త్వరలో దీనికి ఒక రూపము తీసుకువచ్చి ఎమ్.ఓ.యు.లు సంతకాలు చేయడం జరుగుతుంది.

ఖరీఫ్ పంట కాలములో విత్తనాల పొసెషన్ గురించి చెప్పారు. మేము ఒక సంవత్సరానికి కాదు, 5 సంవత్సరాలకు తయారుచేసి, అడ్వాన్స్‌గా దానికి కావాల్సిన ప్రొడక్షన్ ప్రోగ్రామ్స్ విత్ ఇన్ ది స్టేట్ గానీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి గాని తీసుకొని ఫౌన్డేషన్ సీడ్ , బ్రీడ్ సీడ్ అవన్నీటి గురించి యాక్షన్ తీసుకొంటున్నాము. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు సీడ్ కొరత లేకుండా ఎప్పుడూ పొసెషన్ చేయడం జరుగుతోంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- 5 సంవత్సరాలని హౌజ్‌ని మిస్‌లీడ్ చేస్తున్నారు.

SRI V.SOBHANADRESWARA RAO : That the action plan consists so many other components and it is not seed alone. Seed is one of the inputs. దీనికి సంబంధించినప్పుడు పొసెషన్ చేసుకొనే ఉంటున్నాము. There was never any difficulty.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట) :- అధ్యక్షా, సుమారు పది సంవత్సరాల నుండి డూప్లికేటు విత్తనాలు మన రాష్ట్రములోకి వస్తున్నాయి. కాని ఎన్నడూ నష్టపరిహారం ఇచ్చిన సంఘటనలు లేవు. గత సంవత్సరం 'కార్గిల్' విత్తనం వచ్చింది. వీటి వల్ల మా జిల్లాలోని రైతాంతగం చాలా దెబ్బతింది. కొంత మంది పై కేసులు పెట్టి, జైలుకి పంపించాము. రైతులకు ఇంతవరకు నష్టపరిహారము రాలేదు. ఆ కంపెనీ నుండే ' ఎక్సెల్ ' అనే విత్తనం వచ్చింది. దీని వల్ల కుడా మా రైతాంగం దెబ్బతింది. ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని కంపెనీ వారితో మాట్లాడి, వారిని బెదిరించో ఏదో చేసి రూ. 2కోట్ల 50లక్షలు దేశంలోని ఏ రాష్ట్రము వారు ఇప్పించని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం అందించి ఇప్పించినందుకు ముఖ్యమంత్రి గార్కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంకా కొంత మంది సుమారు రూ. 30 లక్షలు ఒరిజినల్ బిల్స్ డ్యూస్ ఉన్నవారికి ఇప్పిస్తే బాగుంటుందని కోరుతున్నాను. మీరొక చట్టం తెస్తున్నారని గతంలో మరియు రైతు జన్మభూమిలో మంత్రిగారు మరియు ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది.

(అంతరాయం)

ప్రభుత్వం చేసే మంచిని వారు అర్థం చేసుకోవాలి. మీకు చెడే కనిపిస్తుంది. 10 సంవత్సరాల నుండి డూప్లికేటు విత్తనాలు వస్తున్నా వారి ప్రభుత్వం పట్టించుకోలేదు.

శ్రీ డి.నాగేందర్ :- మీరు ఈనాడు పేపర్ చూడండి. రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు.

శ్రీ ఇ. దయాకరరావు:- డా.చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుంటూరు లోని ప్రత్తి రైతాంగం నష్టపోయి స్ట్రైక్ చేస్తే వారిపై ఫైరింగ్ జరిపించారు. నష్టపరిహారం మాత్రం ఇవ్వలేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకొంటే మేము వారికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఇచ్చాము. మీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని తెలియజేస్తున్నాను. డూప్లికేటు

విత్తనాల వల్ల నష్టవస్తుంటే అవి తయారు చేసిన కంపెనీల నుండి నష్ట పరిహారము ఇప్పించడానికి చట్టం తెస్తున్నామని చెప్పారు. వాటికి సంబంధించిన వివరాలు సభకి అందజేయాలని కోరుతున్నాను. ఈ చట్టాని తప్పక తీసుకురావాలని కోరుతున్నాను.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి (కమలాపురం) :- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెపుతూ, నకిలీ విత్తనాలను సరఫరా చేసిన సంస్థల వల్ల పంట నష్టం జరిగితే, ఆ నష్టపోయిన రైతాంగానికి, ఆ సంస్థ ద్వారానే నష్టపరిహారం చెల్లించే విషయంలో ఈ ప్రభుత్వం చొరవతీసుకొంటోందనీ, దానికనుగుణంగా కేంద్ర ప్రభుత్వ సీడ్ యాక్ట్‌ని మార్చడానికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకొంటున్నామని చెప్పారు. సంతోషం. కానీ ప్రభుత్వ పరంగా మీరు విత్తనాలు ఇచ్చినప్పుడు పంటనష్టం సంభవిస్తే మీరు నష్టపరిహారము చెల్లిస్తారా ? ఇది మీరు చేయాల్సిన కార్యక్రమమే కదా. ప్రయివేటు వ్యాపారస్థులు విత్తనాలు సప్లయి చేస్తే, పంట నష్టము జరిగితే సీడ్ యాక్ట్ మార్చాలని కోరారు. అది బాగానే ఉంది. మీ ప్రభుత్వం విత్తనాలు సబ్సిడీ క్రింద ఇచ్చినప్పుడు, అవి మొలకలెత్తనప్పుడు మీరు నష్ట పరిహారము ఇవ్వాలి కదా. మీరు నష్టపరిహారము ఇస్తారా ? మేలురకమైన విత్తనాలను వ్యవసాయ శాఖ వారు తీసుకోవడం లేదు. రైతుల నుండి నాసి రకమైన విత్తనాలు కొనడం, తూర్పారపెట్టడం, సబ్సిడీనంతా వ్యవసాయాధికారులే తింటున్నారు. రైతులకు అందజేస్తోంది చాలా తక్కువ అని తెలియజేస్తున్నాను. మీరు ఎంత సబ్సిడీ ఇస్తున్నారు ? మార్కెటులో ఎంత రేటు ఉంది ? ఏ ప్రకారంగా విత్తనాలు మందూరు చేస్తున్నారు. విచారణ చేస్తారా ? చెప్పండి.

శ్రీ ఎన్. నర్సింహయ్య :- అధ్యక్షా, 1997వ సంవత్సరం తరువాత పేరుకుపోయి ఉన్న ఋణాలకు సంబంధించి కమర్షియల్ బ్యాంకులు వడ్డీని మాఫీ చేస్తున్నాయి. ఎక్కువ మంది రైతాంగం కో-ఆపరేటీవ్ బ్యాంకు ద్వారా తీసుకొంది. కానీ ఆ కో-ఆపరేటీవ్ బ్యాంకు వడ్డీ మాఫీ చేయడం లేదు. వడ్డీ మాఫీ చేయుటకు ప్రభుత్వమేమైనా ఆలోచన చేస్తుందా ? చేస్తే ఎప్పటి లోపు చేస్తారో దయచేసి మంత్రిగారు చెప్పాలి.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు) :- అధ్యక్షా, సీడ్ యాక్ట్‌ని కొన్ని అమెండ్‌మెంట్స్ కోసం రికమండ్ చేయడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం. ఇది అమలులోకి వచ్చే లోపు, కొన్ని కంపెనీలు గత కొన్ని సంవత్సరాలుగా, హై బ్రీడ్ సీడ్ పేరుతో సరఫరా చేయడం దాని వల్ల రైతాంగం నష్టపోవడం జరుగుతోంది. ఈనాడు ఏదైతే ఎమ్.ఓ.యు. అమలు గురించి కృషి చేస్తామంటున్నారో దాంట్లో రైతులు పెట్టుబడి పెట్టిన డబ్బుకి అనుగుణంగా నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకొనె విధంగా పొందుపరచడానికి చర్యలు తీసుకొంటారా ? రైతులు 7,8 వేల రూపాయాలు ఎకరానికి గాను ఖర్చు పెడితే నష్టపరిహారము క్రింద మీరు 5,6 వందల రూపాయలు ఇవ్వడం సరైనది కాదు. రైతుల పెట్టుబడులకు అనుగుణంగా నష్టపరిహారము వచ్చే విధంగా దీంట్లో తగిన మార్పులు చేయడానికి మీరు పరిశీలన చేస్తారా ?

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :- అధ్యక్షా, దయాకరరావు చెప్పినట్లు వరంగల్ జిల్లాలో 9వ తేదీ ఆగస్ట్ నెలలో కంప్లయింట్ వచ్చినప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ మరియు కంపెనీ ప్రతినిధులతో అఫెక్టైన ప్రతి మండలాన్ని తిరిగి, సైంటిఫిక్‌గా what is the off-take, క్రాప్ ఈల్డ్ ఎంత నష్టం జరిగింది అనే సైంటిఫిక్‌గా అంచనాలు వేయించాము. ముందు చెప్పినట్లు నష్ట పరిహారము ఇచ్చే అంశము ఆక్చువల్‌గా లేకపోయినా ఆ కంపెనీ వారిని పిలిపించి ఇవ్విధంగా నష్టము జరిగిందనీ, రైతులు చనిపోవడం జరిగిందని చెప్పాము. వారు వారి డిస్ట్రిబ్యూటర్ లోపమని అన్నారు. అయినా సరే You should take the moral responsibility అని, ఖచ్చితముగా రైతులకు చెల్లించాలని చెప్పి ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారము నేను, గౌరవ మంత్రి శ్రీహరి గారు అధికారులను కూర్చోపెట్టి మాట్లాడి రైతులకు నష్టపరిహారము రూ. 2కోట్ల 25 లక్షలు చెల్లించేందుకు ఒప్పించి కలెక్టరు గార్కి వారిచే అందజేశాము.

ఉ.9.00

మా అంచనాలు తయారు చేసిన దానికి అనుగుణంగా ఆ రైతులకు ఎంతెంత నష్టం జరిగిందో లెక్కల తయారు చేశారు. దాని ప్రకారం పేమెంట్స్ చేయడం జరిగింది. దేశంలో ఎక్కడా కూడా ఈ విధంగా , ఇంత పెద్ద మొత్తంలో రైతులకు నష్ట పరిహారం యివ్వడం జరగలేదు. మొట్టమొదటిసారిగా మనమే రైతులకు యిలా నష్టపరిహారం యివ్వడమన్నది చేయడం జరిగింది.

రెండవ విషయం, సీడ్స్ మీద సబ్సిడీ యిస్తున్నారా అని అడిగారు. ఒక్క గ్రౌండ్‌నట్ మీద మాత్రమే సబ్సిడీ యిస్తున్నాము. మిగిలినవి జనరల్‌గా ప్రైవేటు కంపెనీలలో ' లో వాల్యూ, హై ప్రాఫిట్,' ఉంటాయి. ' హై వాల్యూ, లో వాల్యూ సీడ్స్ ' వాళ్లు తయారు చేస్తూ వుంటారు. కాని, మనం సర్వసాధారణంగా , 'వరి ' మరి కొన్నింటిలో ,'హై వాల్యూ, లోప్రాఫిట్ ' వచ్చేలా చేస్తున్నాము. వీలైనంతవరకు ఆ రేట్లు రైతులకు సరసమైనవిగా అందేట్లు చేస్తున్నాము. ప్యాడీకి there is no subsidy . గ్రౌండ్‌నట్‌కు కె.జి.కి రూ.5.25 పైసలు సబ్సిడీ యిచ్చాము. ఏ ప్రభుత్వం కూడా యింత పెద్ద మొత్తం సబ్సిడీ ఇంతవరకూ యివ్వలేదు. మన ప్రక్కన కర్ణాటక గవర్నమెంట్ వుంది. ఆ బార్డర్ నుంచి అక్కడి రైతులు ఇక్కడికి వచ్చి , మన అనంతపురం జిల్లాలో రైతులకు యిచ్చిన సీడ్‌ను తీసుకు పోవడం కూడా జరిగిందని మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు నరసింహయ్య గారు , కోపరేటివ్ బ్యాంకుల 'డ్యూస్' గురించి అడిగారు. దానిని పరిశీలించవలసి వుంది. అలాగే గౌరవ సభ్యులు ఎమ్.ఓ.యు. గురించి అడిగారు. మేము కూడా, ఆ ' సీడ్ యాక్ట్ అమెండ్‌మెంట్ 'యింకా ఎప్పటికి జరుగుతుందోనని, ఈలోపలే రైతులకు సహాయం చేయాలన్న ఉద్దేశ్యంతో ఎమ్.ఓ.యు. తీసుకున్నాము. దీనిలో ఖచ్చితంగా సీడ్ జర్మినేషన్ వల్ల తప్పు జరిగితే, సీడ్ ఎంత యిచ్చారో దానిని రీప్లేస్ చేయడమే కాకుండా, రైతు ఆ సీడ్ స్టోర్ చేయడానికి అయ్యేటువంటి కాస్ట్ కూడా అందులో పెడుతున్నాము. అలాగే ఈల్డ్ విషయంలో కూడా, వాళ్లు ప్రకటించిన రేటు లేబుల్ మీద ఎంతవుందో , అంత రాని పరిస్థితులలో కేవలం సీడ్ లోపం జరిగితే దానిని కూడా అప్రాప్రియేట్‌గా కాంపెన్‌సేట్ చేయడానికి జిల్లా లెవల్‌లో, స్టేట్ లెవల్‌లో కమిటీల వారు యిచ్చే రిపోర్టును బట్టి నష్ట పరిహారం యివ్వడం జరుగుతుంది. ఈ సందర్భంలో ఎ.పి. సీడ్స్, ప్రభుత్వ రంగ సంస్థకు సంబంధించినది కనుక ఎక్కడయినా లోపాలు జరిగాయని తెలిసినట్లయితే, అప్పుడక్కడ ఆ సీడ్స్‌ను రీప్లేస్ చేయడం, కొన్ని సందర్భాలలో నష్ట పరిహారం యివ్వడం కూడా జరుగుతోంది. ప్రభుత్వ రంగ సంస్థ కనుక we are owning the moral responsibility and we are helping the farmers. అదే సమయంలో రైతులకు ఈ విత్తనాల కొనుగోళ్ల విషయంలో కొనుగోలు గురించి 'కరపత్రాలు ' వేసి వాటిని పెద్ద ఎత్తున రైతులకు అందజేయడం జరిగింది. కొన్ని కొన్ని సందర్భాలలో బిల్లులు లేకుండా రైతులు విత్తనాలు కొంటారు. తక్కువ రేటులో వస్తున్నాయని ప్రక్క యింటిలో వుండే రైతువద్ద విత్తనాలు తీసుకుని, మోసపోవడం జరుగుతోంది. ప్రభుత్వం ఖచ్చితమైన చర్యలు తీసుకుని లక్షలాది రూపాయలు, అంటే దాదాపు గత సంవత్సరం సుమారు రూ. 70 లక్షల వర్త్ గల సీడ్‌ను డిటైన్ చేయడం, సీజ్ చేయడం జరిగింది. కేసులు కూడా పెట్టడం జరుగుతోంది. అలాగే రైతులు కూడా కొన్ని కొన్ని నేలల్లో హైబ్రీడ్ కాటన్ వేయడం కరెక్టు కాదని , కొన్ని ప్రాంతాలలో రైతులను ఎడ్యుకేట్ చేయడానికి కూడా ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ టి.జీవన్ రెడ్డి (జగిత్యాల) :- మేడమ్,

(అంతరాయం )

MADAM SPEAKER: I have already given more than twenty minutes time to this question.

(అంతరాయం )

జీవన్ రెడ్డి గారూ, మీరు సీనియర్ మెంబర్, మీరు యిలా చేస్తే ఎలా? I will not allow anybody. Please resume your seat.

(అంతరాయం )

ప్రశ్నకు 25 నిమిషాలు సమయం యివ్వడం జరిగింది. ఎవరికి సభలో అవకాశం రాకపోతే వాళ్లు మైకు విరగ్గొట్టడం జరిపితే ఎలా? సీనియర్ మెంబర్సే యిలా చేస్తే ఎలా? ఇలా అవకాశం రాకపోతే మైకులు విరగ్గొట్టే పరిస్థితి వుంటే 295 మైక్స్ విరుగుతాయి. సీనియర్ మెంబర్స్ యిలా చేయడం పొరపాటు. It is not correct. You have to follow the rules.

(అంతరాయం )

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, I am on a Point of Order.

MADAM SPEAKER: Yes, what is your Point of Order.

శ్రీ వై.రామకృష్ణుడు :- గౌరవ సభ్యులు ఎవరయినప్పటికీ సంబంధించినటువంటి విషయాల మీద చర్చించడానికి , ఎవరి అభిప్రాయాలు వారు చెప్పడానికి రైట్ వుంది. ఎంత ఎమోషనల్‌గా చెప్పినప్పటికీ, హౌస్ ప్రాపర్టీని డ్యామేజ్ చేయడం జరిగితే,హౌస్ ప్రాపర్టీకి నష్టం జరిగితే చర్య తీసుకోవలసిన అవసరం వుంది. Therefore, according to our rules of procedure and code of conduct, under rule 324, Damage to the property of the House, when a Member deliberately causes damage to the property of the House, the value thereof as determined by the Speaker or by an officer authorised by him, shall be recovered from the Member.

మేడమ్ స్పీకర్ :- డ్యామేజ్ అయిన ప్రాపర్టీ నష్టాన్ని రికవర్ చేయడం జరుగుతుంది.

(అంతరాయం )

ఉ.9.10

శ్రీ టి.జీవన్‌రెడ్డి: అధ్యక్షా, అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: దేనికి అవకాశం ఇవ్వాలి.

డా. జి.చిన్నారెడ్డి (వనపర్తి) : అధ్యక్షా, మమ్ములను భయపెట్టిస్తున్నారా?

( అంతరాయం)

మేడమ్ స్పీకర్: దేనికి భయపెట్టడం, మైక్ విరగగొట్టి మళ్లీ బయపడతారా అండీ? ఈజ్ ఇట్ ప్రాపర్

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) : అధ్యక్షా, క్లారిఫై చేస్తారు.

మేడమ్ స్పీకర్: ఏమి క్లారిఫై చేస్తారు. దయచేసి వినండీ, దయచేసి కూర్చోండి. నేను చెప్పేది వినండి దివాకరరెడ్డిగారు. సభ్యులు ఏదైనా ఒక ఇస్యూ వచ్చినప్పుడు ఆవేశకావేశాలు ఉండవచ్చు, సీనియర్ సభ్యులై వుండి మైక్ విరగ కొడతారా? ఎంతవరకు సమంజసం? నేను అవకాశం ఇవ్వనటువంటి ప్రతియొక్క సభ్యుడు మైక్ విరగకొడితే ఎట్లాగండీ, ? ఈయొక్క ప్రశ్న మీద మనం 25 నిముషములు తీసుకోవడం జరిగింది. నిజంగా ఇంకా ఇన్‌ఫర్మేషన్ కావాలనుకున్నప్పుడు లేకపోతే క్లా రిఫికేషన్ కావాలనుకున్నప్పుడు రెగ్యులర్ బడ్జెట్ ఉన్నది, అగ్రికల్చర్ డిమాండ్స్ ఉన్నాయి వాటి మీద మాట్లాడడానికి సభ్యులకు అవకాశం ఉన్నది. అంతే కాని మైక్ విరగకొట్టడం సబబు అండీ? 1983 నుంచి సభ్యులుగా ఉన్నారు. కొంత కాలం మంత్రిగా పనిచేశారు, మంత్రిగా పనిచేసిన వారు మైక్ విరగకొట్టడం ఏమిటండీ?

(అంతరాయం)

మైక్ విరగకొట్టి సర్దుతారా అండీ, ఈ హౌస్‌లో ఆ విధంగా చెబితే ఏట్లాగండీ? వెంకటరెడ్డిగారు సర్దినంత మాత్రాన విరిగిన మైక్ బాగుపడదు. మళ్లీ తిరిగి బాగుచేయించాల్సిందే. అది పద్ధతి కాదు.

No, I will not allow anybody. ఇకముందైనా అటువంటి ఆవేశాలు తగ్గించుకోవడం బెటర్.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా,పాయింట్ ఆఫ్ ఆర్డర్

MADAM SPEAKER: What is your point of order?

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, రూల్ 284 క్రింద a Member may with the permission of the Speaker make a personal explanation....... నాశిరకమైన విత్తనాలు సరఫరా చేసిన విషయంలో ప్రభుత్వం తీసుకొనే చర్యలు గురించి సమస్య వచ్చింది. స్వయంగా ముఖ్యమంత్రిగారు పత్తి విత్తనాల గురించి కరీంనగర్ వచ్చినప్పుడు ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు.

MADAM SPEAKER : No, I will not allow anybody. Please resume your seats.

(అంతరాయం)

దయచేసి కూర్చోండి. క్వొశ్చన్ నెం .1963

SRI K.VIJAYARAMA RAO : Madam Speaker, I am ready to answer. But I am being prevented to speak.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: అధ్యక్షా, మీరు, ఆవేశంతో సభ ఆస్తి నష్టం చేసినట్లు నాపైన ఆరోపణ చేస్తున్నారు. దయచేసి మైక్ చూడండి . ఏ విధంగాను మైక్‌కు నష్టం జరగలేదు. ముఖ్యంగా రైతుల సమస్యలు చర్చించేటప్పుడు మా తెలంగాణాలో కరీంమ్‌నగర్ జిల్లాలో వరుసగా పత్తి రైతులు ఆత్మ హత్యలు చేసుకొనే పరిస్థితి ఉన్నది. Let me explain.

మేడమ్ స్పీకర్: మీరు సబ్జెక్టు మీదకు పోతే ఎట్లాగండీ, What is this? This is not correct.
(కాంగ్రేస్ సభ్యులందరు తమ తమ స్థానాలలో నిలుచున్నారు రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి, ప్రభుత్వ నియంతృత్వ పరిపాలన నశించాలి అని నినాదాలు )

MADAM SPEAKER: I will not allow anybody. I have seen it. This is not correct. Please resume your seats. It is already 9.15 a.m.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, ప్రొటెస్టు చేసే దానికి మైక్ ఇవ్వరా? We want to express our protest. You please give us mike.

ఉ.9.20

(అంతరాయం)

అధ్యక్షా, దీంట్లో రెండు ఇంపార్టెంట్ విషయాలు ఉన్నాయి. ఒకటి ప్రశ్నకు సంబంధించినదైతే, రెండవది యనమల రామకృష్ణుడు లేవనెత్తిన అంశముకు సంబంధించినది. ఒకే ఒక సభ్యురాలు వేసిన మొదటి ప్రశ్నకు తమరు 10 మందికి అవకాశం ఇచ్చారు. ఈ ప్రశ్న తెలుగుదేశం వారు వేశారు. విత్తనాలపైన వేసిన ప్రశ్న కాంగ్రెస్ సభ్యులు వేసిన ప్రశ్న. మీరు మాలో కొంతమందికి అవకాశం ఇచ్చారు, వారిలో కొంతమందికి అవకాశం ఇచ్చారు. అయితే కాంగ్రెస్ వారు వేసిన ప్రశ్నపై మాట్లాడటానికి కాంగ్రెస్ సభ్యులకు అవకాశం ఇవ్వటం న్యాయమైనది. ఈ రాష్ట్రం రైతులతో ముడిపడి ఉన్న రాష్ట్రం. ఈ రాష్ట్రంలో నూటికి 70 మంది రైతాంగమే ఉన్నారు. ఈ ప్రశ్న రైతు సమస్యలపైన కాబట్టి చాలామంది తమ ఆవేదన వ్యక్తంచేయదలచారు. శాసనసభ్యుల నియోజకవర్గాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైన, రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైన ప్రభుత్వానికి తెలియచెప్పి ప్రభుత్వ సహాయం పొందాలని సభ్యులు భావించారు. ఎక్కడా లేనివిధంగా ఈ రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వాటిని నివారించటానికి ప్రభుత్వం ఒక మార్గం చూపిస్తుందనే ఉద్దేశ్యంతో మేము ఈ ప్రశ్నను లేవనెత్తాము. తమరు ఒక్క నిమిషం, ఒక్క సెకండు మా సభ్యునికి మాట్లాడటానికి అవకాశం ఇవ్వకుండా వేరేవిధంగా 20 నిమిషాల టైమ్ స్పేర్ చేయటానికి పూనుకున్నారు. ఇక్కడ (హౌస్) ప్రాపర్టీ నష్టం జరిగిందని, దానిపై నష్టపరిహారం చెల్లించాలని వారు లేని సమస్యను తీసుకువస్తే............

మేడమ్ స్పీకర్: లేని సమస్య ఎక్కడ?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: నేను damage ను సపోర్ట్ చేయటంలేదు. నిజంగా damage జరిగిఉంటే వారు అప్పుడు ఆ సమస్యను లేవనెత్తితే అర్థం ఉండేది. ఆవిధంగా జరగనప్పటికీ ఈ రకంగా టైమ్ వృథాచేయటానికి మంత్రివర్యులు ప్రయత్నించటం న్యాయం కాదు. వారు గతంలో సభాధ్యక్షులుగా కూడా చాలా కాలం పనిచేశారు. ఇక్కడ ఫ్రిరుఝ్హ జరిగిందని మీరనేట్లయితే you please show us.

MADAM SPEAKER: Is this your protest? Please resume your seat.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: మేడమ్, ఒక్క నిమిషం సభ్యునికి మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. తన ఆవేదన తెలియపరచుతాడు. కరీంనగర్ రైతుల దయనీయ పరిస్థితిని సభ దృష్టికి తీసుకువస్తారు. మేము ఆవేదనతో అడుగుతున్నాము తప్ప మరొకటి కాదు. ముఖ్యమంత్రిగారు స్పందించాలి. మీకూ గౌరవంగా ఉంటుంది. స్పందించకుండా ఉండటం న్యాయమా?

గౌరవసభ్యులు చెప్పింది విని ముఖ్యమంత్రిగారు స్పందించాలి. సభా నాయకుడు సభలో ఉండి మౌనంగా ఉండటం న్యాయం కాదు.

MADAM SPEAKER: I have given you opportunity, కూర్చోండి. Everybody wants to speak. గౌరవసభ్యులు దివాకరరెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు. ప్రశ్న టి.డి.పి.వారు వేసినా, కాంగ్రెస్‌వారు వేసినా, మజ్లిస్‌వారు వేసినా, సి.పి.ఎం.వారు వేసినా ఆ ప్రశ్నకు సంబంధించిన సిగ్నటరీస్‌కు అవకాశం ఇస్తూనే మిగిలిన పార్టీలకు సంబంధించిన సభ్యులకు కూడా అవకాశం ఇస్తున్నాను. ఆవిధంగా వెళుతున్నాము.

సభ్యులందరికీ అందులో భాగంగా అవకాశం ఇచ్చాను. ఈ ప్రశ్న ఇంపార్టెన్స్ చూసే 25 నిమిషాలు అవకాశం ఇచ్చాను. అందరు సభ్యులను శాటిస్‌ఫై చేయాలంటే it is very difficult for the Speaker. సభ్యులందరూ కోఆపరేట్ చేస్తేనే స్పీకర్ సభను సక్రమంగా నిర్వహించటానికి వీలుంటుంది. మేమెవరము కోఆపరేట్ చేయము, మీరొక్కరే సభ నడిపించాలంటే it is very difficult for the Speaker to run the House. సభ ప్రాపర్టీకి నష్టం జరగలేదని అంటున్నారు. కళ్లకు కట్టినట్లు మనం చూడటం జరిగింది. మైక్ పడేయటం, పేపర్లన్నీ జీవన్‌రెడ్డిగారు చింపేయటం నేను చూశాను. నేను శాటిస్‌ఫై అవ్వకపోతే మంత్రిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తినంత మాత్రాన నేను రికవరిగురించి చెప్పేదానిని కాదు. ఈ సబ్జక్ట్‌పై మీరు మాట్లాడాలనుంటే మీరు బడ్జెట్‌పైన, అగ్రికల్చర్ డిమాండ్స్‌పైన మాట్లాడేప్పుడు మాట్లాడవచ్చు. ఒక్క ప్రశ్నలో అన్ని ఆన్సర్స్ రావాలంటే కష్టం. కాబట్టి సభ్యులందరూ కోఆపరేట్ చేయండి. అందరూ సహకరించినట్లయితే మనం ముందు క్వశ్చన్‌కు వెళ్లవచ్చును.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: నేను ఏ పరిస్థితుల్లో ఆవేశం ప్రకటించవలసి వచ్చిందో చెబుతాను.

మేడమ్ స్పీకర్: కూర్చోండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: రైతులను కాపాడండి. నాకు శిక్ష వేసినా అభ్యంతరం లేదు, రైతులను కాపాడండి. కరీంనగర్ జిల్లా రైతాంగానికి నష్టం భర్తీచేస్తామని ముఖ్యమంత్రిగారిని చెప్పమని చెప్పండి.

MADAM SPEAKER: Question No.1963, Minister for Roads and Buildings.

(INTERRUPTIONS)

SRI K. VIJAYA RAMA RAO: You called my name. I want to answer, but he is disturbing. 'ఎ' ప్రశ్నకు సమాధానం ఎక్స్‌ప్రెస్ హైవేల విషయంలో ప్రస్తుతానికి ప్రతిపాదనలు ఏమీ లేవు.

శ్రీ టి. జీవనరెడ్డి: అధ్యక్షా, ........

(అంతరాయం)

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) : మేడమ్, నా రైట్స్‌ను తమరు restore చేయాలి. It is my right to ask.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: స్పీకర్‌గారూ, మీరు దాదాపు అందరు సభ్యుల అభిప్రాయాలను విన్నారు. The opinion is almost unanimous. Somehow, the farmers are being taken for a ride. నకిలీ విత్తనాల విషయంలో రైతులు చాలా రకాలుగా మోసగింపబడుతున్నార నే విషయం ప్రతిఒక్కరూ ఒప్పుకుంటున్నారు. అటుప్రక్క, ఇటుప్రక్క ఒకే రకమైన అభిప్రాయాలను వ్యక్తీకరించుచున్నప్పుడు, is it not your responsibility to suggest some sort of a tangible enquiry, may be a House Committee or something which is better than a House Committee. ఆవిధంగాచేసి మరలా ఇటువంటి విషయాలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉన్నదా, లేదా? సి.ఎమ్.గారు నకిలీ విత్తనాలకు సంబంధించి గట్టి చర్యలు తీసుకుంటామని, కాంపెన్‌సేషన్ తీసుకుంటామని కరీంనగర్‌లో చెప్పారు. అది ఆచరణీయం కాకుండాపోతే ఎట్లా? అల్టిమేట్‌గా రైతులు నష్టపోతుంటే, ఆత్మహత్యలు చేసుకుంటుంటే పట్టించుకోరా?

మేడమ్ స్పీకర్: ఒకసారి క్లోజ్ చేసిన డిస్కషన్ ఇప్పుడు వచ్చి మరలా ఓపెన్ చేస్తామంటే ఎట్లా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నేను ఇష్యూ మాట్లాడటంలేదు. హౌస్‌లో జరుగుతున్న విషయాలు మీ దృష్టికి తీసుకురావాలని, మీ ద్వారా ప్రజల దృష్టికి తీసుకురావాలని మాట్లాడుతున్నాను. అందరం హౌస్‌లో ఉన్నాము. అపోజిషన్ పార్టీలవారు కూడా ఉన్నారు. దివాకరరెడ్డిగారు లేటుగా హౌస్‌లోకి వచ్చారు. లేటుగా వచ్చి ఆయన సమస్యపై స్పందించారు. సమారు 25 నిమిషాలు ఈ సమస్యపై చర్చ జరిగింది. ఇంపార్టెంట్ ఇష్యూ మాట్లాడుతున్నారు కాబట్టి ఏవిధంగా సమస్యలు ఎనలైజ్ చేసుకోవాలని, ఏవిధంగా సమస్యలు పరిష్కరించటానికి చర్యలు చేపట్టాలనే ఆలోచనతో నేను కూడా వచ్చి కూర్చున్నాను. 25 నిమిషాలు దీనిపై చర్చ జరిగిన తరువాత మీ అనుమతితో తరువాత ప్రశ్నకు వెళ్లటం జరిగింది. ప్రతి సభ్యునికి మాట్లాడే హక్కు ఉంది. మైకు విరగ్గొట్టే హక్కు మాత్రం లేదు. ఆయన ఆవేశంతో మైకు విరగ్గొట్టడం, కాగితాలు చింపి మీ మీద విసరడం జరిగింది. ఇది జరిగిన తరువాత దివాకరరెడ్డిగారు వచ్చి మైకు విరగ్గొట్టలేదని అన్నారు. మైకు విరిగిందో, లేదో మీరే చూడండి. ఆ మైకు విరిగింది. ఎందుకు తప్పులు చెబుతారు? ఎందుకు అసత్యాలు చెబుతారు? ఇది మీకు సబబా? ఇది మంచిది కాదు. సమాధానం చెప్పటానికి మేము సిద్ధంగా ఉన్నాము, సమస్యల పరిష్కారానికి సిద్ధంగా ఉన్నాము. బెదిరించి, మైకులు విరగ్గొట్టి, రౌడీయిజం చేస్తామంటే ఇది హుందాతనం కాదని తెలియచేస్తున్నాను.
ఉ.9.30

శ్రీ టి. జీవనరెడ్డి: మేడమ్ స్పీకర్, నాకు ఏ శిక్ష వేసినా అభ్యంతరం లేదు, రైతులను కాపాడండి.

మేడమ్ స్పీకర్: ప్లీజ్, కూర్చోండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ముఖ్యమంత్రిగారు సమస్యను పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. వారు మైకు విరగ్గొట్టారని అంటున్నారు. అన్ని మైకులు సవ్యంగానే ఉన్నాయి. 'రౌడీయిజం' అంటున్నారు, ఏమిటండీ ముఖ్యమంత్రిగారు పనికిరాని మాటలన్నీ మాట్లాడతారు. అధ్యక్షా, ఇది చాలా తప్పు. ఇది సమస్యను తప్పుదోవ పట్టించే ప్రయత్నం తప్ప మరొక టి కాదు. సభ్యులు బాధ ఎక్స్‌ప్రెస్ చేయటానికి చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. దానికి 'రౌడీయిజం' అంటారా? ఆయనకి మేము 'స్ట్రీట్ రౌడీస్'గా కనపడుతున్నామా? ఇది తప్పు. జరుగుతున్నదానిపై ఒక ప్రాపర్ ఎంక్వయిరీ వేపిస్తారా, లేదా? హౌస్ కమిటి వేపిస్తారా, లేదా? దీనికి జవాబు చెప్పమనండి. ఎంక్వయిరి సంగతి మాట్లాడమనండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు గంట లేటుగా రావటంవల్ల వచ్చిన ఇబ్బంది ఇది. ఎందుచేతనంటే అధ్యక్షా, మైకు ఇలా పైకిలాగి వేశారు. ప్రెస్ వారు చూస్తున్నారు, మీరు చూస్తున్నారు. ఇంతమంది సభ్యుల

సమక్షంలో ఇది జరిగింది. మైకు పైకి లాగి, పేపర్స్ చించి విసిరేస్తే రాజశేఖరరెడ్డిగారు, దివాకరరెడ్డిగారు వచ్చి మైకు విరగలేదు, అసలు మైకు పట్టుకోలేదని మాట్లాడితే ఏమనాలో అర్థంకావటంలేదు. శాసనసభలో ఇది మంచి సాంప్రదాయం కాదు. చేసిన తప్పు ఒప్పుకోవాలి, లేదా ఫైన్ కట్టాలి. దానిని సమర్థించుకుంటూ అసలు విషయాన్ని వారే డైవర్ట్ చేస్తున్నారు. ఈ విషయంపై 25 నిమిషాలు చర్చ జరిగింది. ప్రభుత్వం సమాధానం చెప్పింది. మిగిలిన క్వశ్చన్స్ కూడా చర్చకు రావాల్సిన అవసరం ఉన్నది. సభ్యులు దీనిపై ఇంకా డిస్కస్ చేయాలంటే డిమాండ్స్‌పైన లేక బడ్జెట్‌పైన మాట్లాడేప్పుడు డిస్కస్ చేయవచ్చు. అప్పుడు డిస్కస్ చేయండి తప్ప ఒక క్వశ్చన్ పట్టుకుని క్వశ్చన్ అవర్ మొత్తం డిస్కస్ చేస్తూ పోతామంటే రూల్స్ అనుమతించవు.

శ్రీ డి. నాగేందర్: మేడమ్, 'రౌడీయిజం' అనే ఆ మాటను విత్‌డ్రా చేసుకోమని చెప్పండి.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ యనమల రామకృష్ణుడు నేను ఆలస్యంగా వచ్చానని అనుకున్నారు. నేను స్పీకర్‌గారికంటే, ఆయనకంటే ముందు వచ్చిన విషయం వారు గుర్తుంచుకుంటే మంచిది. మీ గడియారం ప్రకారం నేను హౌస్‌లోకి 10 నిమిషాల ముందు వచ్చాను. ఆ విషయం తెలుసుకోకుండా మాట్లాడవద్దు. సభను తప్పుదోవ పట్టించేదెవరో అందరికీ తెలుసు, రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. సమస్య ఒక మైకుకు సంబంధించినది కాదు. ఈ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల మాదిరిగా మైకుకు కూడా స్క్రూలు లూజుగా ఉన్నాయి. అవి లూజుగా ఉండటంవల్ల with all anguish జీవనరెడ్డిగారు దానిని పట్టుకున్నప్పుడు రెండు స్క్రూలు ఊడిపోయాయి. అంతకంటే మరొకటి కాదు. రెండు స్క్రూలు ముఖ్యమా లేక రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ముఖ్యమా దయచేసి చెప్పండి. కనీసం ఇప్పటికైనా సమస్య తీవ్రతను గుర్తించండని కోరుతున్నాను.

నేను హౌస్‌కు ముందు వచ్చానా లేక వై.ఎస్. రాజశేఖరరెడ్డి హౌస్‌కు ముందు వచ్చాడా అనేది ముఖ్యం కాదు. రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, వారు బ్రతకలేకపోతున్నారు. అగ్రికల్చర్, ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయినది. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తూ పెద్దపెద్ద కంపెనీలు డబ్బు మూటగట్టుకోగలుగుతున్నారు. రైతులు నాశనం అవుతున్నారు. దీనిపై ప్రాపర్ ఎంక్వయిరీ వేయించటానికి ప్రభుత్వం ఎందుకు ముందుకురావటంలేదు? ఛీఫ్ మినిష్టర్‌గారు ఇక్కడే ఉన్నారు. హౌస్ కమిటి లేక మరొకటి వేసి ప్రాపర్‌గా ఎంక్వయిరీ చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా ఉన్నాను. ఈ ఇస్యూపైన ఏవిధంగా స్పందించాలో ఆవిధంగా స్పందించటానికి సిద్ధంగా ఉన్నాను. అపోజిషన్ లీడర్ మాట్లాడుతూ మైకును లాగలేదు, స్క్రూ లూజుగా ఉందన్నారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: నీకు స్క్రూ లూజు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నీకే స్క్రూ లూజుగా ఉంది. మైకుకు స్క్రూ లూజుగా లేదు. సభ్యులు ఏమిచేశారో టి.వి.ల్లో ప్రజలందరూ చూశారు, అన్నీ రికార్డులలో ఉన్నాయి. మైకు లాగి ప్రక్కన పారవేసి కాగితాలు చించివేయటం మీరు, మేము, అందరం చూశాము. అపోజిషన్ లీడర్ అప్పుడు లేరు. లేనప్పటికీ వచ్చి సమర్థించవచ్చు. ఈ విధంగా దారుణంగా సమర్థిస్తే ప్రజలు మిమ్మల్ని అప్రీషియేట్ చేయరు. ఈ హౌస్‌లో మైక్‌లు విరగ్గొట్టడం, కాగితాలు చించడం, బెదిరించడం వంటివి చేస్తే మిమ్మల్ని హీరోలు అనుకుంటారని మీరునుకున్నప్పటికీ పరిస్థితులు ఆవిధంగా లేవని తెలియచేస్తున్నాను. ఇంకా 30 రోజులు ఈ హౌస్‌లోనే ఉంటాము. చాలా సమస్యలు డిస్కస్ చేశాము, చేస్తున్నాము. బడ్జెట్, డిమాండ్స్ ఉన్నాయి. వాటిలో కూడా డిస్కస్ చేద్దాము. రైతుల సమస్యలపై వెనక్కువెళ్లే పరిస్థితి లేదు. కాని మీ ప్రవర్తన మార్చుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాను.

MADAM SPEAKER: All the questions deemed to have been answered.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ప్రొటెస్ట్ చేస్తున్నాము. ఈ ప్రభుత్వానికి రైతుల సమస్యలంటే ఏమాత్రం పట్టదనే విషయం తేలిపోయింది. కరీంనగర్‌కు స్వయంగా ముఖ్యమంత్రిగారు వెళ్లి రైతులకు నష్టపరిహారం ఖచ్చితంగా ఇప్పిస్తామని శాసనసభ్యులముందు బహిరంగంగా చెప్పినప్పటికీ ఆ మాటను నిలబెట్టుకోవటానికి ఏ కొంచెం ప్రయత్నమైనను చేయలేదు. కనీసం ఇప్పుడైనా ఆవిధంగా ఆలోచించటంలేదు. ఇటువంటివి ఈ రాష్ట్రంలో జరుగుతున్న సందర్భాలలో రైతులను రక్షించే ఏ కొంచెం ఆలోచనైనా ప్రభుత్వానికి లేకుండా ఉంది. ఏదో ఒకవిధంగా సమస్యను ప్రక్కదారి పట్టించేవిధంగా ప్రవర్తిస్తున్నారు తప్ప మరొకటి కాదు. ఇటువంటి ప్రభుత్వ విధానాలకు నిరసనగా, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా, ఎక్కడైనా రైతుల ఆత్మహత్యలు జరుగుతుంటే ఏ మాత్రం ఈ ప్రభుత్వం పట్టించుకోకుండా ఉన్న పరిస్థితులకు నిరసనగా కాంగ్రెస్ శాసనసభా పక్షం తరపున మేము వాకౌట్ చేస్తున్నాము.

( ఈ సందర్భంగా కాంగ్రెస్ శాసనసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

ఉ 9.40

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam Speaker, the question was posted for Minister for Food and Agriculture. The Minister could not give a specific answer despite the plight in which the farmers live in Andhra Pradesh. There is a high rise in suicides of farmers. It is very unfortunate that the Chief Minister is running away from the real issue. It is very sad for our Parliamentary democracy. That is why our party is staging a walk-out.

(The members belonging to MIM staged a walk-out)

**శ్రీ నోముల నర్సింహయ్య:** అధ్యక్షా, రైతుల ఆత్మహత్యలు, నకిలీ విత్తనాల సమ్యల గురించి వ్యవసాయశాఖా మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పకుండా 'గుమ్మడికాయ దొంగలు ఎవరంటే భుజాలు తడుముకొన్నట్లు ' గా వ్యవహరిస్తూ వాస్తవాలను మభ్యపెట్టడానికి ప్రయత్నించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ, మా సిపిఐ(ఎం) పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాం .

(సిపిఐ-ఎం పార్టీ సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య మరియు సున్నం రాజయ్యలు సభ నుంచి వాకౌట్ చేశారు)

**శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:** అధ్యక్షా, ఇదే హౌస్‌లో మీరు కూడా చూశారు. ఈవిషయాలు ప్రజలకు కూడా అర్థం కావలసివుంది. ఇష్యూను ప్రక్కదారి పట్టిస్తూ రాజకీయ దురుద్దేశ్యంతోటే ఈవిధంగా వారు చేశారే తప్ప ఇంకొకటి కాదు. ఇరభై ఐదు నిమిషాల పాటు మంత్రిగారు సమాధానం చెప్పే వరకు విన్నాం . అవకాశం వుండి మరొకొన్ని ప్రశ్నలు వేసింటే సమాధానం వచ్చిందేది. క్వశ్చన్స్‌కు సమాధానాలు చెప్పిన తర్వాత మీరు నెక్స్ట్ క్వశ్చన్స్‌కు వెళ్లినపుడు వాళ్లు(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి) కావాలని మైకులు విరగ్గొట్టడం, కాగితాలు చింపి మీపైపు విసరడం వంటి వారి అసభ్య ప్రవర్తన పట్ల మేము ఆబ్జక్షన్ చేశామే తప్ప మరొకటి కాదు. రైతుల సమస్యలకు సంబంధించి మేము ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తాం, వాటిని ఎగ్జామిన్ చేస్తాం, దానికి దీనికి లింక్ పెట్టడం మంచి పద్ధతి కాదు. ప్రతిరోజు ప్రతిపక్షాల వారు కావాలనే దౌర్జన్యానికి దిగి బెదిరిస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తూ ఈ సభ యొక్క హుందాతనాన్ని పోగొడుతున్నారే తప్ప ఇంకొకటి కాదు. దీన్ని మేము నిరశిస్తున్నాం . రైతుల సమస్యలను పరిష్కారం చేసే విషయంలో మేము వెనక్కు పోయేదే లేదు. రైతులను ఆదుకొంటాం, ఆదుకొని తీరుతాం అని తెలియజేసుకుంటున్నాను.

MADAM SPEAKER: Now it is 9.40 a.m. All the remaining questions are deemed to have been answered.

**శ్రీ కె.హరిబాబు** (విశాఖపట్నం) ః పాయింట్ ఆఫ్ ఆర్డర్ మేడమ్ . దయచేసి రూల్ 318 మరియు 319 ను ఒకసారి చూడండి. మేడమ్ మనకున్నటువంటి నిబంధనలలో క్వశ్చన్ అవర్ చాలా ప్రధానమైనది. సభ ప్రారంభం కాగానే ప్రతిరోజూ క్వశ్చన్ అవర్‌లో సభ్యులు అందరూ లేచి - మా ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ ఏమైందంటే ఏమైందని సభ్యులందరూ లేచి అడుగుతుంటే, కనీసం అర్థగంట సభా సమయాన్ని వృథా అవుతోంది. క్వశ్చన్ అవర్‌లో ఇటువంటి పరిస్థితులు ఏర్పడడం మూలంగా మిగతా సభ్యులకు వేరే క్వశ్చన్స్ అడిగే అవకాశం లేకుండా పోతోంది. Under rule 319 all matters not specifically provided for in these rules and all questions relating to detailed working of these rules shall be regulated in such a manner as the Speaker may from time to time direct. కావున దయచేసి ఈ రూల్స్ క్రింద సభ్యులయొక్క హక్కులను కాపాడవలసిందిగా కోరుతున్నాను. క్వశ్చన్ అవర్‌లో మిగతా సభ్యులకు కూడా క్వశ్చన్స్ అడగడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

**మేడమ్ స్పీకర్ః** ప్రతిసారీ ఈవిధంగా జరుగుతోంటే ఏవిధంగా అవకాశం ఇచ్చేది? సభ్యులందరూ ఛైర్‌తో కోఆపరేట్ చేయకుంటే ఏవిధంగా ఎలా చేయడం? స్పీకర్‌తో సభ్యులందరూ కోఆపరేట్ చేయవలసిన అవసరం వుంది.

**డా. కె.లక్ష్మణ్ (ముషీరాబాద్)** ః మా హక్కులను కాపాడవలసిన బాధ్యత మీమీద వుంది మేడమ్.

MADAM SPEAKER: Now single supplementaries.

## రాష్ట్రంలో ఎక్స్‌ప్రెస్ హైవేలను వేయుట

క్వశ్చన్ నెం **.43(1963)**

**సర్వశ్రీ జి.అప్పల సూర్యనారాయణ, జి.ఎస్.ఎస్.శివాజి (సోంపేట), కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం), ఎస్. చంద్రమోహన్‌రెడ్డి (సర్వేపల్లి) , శ్రీమతి బి.శోభానాగిరెడ్డిః** గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో ఎక్స్‌ప్రెస్ హైవే లను వేయడానికై ఏవైనా ప్రతిపాదనలున్నాయా?
ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**రోడ్లు-భవనాలు శాఖామంత్రి (శ్రీ కె. విజయరామారావు)**

అ) ఎక్స్‌ప్రెస్ వే ల విషయంలో ప్రస్తుతం ప్రతిపాదనలు ఏవీ లేవు. అయితే ఫోర్ లైన్ల హైవే ల విషయమై ప్రతిపాదనలున్నాయి.
ఆ) అందువల్ల ఎక్స్‌ప్రెస్ వే ల వివరాలను అందించే విషయం ఉత్పన్నం కాదు.

SRI G.APPALA SURYANARAYANA: "At present there are no proposals for expressways/by passes. But there are proposals for 4 lane high ways. Hence, the question of details of expressways does not arise" అని మంత్రిగారు సమాధానం ఇచ్చారు. అదే సందర్భంలో ఫైనాన్స్ మినిష్టర్‌గారు తన బడ్జెట్ ప్రసంగంలో, 36వ పేజీలో "The Government has projected three expressways/by passes to Ministry of Road Transport

and Highways for taking up at an early date" అని చెప్పారు. అధ్యక్షా, there is a contradiction between the answer given by the Minister concerned and the Budget Speech of the Finance Minister. So, please clarify so that my level of understanding will improve on this question, Madam.

అదేవిధంగా ఇటీవల పంచాయితీ రాజ్ రోడ్లను ఆర్ అండ్ బి వారు టేకప్ చేయడం జరిగింది. దానిమీద కూడా చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని తెలియజేసుకుంటున్నాను . అధ్యక్షా, అదే సందర్భంలో rights and duties are correlative. మార్షెట్స్‌ను కర్టెయిల్ చేస్తూ ప్రతిపక్ష పార్టీల వారు ఈవిధంగా హౌస్‌లో అల్లరి చేయడం మాకు బాధ కల్గిస్తోందని తెలియజేసుకుంటున్నాను. ఆవిధంగా సభా సమయాన్ని వృధా చేస్తూ అల్లరి చేస్తున్న సభ్యుల విషయంలో తీసుకున్న చర్యలకుగాను మిమ్మలను కంగ్రాట్స్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ కె. విజయరామారావు:** అధ్యక్షా, ఆర్థిక శాఖా మంత్రిగారు ఈ హైవేల గురించి తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పిన దానికి, నేను ఇచ్చిన సమాధానానికి ఎటువంటి వ్యత్యాసం లేదు. అయితే ఎక్స్‌ప్రెస్ వేస్ అన్నది ఒక టెక్నికల్ టెర్మ్ . అంటే రెండో వైపు నుంచి గ్రామాలు, పట్టణాలకు ఈ రోడ్లకు సంబంధించి యాక్సెస్ వుండదు. పూర్తిగా ఖాళీగా వుంటుంది, గ్రేడ్ సెపరేటర్స్ వుండాలి. ఆర్థిక శాఖా మంత్రిగారి బడ్జెట్ స్పీచ్ లో చెప్పినట్లుగా ఎక్స్‌ప్రెస్ వేస్‌కు సంబంధించి మూడు ప్రపోజల్స్ పెట్టాం . ఫీజిబిలిటీ స్టడీ కూడా చేయడం జరిగింది. ఎక్స్‌ప్రెస్ వేస్ – ఫోర్ వేస్‌లో కొంత కన్‌ఫ్యూజన్ వచ్చింది. హైదరాబాదు–విజయవాడ– మచిలీపట్నం, హైదరాబాదు బైపాస్, హైదరాబాదు–బాంబే అప్‌టు స్టేట్ బార్డర్ లకు సంబంధించి ఫీజిబిలిటీ స్టడీ చేశారు. Expressways in its correct meaning-చెప్పాలంటే మనం సర్వీస్ రోడ్స్‌కు గ్రేడ్ సెపరే టర్స్ చేసుకోవాలి. ప్రక్కప్రక్కన రోడ్ లైన్లు రావలసివుంటుంది. ఫీజిబిలిటీ స్టడీ కోసం ఏడు ప్రాజెక్టులను 95లో ఎంట్రస్ట్ చేయడం జరిగింది. మనకున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, ఫోర్‌వేస్ లైన్లను ఎక్స్‌ప్రెస్ వేస్ అని వాడుక భాషలో అంటున్నాం . పంచాయితీ రోడ్ల విషయంపై వేరే ప్రశ్న వేయవలసి వుంటుంది. ఆవిధంగా వేస్తే సమాధానం చెప్పడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Question No. 44 (1641) is postponed at the request of the member.

## సి.ఎం. ఇ .వై. పథకముల పనితీరు

**క్వశ్చన్ నెం .45 (835)**

**సర్వశ్రీ ఎం . శివన్నాయుడు (పార్వతీపురం), కె. లక్ష్మణ్, ప్రేమ్‌సింగ్‌రాథోడ్ (మహరాజ్‌గంజ్) , ఎం .ధర్మారావు (హనుమకొండ) , జి. రామకృష్ణారెడ్డి (పెద్దపల్లి) :** గౌరవనీయులైన ముఖ్యమంత్రి యువశక్తి కార్యక్రమం, యువజన సర్వీసులు, స్వయం ఉపాధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) రాష్ట్రంలో ముఖ్యమంత్రి యువశక్తి కార్యక్రమం క్రింద మంజూరైన యూనిట్లలో సుమారు మూడవ వంతు యూనిట్లు పనిచేయనందున, కేవలం తూర్పు గోదావరి జిల్లాలోనే సుమారు 140 యూనిట్లను మూసివేసినందున రాష్ట్ర ఖజానాకు ఒక కోటి రూపాయల నష్టం వాటిల్లుతున్న విషయం వాస్తవమేనా?

బి) అయితే తనిఖీ సమయంలో అట్టి బోగస్ యూనిట్లను ఎన్నింటిని గుర్తించారు? ఈ విషయమై జిల్లావారీ వివరాలను సభా సమక్షంలో ఉంచుతారా?

ముఖ్యమంత్రి యువశక్తి కార్యక్రమం, యువజన సర్వీసులు, స్వయం ఉపాధి శాఖా మంత్రి (శ్రీ తమ్మినేని సీతారాం)

అ) ముఖ్యమంత్రి యువశక్తి కార్యక్రమం తూర్పుగోదావరి జిల్లాలో సక్రమంగా అమలుజరగడం లేదనే విషయం వాస్తవం కాదు. ఎపిఐటిసిఓ, ఎపిపిసి, ఎన్ఐఎస్ఐఇటి 2000 సంవత్సరంలో జనవరి 27, ఫిబ్రవరి 5 వ తేదీల మధ్య ఆంధ్రప్రదేశ్‌లోని 23 జిల్లాలన్నింటిలో ర్యాపిడ్ అప్రయిజల్ సర్వేను నిర్వహించాయి. రాష్ట్రంలో నిర్వహించబడిన యూనిట్లలో 92.85 శాతం యూనిట్లు పూర్తిగా పని చేస్తున్నాయని, 7.15 శాతం యూనిట్లు పని చేయడం లేదని లేదా అసలు ఏర్పాటు చేయలేదని సర్వేలో వెల్లడయింది.

పనిచేయని యూనిట్లకు శిక్షణ ఇవ్వడం, రెవెన్యూ రికవరీ చట్టం గురించి పూర్తి అవగాహన కల్పించడం ద్వారా అవి పని చేసేటట్లు చేయడానికై, ముఖ్యమంత్రి యువశక్తి కార్యక్రమం నిధులను దుర్వినియోగం చేసిన, దురుపయోగ పరచిన అసలు ఏర్పాటు చేయని యూనిట్లపై ఐపిసి 420 సెక్షను క్రింద ఛీటింగ్ కేసులను బుక్ చేసేటట్లు చేయడానికై తగిన చర్యలు తీసుకోవలసిందని సిఇఓ లందరికీ ఆదేశాలు ఇవ్వడమైనది.

ఆ) బోగస్ యూనిట్లు ఏమీ లేవు . 7.15 శాతం యూనిట్లు పని చేయడం లేదని, లేదా ఏర్పాటు చేయలేదని కనుగొనడమైనది. తగిన శిక్షణ ఇవ్వడం, ఇతర సౌకర్యాలను కల్పించడం ద్వారా రాష్ట్రంలోని మిగిలిన 7.15 శాతం యూనిట్లను పునరుద్ధరించడానికి వీలుగా చర్యలను తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్లకు, ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారులకు ఆదేశాలను జారీ చేయడమైనది. రాష్ట్రంలో మొత్తం 75124 గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం మంజూరైనవి 44784 యూనిట్లు. గ్రౌండ్ అయిన యూనిట్లు – 31606 . మొత్తం ప్రాజెక్టు వ్యయం – రూ. 305.39కోట్లు . మొత్తం లబ్ధిదారుల సంఖ్య 1,96,938 మంది అని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

జిల్లావారీ వివరాలను సభాసమక్షంలో ఉంచడమైనది (అనుబంధం – 2)

ఉ.9 . 50

డా . కె . లక్ష్మణ్ : మేడమ్ క్వశ్చన్‌కు ఆన్సర్ చాలా డీటేల్డుగా రావలసిన అవసరం వుంది . ఇది ఇంపార్టెంటు సబ్జెక్టు . అన్ఎంప్లాయిడ్ యూత్‌కు సంబంధించింది . రాష్ట్రంలో ఈ స్కీముకు సంబంధించి చాలా అవకతవకు జరిగాయి . క్వశ్చన్‌ను పోస్టుపోన్ చేస్తే బాగుంటుంది .

శ్రీ తమ్మినేని సీతారామ్ : ప్రభుత్వం కూడా సిద్ధంగా వుంది . ఎందుకంటె కొన్ని వందల కోట్లు ఖర్చు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో ఈ పథకాన్ని పెట్టడం జరిగింది . కాబట్టి తమరు ఎలొచేస్తే – అందరు, రాజకీయ పార్టీల తాలుకా అభిప్రాయాలు తీసుకుని ఇంకా పకడ్బందీగా దానిని విజయవంతంగా చేయడానికి సలహాలు ఇవ్వడానికి అభ్యంతరం లేదు . దీనిని స్పెషల్ డిస్కషన్‌కు ఎలౌ చేసినా, దీనికి ప్రభుత్వం సిద్ధంగా వుందని తమద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

MADAM SPEAKER: Th is question is postponed at the request of the Member.

## అనంతపురం జిల్లాలో గూటీ సబ్ బ్రాంచ్ కెనాల్ సర్వే

ప్రశ్న నెం . 46 (1946)

శ్రీ ఆర్ . సాయినాథ్ గౌడ్ (గుత్తి) : గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటిశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) అనంతపురం జిల్లా, గుత్తి మండలం, రాజపురం నుండి కాజెపల్లి, లక్ష్మానిపల్లి, గుత్తి మీదుగా అనంతపురం జిల్లా, యాదికి మడలం, యాదికి వరకు గుత్తి సబ్ బ్రాంచ్ కెనాల్ ఏర్పాటుచేయడానికి ఏమైనా సర్వే నిర్వహించారా?

ఆ) అయిత్, ఇప్పటివరకు ఆ పనిని చేపట్టకపోవడానికి గలకారణం ఏమిటి?

భారీ మధ్యతరహా సాగునీటిశాఖ మంత్రి : ( శ్రీ ఎం . వెంకటేశ్వరరావు )

ఎ) లేదండి?
బి ) అట్టి ప్రతిపాదన ఏదీలేదు .

గుత్తి బ్రాంచి కెనాల్‌ను ఎక్స్‌పాండు చేస్తూ దాని కింద వున్న లెఫ్టు రైటు కెనాల్‌కు నీరు అంధించాలనే ఉద్దేశ్యంతో ప్రస్తుతం వున్న చెరుల మీద నిర్మించాలని డైరెక్టు కెనాల్‌ను రు . 5 కోట్ల 75 లక్షలతో ఎక్కుపాండు చేయడం జరుగుతా వుంది . దానికి జరిగిన 8 ప్యాకేజీలు పనులు జరుగుతున్నాయి . మిగిలిన 6 ప్యాకేజీల పనులు తొందరలో తీసుకుని పూర్తిచేయడం జరుగుతుంది .

శ్రీ ఆర్ . సాయినాథ్ గౌడ్ : తుంగభధ్ర కెనాల్, గుంతకల్ మండలం ద్వారా పోతున్నది . దీనిని జిబిసి . కెనాల్ అంటారు . రెండు చెరువులున్నాయి . ఈ రెండు చెరువుల ద్వారా నీరు తీసుకుని, కింది భూములకు నీరు అందిస్తారు . ఈ రెండు చెరువుల ద్వారా సిస్టమ్‌ను వదిలిపెట్టి ఇప్పు డు ఒక బైపాస్ కెనాల్ ద్వారా కిందికి తీసుకుపోతున్నారు . ప్రతిసారి ఈ చెరువుల కింద 15 వందల ఎకరాలు 5 గ్రామాలకు సంబంధించినది సాగు అవుతుండేది . ఈ ప్రత్యేకమైన కెనాల్ ద్వారా, తీసుకెళ్లడం ద్వారా, ఈ చెరువులు నింపడం జరుగుతూ వుంది . దయచేసి, ఆ చెరువులను నింపి ఆ భూములు సేద్యం చేసుకోవడానికి నీరు వదలాల్సిందిగా కోరుతున్నాను . దీనిని ఇంతవరకు లోకలైజేషన్ చేయలేదు . రాబోయే కాలంలో లోకలైజేషన్ చేయాలని మంత్రిగారిని అడుతున్నాను . ఇంతవరకు దానికి నీటి పన్ను వసూలు చేస్తున్నారు . వసూలుచేసి రైతుకు నీరు ఇస్తున్నారు . దానికి ముందు కూడా రైతులకు నీరు అందించి ఆ భూములను లోకలైజేషన్ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . దయచేసి, సభాముఖంగా హామీ ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ ఎం . వెంకటేశ్వరరావు (డిచ్పిపల్లి) : అధ్యక్షా, వారు చెప్పినట్లుగా ఆ రెండు చెరువులు ప్రస్తుత కెనాల్ కింద ఆయకట్టుగా వుంది . అయనప్పటికీ నేచురల్ గా కురిసిన నీటి ద్వారా లెఫ్టు రైట్, కెనాల్స్ పారుతూ వున్నాయి . లోకలైజేషన్‌తోబాటు, చివరి భూములకు నీరురావడం లేదు . కాబట్టి, డైరెక్టు కెనాల్‌చేయడం జరుగుతూ వుంది .

అక్కడ వున్న రైతాంగం కూడా ఉపయోగించుకుంటున్నారు . ఈ కాలువ బైపాస్ అవుతున్నది . నాకు ఏమి అభ్యంతరం లేదు . తప్పకుండా ఆ రెండు చెరువులకు నీరు ఇచ్చి పంట కాపాడడం జరుగుతుంది . లోకలైజేషన్ గురించి అడిగారు . ఇప్పటికే దానిని హెచ్ఎల్‌సి కింద వున్న ఆయకట్టు చాలావరకు స్థిరంగా వుంది . దానికి నీరు వచ్చే సందర్భంలో యాదికి కెనాల్ సందర్భంలో ప్రయత్నం చేస్తాము . లోకలై జేషన్ తరువాత జరుగుతుంది . పంటను కాపాడడానికి తప్పకుండా నీరు ఇస్తాము .

## ప్రభుత్వ కార్యాలయాలలో 'ఫ్లోరోసెంట్ ల్యాంప్ ' లను అమర్చుట

ప్రశ్న నెం .47 ( 2098 )

సర్వశ్రీ కె. అచ్చన్నాయుడు, శీతంశెట్టి వెంకటేశ్వరరావు (యల్లవరం) , డి .ఉమామహేశ్వరరావు (నందిగామ) : గౌరవనీయులైన ఇంధన శాఖామంత్రి ఈక్రింది విషయము తెలియ చేస్తారా:

అ) ప్రభుత్వ, స్థానిక సంస్థలలోని కార్యాలయాల్లో ఇంధనాన్ని ఆదా చేసే కాంప్యాక్టు ఫ్లోర్‌సెట్ ల్యాంపు లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందా?
ఆ) బల్బులపై 80 శాతం ఇంధనాన్ని, ట్యూబులపై 50 శాతం ఇంధనాన్ని ఆదా చేయగలిగే సి ఎఫ్ . ఎల్ . ల్యాంపులను గృహ వినియోగదారులు అందరూ వాడాలని ప్రోత్సహించాలని కూడా ప్రభుత్వం యోచిస్తున్నిమాట వాస్తవమేనా?
ఇ) అయితే, ఆ పథకాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారు?

ఇంధనం శాఖ మంత్రి ( శ్రీ కె . సుబ్బారాయుడు ) :

అ) అవునండి .
ఆ ) ఇ) అవునండి . ఎపి. ట్రాన్సుకో ఒక పథకాన్ని రూపొందిస్తున్నది . దీనిని అతి త్వరలో అమలు చేయడం జరుగుతుంది .

శ్రీ కె . అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఈ సంవత్సరం విద్యుత్తును పొదుపుచేసే చర్యలు చేపట్టారని చెప్పారు . ఈ చర్యల్లో భాగంగా ఈ ఫ్లోరొసెంట్ లాంపులు ఏమేరకు మీరు ఉపయోగించి , ఎంత విద్యుత్‌ను పొదుపు చేయాలనుకుంటున్నారు . రెండవది – అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో కాకపోయినా, కనీసం విద్యుత్ శాఖకు సంబంధించిన కార్యాలయాల్లో అయినా ఈ ఫ్లోరొసెంటు లాంపులను వినియోగంలోకి వచ్చాయా? పొదుపుచేయడానికి ఆలో చిస్తున్నారా? మూడవది – అసలు, ఈ విద్యుత్ పొదుపుచేయడానికి శాఖాపరమైన ప్రాజెక్టు ఏమైనాచేస్తున్నారా? చివరగా, అసలు విద్యుత్ పొదుపు చేసే వినియోగదారులకు మీరు శాఖాపరంగా రాయితీలు ఇవ్వడానికి ఆలోచనవచేస్తున్నారాయని మిద్వారా మంత్రిగారిని అడుగుచున్నాను .

శ్రీ కె . సుబ్బారాయుడు : అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినట్లుగా మన రాష్ట్రం మొత్తం 5000 మిలియన్ యూనిట్లు ప్రత్యేకంగా వినియోగిస్తున్నాము . గౌరవసభ్యులు చెప్పినట్లుగా, ఫ్లోరొసెంటు ట్యూబులు, లాంపులు ఉపయోగిస్తే, కేవలం 3,350 మిలియన్ యూనిట్లు పరిమితి కాపడానికి అవకాశం వుంటుంది . ఆ విధంగా చేసినందువల్ల 1650 యూనిట్లు సేవ్‌చేయడానికి అవకాశం వుంది . దీని మూలంగా సాలీన 890 కోట్ల రూపాయలు

ఆదా అయ్యే అవకాశం వుంది . ఇప్పటివరకు మనం సెక్రటేరియట్‌లో పూర్తిగా ట్యూబ్స్‌ను వేయడం జరిగింది . 150 పెట్టడం జరిగింది . పూర్తిగా మార్చుతున్నాము . దీంట్లో 140 పెట్టడం జరిగింది . తిరుమ లతిరుపతి దేవస్థానంలో 275 యూనిట్లు పెట్టడం జరిగింది విద్యుత్‌సౌధలో 500 యూనిట్లను పెట్టడానికి అన్ని రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగింది . దీని మూలంగా కన్ స్యూమర్స్ ఒక యూనిట్‌ను సేవ్‌చేయగలిగితే రు . 1 . 35 పైసలు ఆదా చేయడం జరుగుతుంది . ఇటువంటి పరిస్థితులు తీసుకురావాలి . ఎంకరేజ్‌చేయడానికి అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నాము . ఆవిధంగా పబ్లిసిటి కూడా చేస్తున్నాము . అవసరం అయితే ఈ లాంపులను వారికి వాయిదా పద్ధతిలో కూడా సరఫరా చేయడానికి కంపెనీలు సిద్ధంగా వున్నాయి . ప్రభుత్వ గ్యారంటి , బ్యాంకుల గ్యారంటి కావాలని కంపెనీల వారు అడుగుతున్నారు . దానికి ఏ విధంగా చేయాలో అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నాము . గవర్నమెంటు ఆఫీసుల్లో పెట్టడానికి సత్వరచర్యలు తీసుకుంటున్నాము . బ్యాంకు గ్యారంటి విషయంలో సహకరించడానికి అవకాశాలుంటాయి . దాని మీద కూడా ఏవిధంగా చేయాలో ఆలోచనచేసి డొమెస్టిక్ కూడా పూర్తిగా అమలుచేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను .

## కర్నూలు జిల్లాలో పరిశ్రమలను మూసివేయుట

ప్ర . నెం .48(315)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల) : – గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచార తెలియచేస్తారా?

అ) కర్నూలు జిల్లాలోని ప్రధాన పరిశ్రమలైన, కర్నూలులోని రాయలసీమ పేపర్ మిల్లు, కర్నూలులోని తుంగభద్రా పరిశ్రమలు, పాణ్యంలోని సహకార స్పిన్నింగు మిల్లు, నంద్యాలలోని సహకార చక్కెర ఫ్యాక్టరీ, కర్నూలులోని కార్బయిడ్ పరిశ్రమలు, ఆదోనిలోని రాయలసీమ స్పిన్నింగు మిల్లు మొదలైన వాటిని మూసివేసిన మాట వాస్తవమేనా?

ఆ) ఈ ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మిక కుటుంబాలను రక్షించడానికి ఈ ఫ్యాక్టరీలను పునరుద్ధరించడానికి ఏమైనా అవకాశం వుందా?

ఇ) లేనట్లయితే, అందుకుగల కారణాలేమిటి?

భారీ పరిశ్రమల శాఖ మంత్రి ( శ్రీ కె. విద్యాధరరావు :

అ) అవునండి.
ఆ)సాధ్యమైనంత మేరకు ఈ ఫ్యాక్టరీలను పునరుద్ధరించడమవుతుంది .
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

I thought that the Congress Members will not ask any supplementaries since they have staged a walk out in the question hour.

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి : మేడమ్, ఈ 15 నెలల్లో ఒక నిజాన్ని ఫస్టు టైమ్ ఒప్పుకున్నారు . పునరుద్ధరించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారని అంటె, దానికి తటపటాయించి సమాధానం చెప్పారు . వేలాది పరిశ్రమలు ఈ ప్రభుత్వం

చర్యల మూలంగా మూతపడ్డాయి . ముఖ్యంగా రైతుకు సంబంధించిన ఎగ్రికల్చరు బేస్డు ఇండస్ట్రీస్ అన్ని మూతపడ్డాయి . లక్షలాదిమంది కార్మికులు బజారున పడ్డారు . ప్రభుత్వం ఏమో ప్రేక్షక పాత్రవహిస్తున్నది .

ఉ.10.00

లక్షలాది కోట్లు పెట్టుబడి తెచ్చి, ఇక్కడ ఇండస్ట్రీస్ పెడుతున్నారు. ముఖ్యమంత్రిగారి సమాధానంలోనే ఉంది, ఎంత అసంబద్ధంగా ఉందనేది. ఒక జిల్లాలో ఎన్ని మూత పడ్డాయి? రాష్ట్రంలో ఎన్ని మూత పడ్డాయి అనేది చెబుతారా? లిబరలైజేషన్ వల్ల లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఏదయితే ఉందో దానిలో విదేశాల నుంచి వస్తున్న వాటికి, ఇక్కడ ఉత్పత్తి చేసే వాటికీ చాలా తేడా ఉంది. విదేశాలలో ఉత్పత్తి చేసే వాటికి ట్యాక్సెస్, పవర్ ట్యారిఫ్ తక్కువ. తక్కువ ఇంట్రెస్ట్‌కు బ్యాంకులు లోన్స్ ఇస్తాయి. మన వద్ద ట్యాక్సెస్ ఎక్కువ. పవర్ ట్యారిఫ్ ఎక్కువ. బ్యాంకులలో వడ్డీ విపరీతంగా ఉంటుంది. దీని వల్ల మనకు పరిశ్రమలు ఏ విధంగా సక్సెస్ అవుతాయి? పునరుద్ధరించడానికి ప్రయత్నం చేస్తామంటున్నారు. ఆ ప్రయత్నాలు ఏవో తెలుసుకోవాలి. చెప్పమనండి. ఊరికే ప్రయత్నాలు చేస్తామనడం కాదు. స్పెసిఫిక్‌గా ఏ రకమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నదో చెప్పాలి. ట్యాక్సెస్ తగ్గిస్తారా, ట్యారిఫ్ తగ్గిస్తారా, తక్కువ వడ్డీకి బ్యాంకు రుణాలు ఇప్పిస్తారా?

శ్రీ కె. విద్యాధర రావుః ప్రశ్న స్పెసిఫిక్‌గా ఉంది. కర్నూలు జిల్లాకు సంబంధించి 6 ఇండస్ట్రీస్ మీద అడిగారు. అవి నలుగురు మంత్రులకు సంబంధించినవి. అయినా సరే నేను వారి నుంచి సమాచారం తెప్పించి, సమాధానం ఇవ్వడానికి ప్రయత్నించాను. అయితే వారి తరపున నేను హామీ ఇవ్వలేను. జాయింట్ రెస్పాన్సిబిలిటీ అయినప్పటికీ చెప్పలేను. అయినప్పటికీ రఘువీరా రెడ్డిగారి సూచనలు దృష్టిలో పెట్టుకుని, తప్పకుండా ఎక్కడ అవకాశం ఉంటుందో, అక్కడ ప్రయత్నం చేస్తాము. స్పెసిఫిక్‌గా ప్రశ్నలో అడిగిన దానిపై క్లారిఫికేషన్స్ కావాలంటే, నేను చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః ఈ ఇండస్ట్రీస్ విషయంలో పునరుద్ధరించడానికి ఏం చర్యలు తీసుకుంటారు?

శ్రీ కె.. విద్యాధర రావుః రాయలసీమ పేపర్ మిల్ గురించి వారికి తెలియనిది కాదు. మొదట వసంత గుప్త గారు 1974-75లో ప్రారంభించారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః ఏం చర్యలు తీసుకుంటారో చెప్పమనండి.

శ్రీ కె. విద్యాధర రావుః రఘువీరా రెడ్డిగారు అనుకున్నట్లుగా నేను చెప్పను. నేను చెప్పింది విన్నాక, వారికి సంతృప్తి లేకపోతే, అడగవచ్చు.

ఈ రాయలసీమ పేపర్ మిల్ మూత పడితే బి.ఐ.ఎఫ్.ఆర్‌కు వెడితే, వారు నెగోషియేట్ చేయడానికి ప్రయత్నం చేసి, సెకెండ్ పార్టీని టేకోవర్ చెయ్యమని చెప్పి, ప్రయత్నం చేస్తే, అది కూడా కుదరకపోతే పి.వి. సత్యసాయి ప్రసాద్ అనే వ్యక్తికి 7.8.95న ట్రాన్స్‌ఫర్ చేశారు యూనిట్‌ను. వారు కొంత పెట్టుబడి పెట్టి, వర్కింగ్ క్యాపిటల్ సరిపోదు మరొక రు. 13 కోట్లు కావాలంటే, బి.ఐ.ఎఫ్.ఆర్ బ్యాంక్స్‌కు డైరెక్షన్ ఇస్తే, బ్యాంక్స్ అథారిటీస్ ఎ.ఐ.ఎఫ్.ఆర్-అప్పలేట్ అథారిటీకి అప్పీల్ చేశారు. ఏమంటే, ఇవ్వడానికి వీలు లేదు, వయబుల్ కాదని చెప్పారు. దానిని హైకోర్ట్ స్ట్రక్ చేసింది. The High Court had struck it down. The banks

have been given clear cut orders to extend working capital loan basing on the additional security given by Sri Satya Prasad. All attempts are made to secure working capital to start the Rayalaseema Paper Mill. ఎ.పి. కార్బయిడ్స్ విషయానికి వస్తే అవకాశం లేదని అన్నారు. మూత పడడమే కాదు, హైకోర్టు లిక్విడేషన్‌కు ఆదేశాలు ఇచ్చింది. లిక్విడేటర్ కూడా రు. 1 కోటి 36 లక్షలు భారత్ విండ్ ఎనర్జీ లిమిటెడ్‌కు అమ్మివేస్తే, the liquidator is in the process of clearing dues to the workers and other creditors.

తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్ గురించి కూడా the High Court has taken a view that it cannot be revived and సీకా యాక్ట్ క్రింద క్లోజ్ చెయ్యాలని డెసిషన్ తీసుకున్నారు.

నంద్యాల కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ గురించి గౌరవ సభ్యులకు తెలుసు. మధ్యలో ప్రభుత్వం కృషి చేయడం వల్ల ''ఇఫ్కో'' వారు రు. 4 కోట్లు వడ్డీ లేకుండా ఇచ్చి, రివైవ్ చెయ్యడానికి ప్రయత్నం చేస్తే, కేన్ లేకపోతే, కేన్ ఇంక్రీజ్ చెయ్యడానికి ప్రయత్నం చేస్తే తప్ప, రివైవ్ చెయ్యడానికి అవకాశం లేకపోతే, ప్రభుత్వం ప్రయివటైజ్ చేసి, ప్రయివేట్ పార్టీ ద్వారా రివైవ్ చెసే ప్రయత్నం చేసి, ఎస్.బి.ఐ క్యాప్స్‌కి హ్యాండోవర్ చెయ్యడం జరిగింది. రెండు సార్లు ఆక్షన్ వేశారు. ఎవరయినా పర్చేస్ చెయ్యడానికి ముందుకు వస్తారేమోనని అనుకుంటే, ఇంత వరకూ ఎవరూ కూడా లోకల్‌గా బిడ్ చెయ్యకపోవడం వల్ల మూడవసారి కూడా బిడ్ చేయడం జరిగింది.

నంద్యాల కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ ఉంది. దీని మీద కూడా లేఆఫ్‌కు ఆర్డర్ ఇచ్చారు. దీనిలో కూడా రెండు సార్లు ఆక్షన్‌కు పెట్టారు. ఎవరూ రాకపోవడం, రివైవ్ చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నా, ముందుకు ఎవరూ రాకపోవడం వల్ల సాధ్యపడడం లేదు. Still we are making our attempts to reopen it.

రాయలసీమ స్పిన్నింగ్ మిల్స్, ఆదోని ఉంది. ఇది కూడా ప్రయివేట్ యూనిట్. క్లోజ్ అయింది. రా మెటీరియల్ లేక మూతపడింది. స్థానిక శాసన సభ్యులకు తెలుసు. స్థానిక శాసన సభ్యులు, రైతులు, యాజమాన్యం మధ్యన ఇందుకోసం రాయబారం చేస్తున్నారు. రామెటీరియల్ సేకరించడానికి చేస్తున్న ప్రయత్నం సఫలం అయితే, రివైవ్ చేసే అవకాశం ఉంటుంది.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః మంత్రిగారి నిస్సహాయతకు చింతిస్తున్నాను.

## వరంగల్ జిల్లాలో గిరిజనులకు చెందిన భూముల సర్వే నెంబరును మార్చివేయుట

ప్రశ్న నెం. 49 (1642ఎస్)

సర్వశ్రీ శ్రీరాంభద్రయ్య (మహబూబబాద్) , పల్లె రఘునాథ రెడ్డి (నల్లమడ) , బి. దుర్గాప్రసాద రావు (గూడూరు) : గౌరవనీయలైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారా?

అ) అటవీ శాఖ సిబ్బంది వరంగల్ జిల్లా, నాగారం గ్రామ గిరిజన రైతులు సాగుచేస్తున్న భూములపై ఇటీవల దాడులు నిర్వహించి కరెంటు, డీజిలు మోటార్లను నాశనం చేసి, కొన్ని మోటార్లను లాక్కెళ్లడం, పొలాల్లోకి పశువులను తోలి పంటలను పూర్తిగా నష్టపరచిన విషయం వాస్తవమేనా?

ఆ) గిరిజనులు సాగు చేస్తున్న భూముల మధ్యలో ఉన్న మెడి-వెస్ట్ గ్రనైట్ కంపెనీ యజమానులతో కుమ్మక్కయి, అటవీ శాఖ అధికారులు కోట్లాది రూపాయలు తీసుకొని, సదరు గ్రనైట్ కంపెనీకి ఎటువంటి ఇబ్బందులు రాకుండా, చూసుకునే ఉద్దేశంతో రికార్డులు, సర్వే నెంబర్లను తారుమారు చెయ్యడానికి పాల్పడిన విషయం వాస్తవమేనా?

ఇ) అధికారులు సర్వే నిర్వహించే నెపంతో సదరు గ్రనైట్ కంపెనీకి సహాయం చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఈ) కోర్టుల నుండి గిరిజననులు పొందిన ఉత్తరువులను ఉల్లంఘిస్తున్నారా?

అడవులు, పర్యావరణ శాఖ మంత్రి ( శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు)

అ) లేదండీ
ఆ) లేదండీ
ఇ) లేదండీ
ఈ) లేదండీ

శ్రీ శ్రీరాంభద్రయ్యః అధ్యక్షా, అట్టడుగు, బడుగు వర్గాల రైతులు గత 40 సంవత్సరాల నుంచి పట్టాదారు పాస్‌పుస్తకాలు కలిగి ఉండి, ఆర్ వొ ఆర్ కలిగి ఉండి, జీవనం గడుపుతున్నారు. వారి భూములను అటవీ శాఖ అధికారులు నాశనం చేస్తూ, పంటలను ధ్వంసం చేస్తూ, వారి ఇంజన్లను పగలగొట్టి, కొన్ని మోటార్లను లాక్కుని పోయారు. సోమ్లానాయక్ అనే వ్యక్తి ఇంజనును ఆ రకంగా తీసుకుపోతే, ఆర్.డి.వొ గారు పరిశీలించి, నిర్ధారణ చేసుకున్నారు. ఏ పేద రైతులయితే సేద్యం చేసుకుంటూ బ్రతుకుతున్నారో, అదే సర్వే నెంబరు భూమిలో గ్రనైట్ కంపెనీ నడుస్తున్నది. ఆ కంపెనీ వారు మొదట 1034 సర్వే నెంబరులో అప్లయ్ చేసుకుంటే, ఫారెస్ట్ అధికారులు దానిని తిరస్కరించారు. దానితో కంపెనీ వారు 1034 లో '0'ను తీసివేసి 134 గా దొంగ రికార్డ్‌ను సృష్టించి, కంపెనీ నడుపుతున్నారు. గిరిజనులకు ఒక న్యాయం, గ్రనైట్ కంపెనీ వారికి ఒక న్యాయమా? గిరిజనులు పట్టాలు ఉన్నాయి. 40 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటున్నారు. మేము పదిసార్లు అడిగాము. జాయింట్ సర్వే చెయ్యాలని కోరాము. ఎవరి హక్కులను వారు నిర్ధారించుకోమనండి. వారి అడ్డులో గిరిజనులు ఉంటే, తక్షణమే వెళ్లిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. జాయింట్ సర్వే చెయమంటే చేశారు. అది పూర్తయిన తరువాత దాని మీద ఫారెస్ట్ అధికారులు సంతకం పెట్టడానికి తిరస్కరించారు. సభాముఖంగా మంత్రిగారిని కోరుతున్నాను. జాయింట్ సర్వే చేసి, ఎవరి హక్కులు వారికి నిర్ధారణ చెయ్యమనండి. అప్పటి వరకూ గిరిజనుల జోలికి పోకుండా చూడాలని వారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన పాత్రుడు (నర్శిపట్నం) : వరంగల్ జిల్లా, నాగారం గ్రామంలోకొందరు గిరిజనులు సుమారు 40 సంవత్సరాల నుంచి భూమిని సాగుచేస్తున్నారు. ఆ భూమి రిజర్వ్ ఫారెస్ట్‌ది అనే వాదన ఉంది. రైతులు రెవెన్యూ ల్యాండ్ అంటున్నారు. అదే ఏరియాలో గ్రనైట్ కంపెనీ వారికి లీజుకి ఇచ్చారు అని కొందరు ఆరోపణ చేస్తున్నారు. అది వాస్తవం కాదు. 30.11.98న సుప్రింకోర్టు డైరెక్షన్ మీద ఆ కంపెనీకి లీజుకు ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు కోరినట్లుగా ఆ అపోహలు, వాదనలు పోవాలంటే, జాయింట్ సర్వే చేయించ వలసిన అవసరం ఉంది. ఈ నెల 14న జిల్లా కలెక్టరుగారి ఆధ్వర్యంలో జాయింట్ సర్వేకి ఆదేశించాము. 14వ తేదీ నుంచీ సర్వే జరుగుతోంది. పూర్తి అయింది. ఈ నెల 20న జిల్లా కలెక్టరుగారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో ఫైనల్ మీటింగ్ పెట్టాము. స్థానిక సభ్యులను కూడా పిలిచి, ఆ సమావేశంలో సర్వే రిపోర్టు ప్రకారం దాని మీద ప్రభుత్వం చర్య తీసుకోవడం జరుగుతుంది.

ఉ.10.10

శ్రీ శ్రీరాం భద్రయ్య:- మాకూ, ప్రభుత్వానికి, గ్రానైట్ వారికి నడిచిన ఇష్యూ కాదు. రెండు గ్రానైట్ కంపెనీల మధ్య జరిగిన దాని పైన సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. మా గిరిజనులకు కోర్టు తీర్పు ఉంది. మా కోర్టు తీర్పు పట్టించుకోకుండా ఒక గ్రానైట్ కంపెనీ వారి ఉత్తరువు పట్టించుకోవడం ఎంతవరకు సమంజసం?

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు:- ఇవన్నీ కూడా జాయింట్ సర్వేలో వివరాలు మొత్తం తెలుస్తాయి. ఫైనల్ మీటింగ్‌లో రిపోర్టు ఇచ్చిన శాసన సభ్యులు కూడా ఉంటారు. వారు ఇచ్చిన రిపోర్టు మీద న్యాయం చేయడం జరుగుతుంది.

## మున్సిపాలిటీలలో ఆడిటింగ్

క్వ నెం . 50 (841)

సర్వశ్రీఎమ్.ఎస్.పార్థసారథి (పాణ్యం), కె.లక్ష్మణ్, కె.హరిబాబు, ఎన్.ఇంద్రసేనా రెడ్డి, అయ్యాజి వేమ, మానేపల్లి (నగరం) : గౌరవనీయులైన మునిసిపలు పరిపాలనా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) చాలా సంవత్సరాల నుండి మునిసిపాలిటీలలో ఆడిటును నిర్వహించ లేదనే విషయం నిజమేనా?
(ఆ) కొత్త మునిసిపాలిటీలలో క్రమ బద్ధంగా ఆడిటును నిర్వహించడానికి ఏవైనా ఏర్పాట్లు చేశారా?
(ఇ) మునుపటి మునిసిపాలిటీల హయాంలో దుర్వినియోగమైన మొత్తాలను రాబట్టడానికి తీసుకుంటున్న చర్య లేమిటి?

మునిసిపలు, పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమంత్రి (శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్) –

(అ) లేదండి. కొన్ని మునిసిపాలిటీలలో 1999-2000 వరకు ఆడిటును ఇదివరకే పూర్తి చేయడమయింది.
(ఆ) 1. అవునండీ. అన్ని మునిసిపాలటీల ఎకౌంట్లను రెగ్యులరుగా ఆడిటును చేయడానికై నిర్వహించిన ఆడిట్లను చార్టెడ్ అకౌంటెంట్లకు అప్పగించడమైనది.

2..వార్షిక అకౌంట్లను పూర్తి చేయడానికై, ఆడిట్లు నిర్వహించని మునిసిపాలిటీలకు సంబంధించి మునిసిపలు అకౌంట్లలో పరిజ్ఞానం వున్న పదవీ విరమణ చేసిన మునిసిపలు ఉద్యోగులను నియమించుకోవడం ద్వారా నిర్వహించని అకౌంట్లను పూర్తి చేయడానికి అనుమతిని కూడా ఇవ్వడమైనది.
(ఇ) రాష్ట్రంలోని 47 మునిసిపాలిటీలలో రు. 266.59 లక్షల మొత్తం మేరకు దుర్వినియోగమైనట్లు, ఈ దుర్వినియోగంలో 114 మంది మునిసిపలు ఉద్యోగులకు ప్రమేయం ఉన్నట్లు కనుగొనడమయింది. దుర్వినియోగమైన మొత్తాలను రాబట్టడానికి క్రింది చర్యలు తీసుకోవడమయినది.

1. సంబంధిత ఉద్యోగుల నుండి రు.72.67 లక్షల మొత్తాన్ని రాబట్టడమయింది. మిగిలిన మొత్తాన్ని రాబట్టడానికి చర్యలు తీసుకోవడమవుతున్నది.
2. దుర్వినియోగానికి బాధ్యులైన 82 మంది మునిసిపలు ఉద్యోగులను సర్వీసు నుండి సస్పెండు చేయడమయింది.
3. ఆరుగురు ఉద్యోగులను విధి నిర్వహణ నుండి డిస్మిస్ చేయడమయింది.
4. 24 మంది ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలను తీసుకోవడమయింది.
5. 27 మంది ఉద్యోగులపై క్రిమినలు కేసులను నమోదు చేయడమయింది.
6. 11 మంది ఉద్యోగుల విషయంలో జీతాలు, పింఛను ప్రయోజనాల నుండి రాబట్టుకోవడమయింది.

శ్రీ ఎమ్.ఎస్. పార్థసారధి:- అధ్యక్షా, మినిస్టరు గారు రిప్లయ్ ఇస్తూ, ఆడిట్ జరిగినవి మాత్రమే కోట్ చేశారు. అయితే కదిరి మునిసిపాలిటీలో ఇప్పటికి దాదాపుగా 14 సంవత్సరాలుగా ఏమాత్రం ఆడిట్ జరగలేదు. విశాఖపట్నం మునిసిపాలిటీలో 20 సంవత్సరాలుగా ఆడిట్ జరగలేదు. రాయలసీమలోని 18 మునిసిపాలిటీలలో లెక్కల నిర్వహణపై ఎలాంటి చర్యలు లేవు. ఏ ఖర్చుకు ఎవరు జవాబుదారి? 40 సంవత్సరాలుగా ఈ మునిసిపాలిటీలో ఆడిట్ జరగలేదని ప్రముఖంగా పత్రికలలో వచ్చింది. కదిరి మునిసిపాలిటీలో మొన్న 7 నెలలుగా జీతాలు బకాయిపడ్డ కారణంగా 28 రోజులపాటు మునిసిపల్ వర్కర్స్ సమ్మె చేస్తే దుర్గంధం పూర్తిగా వ్యాపించి అతిసార వ్యాధి ప్రబలి అనేక రకాలైన ఇబ్బందులు వచ్చిన పరిస్థితి ఉంది.

మేడమ్ స్పీకర్:- ఇది సింగిల్ సప్లమెంటరీ. ప్రశ్న వేయండి.

శ్రీ ఎమ్. ఎస్. పార్థసారధి:- ఎందుకంటే ఆడిట్ జరగని కారణాల వల్ల వచ్చిన ప్రాబ్లమ్స్ తెలియకపోతే దాని యొక్క రిలవెన్సీ అర్థం కాదు. దయచేసి చెప్పడానికి అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు డీ ఫ్లోరడేషన్ ప్లాంట్‌లో ప్రతి సంవత్సరం రు.40 లక్షలు ఖర్చు పెడుతున్నారు. దాని రిపేరుకు మాత్రం రు. 2 లక్షలు ఖర్చు పెట్టేశారు. రిపేరే లేకుండా ఆ ప్లాంట్‌కు ఇప్పటికి ఆరు సంవత్సరాల నుంచి రు.40 లక్షలు పెడుతున్నారు అంటే ఆడిట్‌లోకి రాలేదు అంటే అర్థం కావడం లేదు. రు.200 ల పనికి రు.35 వేలు అంచనా వేసి కౌన్సిల్ ఆమోదం పొందింది అని మా ఊరి పత్రికలలో వచ్చింది. ( ఆ పత్రికలను సభకు ప్రదర్శించడమైనది). ఈ విధంగా ప్రతి వషయంలో ఎమ్‌పి నిధులు, వృద్ధాప్యపు పింఛనులను పంచకుండా ఆ నిధులను దారి మళ్లించిన ఘన చరిత్ర కదిరిలో ఉంది. ఈ విధంగా నిధులు మళ్లిస్తూ దానికి ఏ విధంగా ఆడిట్ జరిగే అవకాశం లేకుండా ఇవన్నీ కూడా జరుగుతున్నాయి. ఇవన్నీ కూడా వెంటనే ఆడిట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్:-రాష్ట్రంలో ఉండే 109 మునిసిపాలిటీలలో 44 మునిసిపాలిటీలలో కంప్లీట్ ఆడిట్ చేయడం జరిగింది. మిగిలిన మునిసిపాలిటీలలో కూడా ఈ సంవత్సరం మార్చి లోపల కనీసం 15 నుంచి 20 మునిసిపాలిటీలలో ఆడిట్ చేయడం జరుగుతుంది. మిగతా మునిసిపాలిటీలలో కూడా తగు చర్యలు తీసుకుని ఆడిట్ చేయడం జరుగుతుంది.

మేడమ్ స్పీకర్:- క్వశ్చనవర్ ఈజ్ ఓవర్.

# జీరో అవర్

శ్రీ జె. కృష్ణారావు(కొల్లాపూర్):- అధ్యక్షా, మన రాష్ట్రంలోనే మహబూబ్‌నగర్ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా అని మీ అందరికీ తెలుసు. అందులో కూడా కొల్లాపూర్ నియోజక వర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. జన నానుడి ఉంది. '' కౌన్ పూచ్‌తా హై కొల్లాపూర్''. ఇది అక్షర సత్యం గా కనిపిస్తున్నది. ఇది పంచాయతీ రాజ్ మినిస్టర్ గారికి సంబంధించిన ప్రశ్న. గత 10 సంవత్సరాల క్రితం నెదర్‌ల్యాండ్ గవర్నమెంట్ రు.10 కోట్లు వెచ్చించి వీపనగండ్ల మండల్, పాన్‌గల్ మండల్ ఈ మండలాలకు సంబంధించి 36 గ్రామాల ప్రజలకు తాగు నీరు అందించే పథకం చేపట్టడం జరిగింది. అంత డబ్బు ఒక విదేశీ ప్రభుత్వం ఖర్చు పెట్టి ఈ ప్రభుత్వానికి అప్ప చెప్పింది. ఈ 36 గ్రామాలలో 10 సంవత్సరాల నుంచి కూడా కనీసం 4 గ్రామాలలో కూడా వాటర్ సప్లయ్ చేయలేకపోతున్నది ఈ హైటెక్ పరిపాలనలో. దీనికి హైటెక్ పరిపాలన అవసరం లేదు. ప్రభుత్వ అధికారులు శ్రద్ధ వహించి మినిమమ్ ఎఫెర్ట్స్ పెట్టి ఈ స్కీమును తీసుకుంటే 36 విలేజెస్‌కు వాటర్ సప్లయ్ చేసే పరిస్థితి ఉంది. ఒక్కో గ్రామంలో 10 వేల జనాభా ఉన్నారు. మండల్ హెడ్‌క్వార్టర్స్ లో తాగడానికి నీళ్లు లేవు. ఫిబ్రవరిలో ఉన్నాము. ఇంకా సివియర్ సమ్మర్ స్టార్ట్ కాలేదు. ఇప్పుడే గ్రామాలలో డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్ చాలా ఉంది. I need specific assurance from the Minister. ఈ ప్రాబ్లమ్స్ రెక్టిఫై చేసి ఈ 36 గ్రామాలకు సంబంధించి తాగునీటి పథకం అభివృద్ధి పరచి నీరు అందించగలుగుతారా? చేయగలుగుతారా, లేదా? వచ్చే డికేడ్ వరకు ఈ విధంగానే ఉంటారా? I need specific assurance from the Minister.

శ్రీ పి. శ్రీనివాస్ రెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకుంటాము.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్) :- అధ్యక్షా, సీనియర్ మెంబర్‌ని మాట్లాడుతున్నాను. సీనియర్ మెంబర్‌ని మాట్లాడుతున్నాను కాబట్టి I draw the attension of the House. హౌస్‌లో సీనియర్ మెంబర్‌ని మాట్లాడుతున్నా వినడం లేదు. సీనియర్ సభ్యులు మేము హౌస్ సజావుగా నడవడానికి సహకరిస్తాము కానీ మా ఫిలాసఫీని డిస్టర్బ్ చేయడానికి కాదు. మేము లేచి నిలబడినప్పుడు కైండ్లీ -- మా ఫిలాసఫీని, సైకాలజీని అర్థం చేసుకోండి.

మేడమ్ స్పీకర్:- చాలా మంది సీనియర్ సభ్యులు ఉన్నారు. వారు కూడా లేచి నిలబడినప్పుడు ఇలాగె అడిగితే చాలా కష్టం. మీరు అడగవలసిన ప్రశ్న అడగండి.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- నేను చైర్‌కు విన్నవించుకుంటున్నాను. తమరి లెఫ్ట్ ఐ చాలా పవర్‌ఫుల్‌గా, సింపథిటిక్‌గా ఉండాలి. రైట్ పవర్‌ఫుల్‌గా లేకున్నా ఫర్వాలేదు.

మేడమ్ స్పీకర్:- నా రెండు కళ్లూ పవర్‌ఫుల్‌గానే ఉన్నాయి. మళ్లీ నేను ఆప్టివిజన్‌కు పోయి ఆపరేషన్ చేయించుకునే పరిస్థితి కల్పించకండి.

డా. ఆర్. రవీంద్రనాధ్ రెడ్డి:- నేను మీతో ఎందుకు రిక్వెస్టు చేస్తున్నానంటే మీ ఎడమ కన్ను పవర్‌ఫుల్‌గా సింపథిటిక్‌గా ఎందుకు ఉండాలంటే పవర్‌లెస్ పీపుల్ ఇటువైపు ఉన్నారు. రైట్ ఐ పవర్‌లెస్ ఉన్నా ఫర్వాలేదు. రైట్‌సైడ్ పవర్ ఉన్న పీపుల్ ఉన్నారు. కనుక ఎడమ కన్ను పవర్‌ఫుల్‌గా ఉండాలి.

మేడమ్ స్పీకర్:- నా రెండు కళ్లు బాగానే ఉన్నాయి. మీరు ఇలా చెబుతుంటే నా అంతట నాకే అనుమానం వచ్చి ఆపరేషన్ చేయించుకునే పరిస్థితి కల్పించవద్దు.
ఉ.10-20

డా. ఆర్. రవీంద్రనాథరెడ్డి:- ఇప్పుడు జీరో అవర్‌లో నేను లేవనెత్తుతున్న సమస్యకు హైయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రిగారు మరియు ఆర్థికశాఖా మంత్రిగారు ఇద్దరు జవాబు చెబితే కానీ పరిష్కారం రాదు. వీరిద్దరి మధ్య సమన్వయ లోపం వుండడం వలననే ఈనాడు 600 మంది జూనియర్ లెక్చరర్స్‌కు గత మూడు నెలల నుంచీ జీతాలు రావడం లేదు. ఈ ప్రభుత్వం పాక్షికంగా జులై 19వ తేదీ నాడు బ్యాన్ లిఫ్ట్ చేసి మరల నవంబర్ 6వ తేదీ నాడు బ్యాన్ పెట్టడం జరిగింది. ఆ మధ్య కాలంలో లెక్చరర్స్ అందరు జూనియర్ కాలేజ్ కమీషనరేట్ తద్వారా ఎడ్యుకేషన్ సెక్రటరీకి, తద్వారా డిపార్ట్‌మెంట్‌కు ధరఖాస్తులుఇవ్వడం జరిగింది. ఈ డిలే కావడం వలన నవంబర్ 6వ తేదీ నాడు కొన్ని ఆర్డర్స్ వచ్చాయి. నవంబర్ 6 తరువాత అంటే నవంబర్ 17వ తేదీ నాడు మరల 146 జూనియర్ లెక్చరర్స్‌కు ఆర్డర్స్ వచ్చాయి. నవంబర్ 6వ తేదీ వరకు ఏవైతే ఆర్డర్స్ ఇంప్లిమెంట్ అయ్యాయో వాటికి మాత్రమే జీతాలు ఇవ్వండి, నవంబర్ 6వ తేదీ తరువాత జీతాలు ఇవ్వవద్దని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుంచి మెమో ద్వారా ఉత్తర్వు రావడం జరిగింది. ఆకలి బాధతోటి, కడుపు మంటతోటి ఏ విధంగా వాళ్లు టీచింగ్ చేయగలుగుతారో ఒక్కసారి ఆలోచన చేయండి. వీళ్లిద్దరి మధ్య సమన్వయ లోపం వలన, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ తప్పు చేయడం వలన ఫైనాన్షియల్ కంకరెన్స్ లేకపోవడం వలన ఈనాడు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ చుట్టూ మరియు ట్రెజరీల చుట్టూ లెక్చరర్స్ తిరుగుతున్నా కూడా వాళ్లకు రిలీఫ్ దొరకడం లేదు. కనుక ఫైనాన్స్ మినిష్టర్ తగిన ఆర్డర్స్ ఇచ్చి వేంటనే వాళ్లకు జీతాలు ఇచ్చే ఏర్పాటు చేయాలని, అదే విధంగా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఇంకొకసారి ఇలాంటి తప్పులు చేయకుండా వారి మీద కూడా చర్యలు తేసుకోవాలని , ఫైనాన్స్ మినిష్టర్ రెస్పాండ్ కావాలని నేను కోరుతున్నాను.

శ్రీ పై. రామకృష్ణుడు:- ఇష్యూను నోటు చేసుకున్నాను. పరిశీలిస్తాను

ممتاز احمد خان - پرانے شہر کے اندر خلوت کے مقام پر جو ہمارے قائد اسد الدین اویسی صاحب کے اسمبلی حلقہ میں آتا ہے اردو گھر کم شادی خانہ کی تعمیر پچھلے 3 سال سے چل رہی ہے- شہر حیدر آباد جو آندھرا پردیش کا Capital City ہے یہاں پر اردو گھر شادی خانہ کی تعمیر تین سال سے مکمل نہیں ہوئی اس کی تعمیر قلی قطب شاہ اربن ڈیولپمنٹ کی جانب سے کی جا رہی ہے۔ اس میں فنڈس نہیں ہونے کی وجہہ سے کام روکا ہوا ہے میڈم اسپیکر صاحبہ میں آپ کے ذریعہ سے وزیر اقلیتی بہبود سے مطالبہ کرتا ہوں کہ جلد سے جلد فنڈ جاری کیا جائے تاکہ اس اردو گھر کم شادی خانہ کی تعمیر جلد سے جل مکمل ہو سکے۔

جناب این ۔ایم فاروق - میں نوٹ کر لیا ہوں آپ ایک تفصیلی لیٹر مجھے لکھ کر دیں میں اس پر ضرور کروائی کروں گا۔

جناب ممتاز احمد خان -فنڈس نہیں ہونے کی وجہہ سے کام رکا ہوا ہے آپ فوری فنڈس جاری کریں۔

جناب این ایم فاروق-فنڈس کافی ہے مجھے اس کا علم برابر نہیں ہے معلومات حاصل کرنے کے بعد ضرور کاروائی کروں گا۔

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, 19వ తారీఖు సాయంత్రం నల్గొండ బస్ స్టేషన్‌లో ఆర్.టి.సి. బస్సు డిపో నుంచి వస్తూ అక్కడ కూర్చున్న ఇంటర్మీడియట్ చదువుతున్న పుష్పలత అనే ఎస్.సి. అమ్మాయిని బస్సు ఢీ కొట్టడం వలన చెయ్యి మొత్తం పోయింది . దయనీయమైన పరిస్థితి ఏమిటంటే ఆ సమయంలో అక్కడ ఆర్.టి.సి. అధికారులందరు వున్నా కూడా ఆ అమ్మాయిని కనీసం హాస్పటల్‌కు కుడా తీసుకు వెళ్ల లేదు. అక్కడ వున్న ఇద్దరు బాలికలు ఆమెను హాస్పటల్‌కు తీసుకువెళ్లారు. ఆ హాస్పటల్‌లో వైద్య సౌకర్యం లేదు. అమ్మాయి రైట్ హ్యాండ్ మొత్తం తీసి వేశారు. ఆర్.టి.సి. అధికారులు ఈ రకంగా ప్రవర్తిస్తున్నారుకాబట్టి తమరి ద్వారా నేను కోరేది ఏమిటంటే తగిన వైద్యసౌకర్యం ఆ అమ్మాయికి కల్పించి, రైట్ హ్యాండ్ పోయింది కాబట్టి పరీక్షలు వ్రాసే పరిస్థితి లేనందున ఏమైనా ఉపాధి కోసం ఏర్పాటు చేసి ఆమె భవిష్యత్తును తేల్చవలసిన బాధ్యత ఆర్.టి.సి. మంత్రిగారి మీద వున్నది. ఆ అమ్మాయికి తండ్రి కూడా లేరు కాబట్టి ఉపాధి కల్పించాలని కోరుతున్నాను. ప్రత్యేకించి హాస్పటల్‌లో ట్రీట్‌మెంట్ చాలా నిర్లక్ష్యంగా వున్నది ఏమిటయ్యా అని అడిగితే డబ్బులు లేవు, మందులు లేవని చెబుతున్నారు. ఈ రెండింటిని తక్షణమే చేయవలయునని కోరుతున్నాను.

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:- నోటు చేసుకోవడం జరిగింది. తప్పకుండా చూడడం జరుగుతుంది.

డా. డి. శివరాం (కందుకూరు) :- మేడమ్ స్పీకర్, నేను ఇప్పుడు రెయిజ్ చేస్తున్న విషయం దీనాతిదీనంగా వున్న రైతుల పరిస్థితి గురించి. అగ్రికల్చర్ మినిస్టర్‌గారు దీనిని నోట్ చేసుకుని లాంగ్ టైమ్ కన్‌స్ట్రక్టివ్ వర్క్ చేయాలని కోరుతున్నాను. ఈ మధ్య గ్లోబలైజేషన్ వలన బయట నుంచి ఇంపోర్ట్స్ వస్తున్నందువలన రైతులకు గిట్టుబాటు ధర లేదు. మా ప్రకాశం జిల్లాలోని కందుకూరు, కనిగిరి, గిద్దలూరు, కంభం, మార్కాపురం మొదలగు మెట్ట ప్రాంతాలలో దేవుని దయవలన వర్షాధారమైన పంటలు కందుల, మినుములు, పెసలు, మిర్చి, శెనగలు బాగా పండినా కూడా ఒక వారం, పది రోజులలోపలనే ధర మాత్రం రెండు వేల రూపాయల నుంచి పది వందల వరకు పడిపోవడం వలన బస్తాకు వెయ్యి రూపాయల తేడా వస్తున్నది. పంటలు పండక ముందేమో రెండు వేల ఎనిమిది వందల రూపాయలు వున్నది కాస్తా పంట చేతికి వచ్చేసరికి పదునెనిమిది వందలు, పన్నెండు వందల రూపాయలకు పడిపోవడంతో దీనిని కంట్రోలు చేసే నాథుడే లేడా అని రైతులంతా బాధపడుతున్నారు. గ్లోబలైజేషన్ వలన బయట నుంచి ఇంపోర్ట్స్ వస్తున్నందువలన ధరలు పడిపోతున్నాయని ఒక ప్రక్క చెబుతున్నారు. రాబోయే రెండు, మూడు

సంవత్సరాలు కూడా ఇదే ప్రాబ్లం వస్తుందని, అప్పటికి కూడా అలవాటు పడతామా, లేదా, గేరప్ అవుతామా అనే మాటలు వినవస్తున్నాయి. ఈ ధరల స్థిరీకరణకు సంబంధించి నిజానికి రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేకపోయినా, కేంద్ర ప్రభుత్వం చూసుకోవలసిన విషయం అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆర్థిక దుస్థితిని దృష్టిలో వుంచుకుని అగ్రికల్చర్ మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను. పోయిన సంవత్సరం పొగాకు రైతుల దుస్థితికి స్పందించి వారిని కాపాడడం కోసం మన ముఖ్యమంత్రిగారు, అగ్రికల్చర్ మినిష్టర్‌గారు ఎలాగైతే సహాయం చేశారో అదే పద్ధతిలో మిగతా పంటలు పండించే రైతులను కూడా దళారులు, వ్యాపారస్థుల దుష్ప్రభావానికి లోను గాకుండా కాపాడాలని, లేని పక్షంలో రైతులు అధోగతికిపోతారని తెలియజేస్తున్నాను. రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, ఇవాళే చేయాలని కాదు, రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో కూడా రైతులు ఇదే ప్రభావానికి లోబడే అవకాశం వున్నది గనుక దానిలో సబ్సిడీలు ఇస్తారా, లేకపోతే ఆన్‌పార్ విత్ అదర్‌కంట్రీస్ ఏ పద్ధతిలో చేస్తారనే దాని గురించి ఆలోచించి వీలైతే ముఖ్యంగా ఈ మెట్ట ప్రాంతాల శాసన సభ్యులందరిని పిలిచి సమావేశం ఏర్పాటు చేస్తారా?రైతుల సమస్యలను గురించి వారితో చర్చించి ఒక కాంక్రీట్ యాక్షన్ తీసుకుంటేనే రైతులకు కష్టం లేకుండా వుంటుందని తమరి దృష్టికి తీసుకువస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశం నోటు చేసుకున్నాను. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీ వి. వేణుగోపాలరెడ్డి (కావలి) :- అధ్యక్షా, ఆర్ అండ్ బి మినిష్టర్‌గారికి సంబంధించిన ప్రశ్న. గతంలో మూడు సంవత్సరాల క్రితం రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలలో మాదిరిగా కావలి నియోజక వర్గంలో 60కిలోమీటర్ల రోడ్డును పంచాయతీరాజ్ నుంచి ఆర్ అండ్ బికి బదిలీ చేయడం జరిగింది. ఈ విధంగా బదిలీ చేసిన రోడ్లలో కావలి, తుమ్మలపెంట 10 కిలోమీటర్ల రోడ్డు, అదే విధంగా ఉదయగిరి నుంచి పెనుమలపాక 4 కిలోమీటర్ల రోడ్డు చాలా అధ్వాన్నంగా వున్నది. చివరకు సైకిల్ మీద కూడా ప్రయాణించే పరిస్థితి కూడా లేదు. గత మూడు సంవత్సరాలలో ఈ విషయం మీద ముగ్గురు ఎస్.సి.లను, ముగ్గురు ఇ.ఇ.లను, ఇద్దరు డి.ఇ.లను కలవడం జరిగింది కానీ ఫలితం మాత్రం శూన్యం. అదే విధంగా ఇ.ఎన్.సి. రామరాజుగారిని కలిసినప్పుడు వారు స్పందించినప్పటికి కూడా అక్కడ వున్న లోకల్ ఇ.ఇ.గారు కనీసం తట్టెడు మట్టి కూడా ఈ రోజు వరకు వేయలేదు . మంత్రిగారు ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధతీసుకుని ఈ రోడ్లను రిపేరీ చేయడానికి ఏదైనా చర్యలు చేపడతారా అని తమ ద్వారా అడుగుతున్నాను. ఇక రెండవ ప్రశ్న ఆర్ అండ్ బి రోడ్లకు బదులు వేసిన రోడ్లలో నాన్ బిటి రోడ్లు మాత్రమే రిపేర్లకు తీసుకుంటారు.

ఉ.10.30

బిటి రోడ్స్ ఎంతో అధ్వాన్నంగా వున్నప్పటికీ వాటిని రిపెయిర్ చేయడం లేదు. నాన్‌బిటి, బిటి రోడ్స్ అని కాకుండా అధ్వాన్నంగా వున్న రోడ్లను రిపెయిర్ చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఆర్ అండ్ బికి సంబంధించి వరల్డ్ బ్యాంక్ ద్వారా కానీయండి, నాబార్డ్ ద్వారా కానీయండి, ఆర్‌టిసి ద్వారా కానీయండి, ఎపిఆర్‌ఇపి ద్వారా కానీయండి రు. 1800 కోట్లతో వర్క్స్ టేకప్ చేయబడ్డాయి. కానీ ఈ రోడ్ల పనులన్నీనత్తనడక నడుస్తున్నాయి. వాటిని స్పీడప్ చేయడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. విజయరామారావు: గౌరవసభ్యులు చేసిన సూచనలు, ప్రస్తావనకు తెచ్చిన అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాను.

డా. యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, శాసనసభ సమావేశాలు మొదలై ఏడు రోజులు అవుతున్నా షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ రావడం లేదు.

మేడమ్ స్పీకర్: అవి కూడా వస్తాయి. నెససరీ యాక్షన్ తీసుకుంటాను.

## అర్జీల సమర్పణ

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ) : మేడమ్ స్పీకర్, శ్రీరాంసాగర్ క్రింద ముంపుకు గురయిన బాల్కొండ గ్రామస్థులు పెట్టుకున్న పిటిషన్ యిది. కోర్టు డిక్రీ వచ్చినప్పటికీ యింకా చర్యలు తీసుకోలేదు. గుంటూరు జిల్లా, పెదకాకాని మండలంలోని పెంబూరు గ్రామస్థులు ఇండ్ల స్థలాల కోసం పిటిషన్ పెట్టుకున్నారు. తమకు పిటిషన్స్ సమర్పిస్తున్నాను.

(గౌరవసభాపతికి పిటిషన్స్ సమర్పిచడం జరిగింది.)

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MADAM SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

1. A copy of the G.O.Ms.No. 245, G.A. (SC.E) Deptt., dt. 13-7-2000 with which an amendment issued to Rule 13 of the A.P. Lokayukta and Upa-Lokayukta (Conditions of Service) Rules, 1987, as required under Section 20 (3) of A.P. Lokayukta and Upa-Lokayukta Act, 1983.

2. A copy of G.O.Ms.No.347, Home (General.B) Deptt., dt. 29-10-1999 and G.O.Ms.No.346, Home (General.B) Deptt., dt. 14-11-2000 with which the A.P. Protection of Depositors of Financial Establishments Rules, 1999 and an amendment to the said Rules issued respectively, as required under Section 18 (2) of the A.P.Protection of Depositors of Financial Establishments Act, 1999.

3. A copy of 17th Annual Report of A.P. State Housing Corporation Limited for the year 1995-96, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956.

## ప్రకటన
## కోత తీర్మానములను ప్రతిపాదించుట గురించి

MADAM SPEAKER: I am to announce to the House that the Cut Motions to the Demands for Grants in the Budget for the year 2001, will be received upto 5.00 p.m. on 26th February, 2001.

## 304వ నియమం క్రింద ప్రస్తావించబడిన అంశం : రాష్ట్రంలోని కమ్యూనిటీ ఆసుపత్రులు మరియు పి.హెచ్.సి.లలో ఆపరేషన్ థియేటర్లను ఏర్పాటు చేయుట గురించి

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) : అధ్యక్షా, రాష్ట్రంలో పేదలకు ఆరోగ్యం కొరకు ప్రభుత్వం ఎన్నో చర్యలను చేపట్టడం జరిగింది. చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో జిల్లా కేంద్రాలలో వున్న హాస్పిటల్స్ కానీయండి, నియోజక వర్గ కేంద్రాలలో వున్న హాస్పిటల్స్ కానీయండి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కానీయండి, యివన్నీ సమర్థవంతంగా పనిచేయడం కోసం కొన్ని చర్యలు ఈ ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. దానిలో భాగంగా ప్రజాప్రతినిధులతో, స్వచ్ఛంద సంస్థలతో, సీనియర్ సిటిజన్స్‌తో కూడిన ఒక కమిటీని వేయడం జరిగింది. డాక్టర్లతో సమన్వయం ఏర్పాటు చేసుకుంటూ, ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసుకొని , అవి సరిగా పనిచేయడానికి దోహదపడేవిధంగా పనిచేయడం కోసం ఈ కమిటీలను వేయడం జరిగింది. హాస్పిటల్స్‌లో ఎప్పటికప్పుడు ఏర్పడే డాక్టర్స్ పోస్టులను భర్తీ చేయడం కోసం కూడా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంది.రాష్ట్రం మొత్తం మీద 1386 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అప్‌గ్రేడ్ చేసిన పిహెచ్‌సిలు 53, నియోజకవర్గాల కేంద్రాలలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాస్పిటల్స్ 51, 30 బెడ్స్, అంతకంటే ఎక్కువ బెడ్స్ వున్న హాస్పిటల్స్ 67, ప్రాజెక్ట్ హాస్పిటల్స్ 6, ఈ క్యాటగిరీలలో హాస్పిటల్స్ ఈ రాష్ట్రంలో వున్నాయి. అధ్యక్షా, ఈయొక్క పిహెచ్‌సిలకు వరల్డ్ బ్యాంక్ గ్రాంట్‌తో కొత్తగా భవనాలు కట్టించడం, వాటికి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈయొక్క పిహెచ్‌సిలు 1386లో 789 పిహెచ్‌సిలకు మాత్రమే పక్కా భవనాలు పూర్తయినట్లు తెలిసింది అధ్యక్షా. మిగతా పిహెచ్‌సిలు అద్దె భవనాలలో వున్నాయి. కేవలం రెండే గదుల్లో ఈ పిహెచ్‌సిలు వున్నాయి. ఆపరేషన్ థియేటర్ గాని, ఆడ , మగ పేషెంట్స్ కూర్చోడానికి స్థలం కానీ, డాక్టర్ వుండే సదుపాయం గానీ ఏమీ లేవు.

( డా. యం . వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు)

600 పైచిలుకు పిహెచ్‌సిలకు ప్రపంచ బ్యాంక్ సహాయంతో కొత్త బిల్డింగ్స్ కట్టడం మొదలుపెట్టినట్లుగా చెబుతున్నారు. వాటిలో ఎన్ని పూర్తయినాయి? ఎన్ని పూర్తి కావలసినవి వున్నాయి? అవి ఎప్పటిలోగా పూర్తవుతాయి? వీటి విషయంలో వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఇప్పటికి మనకు ప్రపంచ బ్యాంక్ నుండి వచ్చిన సహాయం ఎంత? అందులో ఎంత ఖర్చు చేశాము? ఇంకా ఎంత డబ్బు మిగిలి వుంది? ఎప్పటిలోగా వీటన్నింటిని పూర్తి చేయగలమని తమ ద్వారా అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తులో 82 కమ్యూనిటీ హాస్పిటల్స్ వున్నాయి. వాటన్నింటికీ పక్కా భవనాలు వున్నాయా లేక పాత పెంకుటిళ్లే వున్నాయా? వాటిని అప్‌గ్రేడ్ చేసి , పడిపోవడానికి సిద్ధంగా వున్న బిల్డింగ్స్ నుండి తొలగించి , క్రొత్త బిల్డింగ్స్ కట్టాలని తమ ద్వారా మనవిచేస్తున్నాను. పిహెచ్‌సిలలో, కమ్యూనిటీ హాస్పిటల్స్‌లో మనం ఎక్స్‌రే ప్లాంట్స్ పెట్టామా? ఎన్నింటిలో పెట్టాము? ఎక్స్‌రే ప్లాంట్స్ వున్న చోట వాటిని నడిపే ఆపరేటర్స్, కావలసిన ఫిల్మ్ సప్లయ్ చేస్తున్నామా, లేదా అని అడుగుతున్నాను. విజయనగరంలో హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్ వుంది. అక్కడ ఎక్స్‌రే ప్లాంట్ వున్నప్పటికీ ఫిల్మ్ లేక గత ఆరు మాసాలుగా మూసివేశారు. ఇటువంటివి తమ దృష్టికి వచ్చాయా? కనీసం ఎక్స్‌రే ప్లాంట్ వున్న చోట అయినా ఫిల్మ్ సప్లయ్ చేసినట్లయితే పేదలకు ఉపయోగకరంగా వుంటుంది. 82 కమ్యూనిటీ హాస్పిటల్స్‌కు అయినా వెంటనే ఎక్స్‌రే ప్లాంట్స్ యిస్తే పేదలకు ఉపయోగకరంగా వుంటుంది. మన దగ్గర డబ్బు వుంది. ప్రపంచబ్యాంక్ సహాయం వుంది. వెంటనే ఎక్స్‌రే ప్లాంట్స్ ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను. పిహెచ్‌సిలలో ఎక్స్‌రే ప్లాంట్స్ పెడతారనే విషయం పేపర్లలో చూశాను. పిహెచ్‌సిలకోసం కట్టిన కొత్త భవనాలు చాలా బాగున్నాయి. చాలావరకు ఓపెన్ అయినాయి. ఆపరేషన్ థియేటర్ కూడా సపరేట్‌గా చాలా బాగా కట్టారు. కానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఒక్కదానికి కూడా బెడ్స్ ప్రొవైడ్ చేయలేదు.

ఉ.10.40

రాష్ట్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కొరకు ఇటీవల కొత్తగా కట్టిన బిల్డింగ్స్‌లో ఎక్కడా బెడ్స్ లేవు. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ చేయవలసి వస్తే, పేషెంట్‌లను క్రింద పడుకోబెట్టడం కాని, బల్లల మీద పడుకోబెట్టడం గాని చేయవలసి వస్తున్నది. అటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెంటనే బెడ్స్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది.

ఇటీవల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కొత్త భవనాలు కట్టారు. చాల బాగున్నాయి. అయితే వాటికి వాచ్‌మెన్ పెట్టుకొనే సదుపాయం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కాని, నియోజకవర్గ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్స్‌ల్లో గాని వాచ్‌మెన్‌లను పెట్టుకొనే అవకాశం కల్పిస్తూ, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీలు వేసిన సందర్భంగా, ఒక జి.ఓ.ను పాస్ చేసుకొన్నాం . దాని ప్రకారం ఏమిటంటే, మనం కొంత అమౌంట్ ప్రొవైడ్ చేస్తాం . దానిని ఉపయోగించుకొని కంటిజెంట్ స్టాఫ్‌ను అంటే వాచ్‌మెన్‌లాంటి పోస్టులను భర్తీ చేసుకోవచ్చు. మొదట్లో కమిటీలను వేసినపుడు కొంత అమౌంట్ రిలీజ్ చేశాం . ఆ తరువాత రాలేదు. ఇప్పుడు కొత్తగా కట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బిల్డింగ్స్‌ల్లో విలువైన యంత్ర పరికరాలు, మందులు తదితర సామగ్రి ఉంటున్నది. వాటికి కాపలాగా వాచ్‌మెన్ లేకపోవడం వల్ల రాత్రివేళల్లో వాటికి భద్రత ఉండటం లేదు . జి. ఓ. ప్రకారం ఒక్కొక్క వాచ్‌మ్యాన్‌కు నెలకు 500 రూ.లు చొప్పున ఇచ్చి నియమించుకొందాం అని అనుకొన్నాం . కాబట్టి దాని ప్రకారం మీరు ఆ అమౌంట్‌ను సకాలంలో పంపిస్తూ ఉంటే, మిగతా సొమ్మును ఆ కమిటీ వాళ్లు, డాక్టర్స్ వేసుకొని వాచ్‌మ్యాన్‌ను వేసుకోవడానికి అవకాశం ఉంటుంది. వాచ్‌మ్యాన్ లేనందువల్ల చాల నష్టాలు వస్తున్నాయి. బిల్డింగ్స్‌లో మోటార్లు ఉన్నాయి, బీరువాలు, ఖరీదైన సామాన్లు ఉన్నాయి. కాని ఒక్క పి.హెచ్.సి.లో కూడ వ్యాచ్‌మ్యాన్ లేడు. తాత్కాలిక పద్ధతిలో అయినా సరే వ్యాచ్‌మ్యాన్ ను కంటిన్‌జెంట్‌గా వేసుకొంటే బాగుంటుందని నేను మీ ద్వారా మంత్రిగారికి మనవి చేసుకొంటున్నాను.

అధ్యక్షా, ఇక్కడ ఇంకొక ఇబ్బంది ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ట్యూబెక్టమీ ఆపరేషన్స్ చేస్తున్నారు. ఈ మధ్య గుంటూరులో ఒక ట్యూబెక్టమీ ఆపరేషన్ ఫేయిల్ అయినందువల్ల ఆ డాక్టర్ మీద కేసు కూడ పెట్టి ప్రాసిక్యూట్ చేయడం జరిగింది. దానితో ఇప్పుడు ట్యూబెక్టమీ ఆపరేషన్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చేసేందుకు డాక్టర్స్ ఎవరూ ఇష్టపడటం లేదు. కాబట్టి ఈ విషయంలో సరైన అవగాహనతో మంచి గైడ్‌లైన్స్ ఇచ్చి, దాని ప్రకారం ట్యూబెక్టమీ ఆపరేషన్స్ నిర్వహించాలని మీరు ఒక సర్క్యులర్ పంపిస్తే బాగుంటుంది. అప్పుడు ఎక్కడయినా ట్యూబెక్టమీ ఆపరేషన్స్ ఫేయిల్ అయినా, ఆ ప్రక్కనే ఉండే కమ్యూనిటీ హాస్పిటల్స్‌కు గాని, జిల్లా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్స్‌కు గాని తీసుకొని వెళ్లి పేషెంట్ జాయిన్ చేసుకోవడానికి అవకాశం కల్గుతుంది. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ట్యూబెక్టమీ ఆపరేషన్స్ ఫేయిల్ అయితే, అట్టి పేషెంట్స్‌ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జాయిన్ చేసుకోవడం లేదు. కాబట్టి ఈ విషయంలో మీరు ఒక సర్క్యులర్ జారీ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, చివరగా, 1999 డిసెంబరులో ఎన్నికలు అయిపోయిన తరువాత కొన్ని హాస్పిటల్స్‌కు మనం ఎక్స్-రే ప్లాంట్లు ఇచ్చాము. అక్కడ మెషీనరీనంతా అన్‌లోడ్ చేసి రూమ్‌లో ఫిక్స్ చేసిన తరువాత 11 మాసాలు అయిపోయిన తరువాత రూమ్‌ల్లో పెట్టిన మెషీనరీని తరువాత తిరిగి తీసుకొనివెళ్లిపోయారు. నా నియోజకవర్గంలోని చీపురుపల్లి, పొందూరుల్లో రెండు ఎక్స్-రే ప్లాంట్లు వచ్చాయి. వాటి ఎక్విప్‌మెంట్ కాస్ట్ దాదాపు 25 లక్షల రూపాయలు. అసలు వాటిని ఎందుకు తీసుకొనివచ్చారో, ఎందుకు తీసుకొని వెళ్లిపోయారో తెలియదు. తీసుకొని వెళ్లిపోయిన ఎక్విప్‌మెంట్‌ను తిరిగి ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసి,వాటిని ఆపరేట్ చేసేందుకు గాను ఆపరేటర్లను కూడ నియమిస్తే, పేద వారికి మనం సహాయం చేసినవారమవుతాం అని, ఆ విధంగా మంత్రిగారు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: అధక్షా, రాష్ట్రంలో ప్రాథమిక విద్య, ప్రాథమిక ఆరోగ్య సౌకర్యాలు కల్పించవలిసన బాధ్యత రాజ్యాంగ పరంగా రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంటుందని నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. కాని పరిస్థితిని చూస్తూ ఉంటే, ప్రాథమిక

ఆరోగ్య కేంద్రాల్లో ఆపరేషన్స్ థియేటర్స్ ఎక్స్-రే ప్లాంట్స్ సౌకర్యాల మాట ఎలా ఉన్నా గాని, రాష్ట్ర రాజధాని లోని ప్రధాన హాస్పిటల్స్ అయిన ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో కనీసం స్కానింగ్ సౌకర్యం లేకపోవడమే కాదు, ఉస్మానియా హాస్టిటల్‌లో చివరకు ఎక్స్-రే తీయించుకోవాలంటే, ఎక్స్-రే ఫిల్మ్ లేదు కాబట్టి మీరు ఫిల్మ్ బయట కొనుక్కొని మాకు ఇస్తే, మేము ఎక్స్-రే తీస్తామని స్వయంగా హాస్పిటల్ సూపరింటెండెంటే పేషెంట్లతో చెప్పాడంటే, ఇది ప్రభుత్వం యొక్క పనితీరుకు అద్దం పడుతున్నదని చెప్పకతప్పదు. గాంధీ హాస్పిటల్ విషయానికి వస్తే, అక్కడ ఆపరేషన్ థియేటర్స్ యొక్క పై గోడల నుండి పెచ్చులు ఊడి పేషెంట్స్ మీద పడుతున్నాయి. దానితో ఆపరేషన్స్ నిలిపివేశారు. నేను రెండు రోజుల క్రితం ఎం .ఎల్.సి.కి సంబంధించి గాంధీహాస్పిటల్‌కు వెళ్లితే, అక్కడి డాక్టర్స్ చెప్పారు గత రెండు మాసాలుగా ఆపరేషన్స్ నిలిపివేశాము పెచ్చులు ఊడిపడుతున్నందువల్ల అని. గాంధీ హాస్పిటల్ ను తరలించే విషయంలో మీరు ఒక స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించాలి. ఇప్పుడు ఉన్న బిల్డింగ్‌లోనే ఉంచాలనుకొంటున్నారా, లేక ముషీరాబాద్ జైలుకు తరలిస్తారా, ఏ విషయం స్పష్టం చేయాలి. ఈ విధంగా రాష్ట్ర రాజధానిలోని ప్రధాన హాస్పిటల్స్ పరిస్థితే ఇలా ఉంటే, ఇక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. రాష్ట్రంలో 1386 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుంటే, అందులో కేవలం 759 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రభుత్వ భవనాల్లో పనిచేస్తున్నాయి. మిగిలిన 627ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అద్దె భవనాల్లో పనిచేస్తున్నాయని చెప్పి ప్రభుత్వమే జవాబు ఇచ్చింది. ఆపరేషన్స్ విషయానికి వస్తే, కేవలం 929 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ట్యూబెక్టమీ ఆపరేషన్లు మాత్రమే చేయగల్గుతున్నామని చెప్పడం జరిగింది. మీకు తెలియంది కాదు, ఈనాడు గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది మంది పేద ప్రజానీకం గ్రామాల్లో కనీస వైద్య సదుపాయాలు పొందలేక వేలాది రూపాయలు ఖర్చు పెట్టి కార్పోరేట్ హాస్పిటల్స్‌కు వెళ్లి ట్రీట్‌మెంట్ తీసుకొంటున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కనీస వైద్య సౌకర్యాలు కల్పించడంతోబాటు, డాక్టర్స్‌ను పూర్తి స్థాయిలో నియమించవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. ఈనాడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న డాక్టర్స్ అందరికీ కూడ నాన్-ప్రాక్టీసింగ్ అలవెన్స్ ఇవ్వడం జరుగుతున్నది. కాబట్టి వారందరు విధిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హెడ్‌క్వార్టర్స్‌లనే నివశిస్తూ, 24 గంటలూ,అత్యవసర సర్వీసులను రెగ్యులర్‌గా అందచేయవలసిన బాధ్యత ఆ డాక్టర్స్ పైన ఉంది. నేను మీ ద్వారా గౌరవ ఆరోగ్య శాఖ మంత్రిగారిని కోరేది, ఎంత మంది డాక్టర్స్ ఈనాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హెడ్‌క్వార్టర్స్‌ల్లో నివసిస్తున్నారో చెప్పగల్గుతారా? ఈమధ్యనే ముఖ్యమంత్రిగారు ప్రభుత్వోద్యోగులంతా హెడ్‌క్వార్టర్స్‌ల్లోనే తప్పనిసరిగా నివసించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లుగా చెప్పారు. అయితే నాకు తెలిసినంతవరకు డాక్టర్స్ ఎవరు కూడ హెడ్‌క్వార్టర్స్‌ల్లో నివసించడం లేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రసూతి కేసులు అధికంగా వస్తూ ఉంటాయి. ప్రసూతి వైద్యం కొరకు వచ్చే మహిళలను పరీక్షించడానికి గాను లేడీ మెడికల్ ఆఫీసర్స్‌ను విధిగా నియమించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది . ఎన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మీరు లేడీ మెడికల్ ఆఫీసర్స్ పోస్టులను ఫిల్ అప్ చేశారో దయచేసి వివరాలు చెప్పండి. మొత్తం 1386 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గాను శాంక్షన్డ్ డాక్టర్స్ పోస్టులు ఎన్ని, ఎన్ని పోస్టులు భర్తీ చేయబడ్డాయి, ఎన్ని ఖాళీగా ఉన్నాయి, అందులో ఎన్ని లేడి మెడికల్ ఆఫీసర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి దయచేసి మీరు చెప్పండి. డాక్టర్లంతా విధంగా హెడ్ క్వార్టర్స్‌ల్లోనే ఉండేటట్లుగా మీరు చర్యలు చేపట్టండి.

ఇక ఆపరేషన్ థియేటర్స్ విషయానికి వస్తే, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ట్యూబెక్టమీ ఆపరేషన్స్ తప్ప మరే ఇతర ఆపరేషన్స్ జరగడం లేదని మీరే చెప్పారు. అలా అయితే గ్రామీణ పేద ప్రజానీకానికి ఏ విధంగా మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించగల్గుతారు? కనీసం ఎక్స్-రే ప్లాంట్‌ను కూడ ఏర్పాటు చేయలేకపోతున్నారు.ప్రభుత్వ పరంగా ఎక్స్-రే ప్లాంట్ నెలకొల్పినట్లయితే, ఒక్కొక్క ఎక్స్-రే తీయడానికి రూ.లు 20 ఖర్చు అవుతుంది. ఆ రూ.లు 20 కూడ ప్రభుత్వం ఖర్చు పెట్టలేని పరిస్థితిలో ఉండటం వల్ల గ్రామీణ పేద రోగులు మండల కేంద్రాల్లో ఉండే ఎక్స్-రే ప్లాంట్ల దగ్గరకు కాని, తాలూకా హాస్పిటల్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌కు కాని, ఏరియా హాస్పిటల్స్‌కు గాని పోవలసి వస్తున్నది.

ఉ.10.50

దీనిపైన ఎంతవరకూ ఆర్థిక భారం పడుతుందో ఆలోచించాలి. అంతేకాదు. ముఖ్యంగా డయాగ్నస్టిక్ ఫెసిలిటీస్, రక్త పరీక్ష, మూత్ర పరీక్ష, స్టూల్ పరీక్ష వంటి కనీస పరీక్షా సౌకర్యాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పరచుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పక తప్పదు. వీటి విషయమై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే భవన నిర్మాణాలు చేస్తున్నామన్నారు. సంతోషం. భవన నిర్మాణాలు చేపడుతున్నారంటే ప్రపంచ బ్యాంకు నుంచి పొందిన ఋణాల వల్ల వాటిని చేపట్టగలుగుతున్నారు. కాని ఆసుపత్రులలో నియామకం చేయాల్సిన పోస్టులను మీరు ఎంతవరకూ భర్తీ చేస్తున్నారు? మీరు ఎడ్వయిజరీ కమిటీల నియామకం చేస్తున్నారు, సంతోషం. As a legislator, I am also Chairman of the Advisory Committee of the Jagtial hospital area. కాని ప్రధానమైన ఏరియా ఆసుపత్రులలో ఆర్థో టేబిల్సు అవసరమైన చోట్ల వాటిని ఏర్పాటు చేయాలని గడచిన 2 సంవత్సరాల నుంచి నివేదిస్తూ వుంటే కూడా ఇంతవరకూ ఆ సౌకర్యాన్ని కల్పించడం లేదు. ఆర్థో టేబిల్సు సౌకర్యం లేనందున సివిల్ సర్జన్సు ఆపరేషన్సు చేయడం లేదు. వాస్తవాలు గ్రహించాలని మనవి చేస్తున్నాను. ముందుగా ఖాళీగా ఉన్న డాక్టరు పోస్టులను భర్తీ చేయాలి. ముఖ్యంగా తెలంగాణా వంటి వెనుకబడిన ప్రాంతాలలో, గ్రామీణ ప్రాంతాలలో బ్రతుకుతెరువు కోసం బయటకు పోయిన వారికి ఎయిడ్స్ వంటి వ్యాధులు సంక్రమిస్తే వాటిని గుర్తించడానికి 'హెచ్ఐవి పాజిటివ్' పరీక్షా సౌకర్యాలు ఈనాడు ఏరియా స్థాయి ఆసుపత్రులలో లేవు. ఇది వాస్తవం. దీనిని తెలుసుకోండి. ఈనాడు ఏరియా ఆసుపత్రులలోనైనా హెచ్ఐవి పాజిటివ్‌ను గుర్తించే పరీక్షలు నెలకొల్పే చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఈ విధంగా చేయడం వల్ల కొంతవరకూ అయినా గ్రామీణ ప్రాంతాలలోని వారు ఈ వ్యాధి బారిన పడకుండా వారిని ఆదుకోవడానికి అవకాశం ఉంటుంది. అందుకుని ఆ విధంగా చర్యలు తీసుకోకపోవడం సరైనది కాదు. గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులను భర్తీ చేయకపోవడమే కాదు, కనీస పరీక్షలైన ఎక్స్‌రే, బ్లడ్ టెస్టులు, యూరిన్, స్టూల్ టెస్టులు చేయడానికి కూడ ఏర్పాట్లు లేవు.

అలాగే ప్రైవేటు ప్రాక్టీసుపై మీ విధానమేమిటి? నాకు తెలిసి ప్రాక్టీసు ఎలవెన్సు పొందుతున్న డాక్టర్లు, ఎలవెన్సు పొందని డాక్టర్లు, కనీసం ఆసుపత్రి వేళల్లో కూడా పని చేయకుండా ప్రధానంగా ప్రైవేటు ప్రాక్టీసుపై ఆధారపడుతున్నారు. రాష్ట్రంలో వేలాది నిరుద్యోగ డాక్టర్లు అందుబాటులో ఉన్నారు. కాబట్టి దయచేసి నిరుద్యోగులైన యువతకు అవకాశం కల్పించి, వారిని భర్తీ చేయండి. వారి సేవలు పొందేలా తగు చర్యలు చేపట్టండి. ఈనాడు ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేట్ ఆసుపత్రులుగా మారిపోతే, మరి పరిస్థితి ఏ విధంగా మారుతుంది? ఈనాడు నిజాం ఆసుపత్రికి గడవచిన 6 సంవత్సరాలుగా ఇల్‌నెస్ ఫండ్ ఇవ్వకపోవడం వల్ల పేదలు, వైట్‌కార్డ్ హోల్డర్సు వైద్య సౌకర్యాలు పొందే అవకాశం కోల్పోతున్నారు. ఈ ఆసుపత్రులు పూర్తిగా కార్పొరేట్ ఆసుపత్రుల వ్యవస్థకు మార్చడం జరిగితే ప్రభుత్వం రాజ్యాంగపరమైన బాధ్యతలను ఏ విధంగా నెరవేరుస్తుంది? దయచేసి గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పటిష్టపరచడానికి కావలసిన భవన నిర్మాణం వంటి సౌకర్యాలతో బాటు డాక్టర్సు పోస్టులను కూడా భర్తీ చేసి, అన్ని రకాల పరీక్షలు నిర్వహించే ఏర్పాట్లు, అత్యవసర సర్వీసులకు కావలసిన పరికరాల కొనుగోలు వంటి చర్యలు చేపట్టడం అవసరమని మనవి చేస్తున్నాను.

ఈమధ్య అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్సు శాంక్షను చేశారు. ప్రభుత్వం నిధుల కొరత అంటున్నారు ఒక ప్రక్క. నిధులు కొరత అని చెబుతూ అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్సులో లక్షలాది రూపాయలిచ్చి ప్రైవేటుగా మేనేజ్ చేస్తున్నారు. ప్రభుత్వపరంగా డాక్టర్సు పోస్టులను నియామకం చేయడానికి నిరుద్యోగ డాక్టర్సున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు సరఫరా చేయడానికి now we are in the fourth quarter. రెండవ క్వార్టరు మందులే ఇంకా సరఫరా చేయలేదు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాదు, సాక్షాత్తూ ఎమ్మెల్యే క్వార్టర్సులోని ఆసుపత్రిలోనే ఇంతవరకూ 4వ క్వార్టరు మందులు సరఫరా కాలేదు. శాసనసభ్యుడిగా నేనే స్వయంగా వెళ్లేను. Medicines have not been supplied. గ్రామీణ ప్రాంతాలలోని వారు మందులు కొనుక్కోలేరు. ప్రభుత్వం నుంచి జాప్యం జరుగుతూవుంటే, డైరెక్టుగా ఆసుపత్రి అడ్వయిజరీ కమిటీకే కేటాయించండి. డాక్టర్సు పర్యవేక్షణలో స్థానికంగా వారే మందులు కొనుక్కునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం నిధులు ఇవ్వరు, మందులు సరఫరా

చేయరు. ఈ విధంగా చేస్తే ఎట్లా? ఎడ్వయిజరీ కమిటీల నియామకం జరిగింది కాని ఈ కమిటీలు విధులు నిర్వహించడానికి ఆర్థిక వనరులు సమకూర్చడం జరగలేదు. వారు ఏ విధంగా విధులు నిర్వహించడానికి అవకాశం ఉంటుంది? కాబట్టి వారికి నిధులు సమకూర్చడానికి చర్యలు చేపట్టండి. అప్పుడే మీ బాధ్యతలు మీరు నిర్వర్తించిన వారవుతారు.

శ్రీ టి. వెంకటరమణారెడ్డి (మెట్‌పల్లి) :- అధ్యక్షా, రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. 'దవా' లేదు 'ఖానా' లో డాక్టర్సు లేరు. ప్రత్యేకించి మెట్‌పల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. ఒక కోటీ 5 లక్షలతో ఆసుపత్రి నిర్మాణం చేయడం జరిగింది. 30 బెడ్స్ నుంచి 50 బెడ్స్ ఆసుపత్రిగా మార్చడం జరిగింది. అయినప్పటికీ ఇప్పటివరకూ కూడా డాక్టర్సు కొరత ఉంది. సివిల్ సర్జను, డెప్యూటీ సివిల్ సర్జను ఇద్దరినీ అపాయింటు చేయాల్సిన అవసరం ఉంది. అదే విధంగా స్టాఫ్ కూడా చాలా తక్కువ ఉంది. బాయిలర్ ఆపరేటస్ 6 నెలల క్రితం ఇవ్వడం జరిగింది. అవి రూమ్సులో పడి ఉన్నాయి, వాడటం లేదు. నిర్లక్ష్యానికి గురవుతున్న మెట్‌పల్లి ఆసుపత్రిని మాగ్జిమమ్ ఆదుకోవాలి. మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్‌లకు ప్రైమరీ హెల్తు సెంటర్‌కు ఒక్క డాక్టరున్నారు. ప్రత్యేకించి ప్రమాదం వల్ల ఎవరైనా మరణిస్తే, డెడ్ బాడీస్‌ని పోస్టుమార్టం తర్వాత తీసుకోవాలంటే రూ. 2 వేలు నుంచి రూ.5 వేల వరకూ చెల్లించి తీసుకునే పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం స్పందించాలి.

మంత్రులు వ్యయం తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి గారు చెప్పడం హర్షించదగ్గ విషయం. కరవును విషయంలో మంత్రులు జాగ్రత్త వహించి లోటుపాట్లు ఎట్లా ఎదుర్కోవాలో తెలుసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం వద్ద ప్రస్తుతం నిధులు లేవు. అప్పువచ్చే వరకూ మంత్రులకు పని లేదు. అధికారాలు లేవు. కాబట్టి నాదొక చిన్న సూచన. పూర్వం రాజులు, మంత్రులు మారు వేషాలలో గ్రామాలు తిరిగి అక్కడి పరిస్థితులు తెలుసుకునేవారు. ఇప్పుడు మంత్రులు మారు వేషాలు వేసుకుని గ్రామాలు తిరిగి కరవును, అభివృద్ధి కార్యక్రమాల వంటివి తెలుసుకోవడం మంచిది. ఎందుకంటే మంత్రులకు పని లేదు. అధికారాలు కూడా లేవు. నిధులు లేవు. అప్పు వచ్చే వరకూ మారు వేషాలు వేసుకుని గ్రామాలు పర్యటిస్తే కరవును అరికట్టడానికి అవకాశం ఉంటుంది. మంత్రులకు అధికారాలు లేవు. ముఖ్యమంత్రి గారన్నదాని మీద చెబుతున్నాను. మంత్రుల ఖర్చులు గురించి ముఖ్యమంత్రిగారు చెప్పినదానిసే చెప్పాను .

ఉ .11 .00

శ్రీ పి . చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) : వారు మాట్లాడే సబ్జక్టు ఏదో దానినే మాట్లాడమనండి . కానిస్టిట్యూషన్ తెలియకుండా మాట్లాడితే ఎట్లా ? కానిస్టిట్యూషన్ ప్రకారం అధికారాలు ఉండాలి . ఈ రాష్ట్రంలో అధికారాలు ఉన్నాయి . నెరవేరుస్తున్నారు . అది తెలియకపోతే మాట్లాడకండి .

శ్రీ టి . వెంకటరమణా రెడ్డి : ఆరు నెలల క్రితం మా మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి గురించి మంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది . దానిపై ఎటువంటి చర్య తీసుకున్నారు . ఏమి అధికారాలు వున్నాయి ? ఒక్కపని కావడంలేదు . ఒక డెడ్‌బాడీని మార్చురీ నుండి బయటకు తేవాలంటే 2 నుండి 10 వేల రూపాయల వరకు కట్టాలి . ముఖ్యమంత్రిగారు ఖర్చులు తగ్గించాలని అంటున్నారు . నిధులు వచ్చేవరకు ఈ పని పెట్టండి . ఒక సూచన చేశాను . తప్పా ? ప్రజల క్షేమం కోసమే కదా ? ఆరునెలల క్రితం మంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇచ్చాను ఇంతవరకు రిప్లయి రాలేదు . శాసనసభ్యుల

పరిస్థితే ఇలా ఉంది . మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ఆదుకోవాలనీ, జనరేటర్ సౌకర్యం వెంటనే కలుగజేయాలని కోరుతున్నాను .

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) : అధ్యక్షా, మన రాష్ట్రంలో ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం 53 కేంద్రాలలో ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటుచేశామని అన్నారు . కానీ ఈరోజు మన ఆంధ్రదేశంలో చూస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీసం వైద్యులు, సిబ్బంది లేని పరిస్థితి ఉంది . అనేక పిహెచ్‌సిలలో మారుమూల గ్రామాల నుండి చిన్న చిన్న జబ్బులతో వచ్చేవారికి కావలసిన మందులు , డాక్టర్లు కూడా లేని దయనీయమైన పరిస్థితి ఉంది . తాలుకా కేంద్రాలు, మండల్ హెడ్‌క్వార్టర్లు, నియోజకవర్గం కేంద్రాలలో ఏ హాస్పిటల్లో చూచినా అనేకచోట్ల సరైన పరికరాలు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉంది . కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు సంబంధించి ప్రభుత్వం చెబుతున్న లెక్కలు చూస్తే 0 .9 శాతం మించి లేని పరిస్థితి ఉందంటే, డాక్టర్లు, సిబ్బంది , ఆపరేషన్ థియేటర్లు నిర్దేశించిన లక్ష్యాల మేరకు లేకపోవడం ప్రధాన కారణం . ప్రభుత్వం మాట్లాడితే, స్వర్ణాంధ్రప్రదేశ్ అనీ విజన్ 2020 అని చెబుతున్నారు గాని నిర్దేశించిన లక్ష్యాలు చేరులకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిన పరిస్థితి ఉంది . నకిరేకల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రిగారితో శంకుస్థాపన చేయబడిన హాస్పిటల్‌ను 30 పడకల స్థాయికి పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు నెరవేరలేదు . అక్కడ కేవలం ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు నర్సులు ఉండే పరిస్థితి వుంటే గ్రామీణప్రాంతాలలో పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో ఆలోచించాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను . రాష్ట్రప్రభుత్వం ఇవ్వాల్సిన స్టేట్ ఇల్‌నెస్ ఫండ్ ఇవ్వకపోవడం వలన గ్రామీణ ప్రాంతాల నుండి వైద్యానికి వచ్చే పేదలకు మందులు ఇవ్వనందున వారు బయట కొనుగోలు చేసుకోడానికి ఇబ్బంది పడే పరిస్థితి ఉంది . సిటి స్కాన్ రెండు మూడు నెలల్లో పెట్టిస్తామని పోయినసారి రాష్ట్రప్రభుత్వం హామీ ఇచ్చింది . రాష్ట్ర రాజధానిలో లేదు . తమిళనాడులో ప్రతి తాలుకా హెడ్‌క్వార్టరులోనూ, ప్రతిప్రాంతంలో నూ ఈ సదుపాయం ఉంది . ఇక్కడ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఆరోగ్య పరిరక్షణకు ఆదుకుంటామని చెప్పిన మాటలు మాటలే తప్ప చేతలు లేని పరిస్థితి ఉంది . నా భద్రాచలం నియోజకవర్గంలో చూస్తే కూనవరం మండలంలో 30 పడకల ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పి ఇప్పటికి 3 సంవత్సరాలయినా ఇంతవరకు చేయలేదు . అసలు నిధులు ఉన్నాయో లేదో తెలియని దయనీయ పరిస్థితి ఉంది . వెంకటాపురం పాత తాలుకా కేంద్రం, అక్కడ ఆసుపత్రిలో కనీస వసతులు లేక పేదప్రజలు అల్లాడుతున్న పరిస్థితి పేషెంట్లు వచ్చినా, ఆపరేషన్ థియేటర్ లేక పాత భవనాలలో ఆ ఆసుపత్రి దయనీయమైన పరిస్థితిలో ఉంది . ఈ పరిస్థితి చూస్తే రాష్ట్రంలో ఎక్కడా సరైన వైద్యం జరగడంలేదు . ఏజెన్సీ ప్రాంతంలో మొబైల్ డాక్టర్ల పోస్టులు భర్తీ చేయని పరిస్థితి . నా నియోజకవర్గంలోని జీడిగుప్ప పిహెచ్‌సి నాలుగు సంవత్సరాల నుండి ఖాళీగా పడ్లావ పడి వుంది . అక్కడ డాక్టర్లు లేని పరిస్థితి . అక్కడ ఈ మధ్యన ఇద్దరు గిరిజనులు, కొండరెడ్లు, పోతిరెడ్డి, ఎర్రం అనేవారు కొండూరు వద్ద 20, 30 కిలోమీటర్ల వరకు మొబైల్ టీంలు లేనందున సరైన వైద్యం అందక మరణించడం జరిగింది . ఇప్పుడయినా వెంటనే అన్ని పిహెచ్‌సి లకు ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేయాలి . ఖాళీగా వున్న డాక్టరు పోస్టులను వెంటనే భర్తీ చేయాలని మీద్వారా కోరుతున్నాను . సిటి స్కాన్‌లకు సంబంధించి ఇచ్చిన వాగ్దానం విషయంలో ఇప్పటికే చాలా ఆలస్యం జరిగింది . ఆ వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలి . 100 పడకల ఆసుపత్రులను, మండల హెడ్‌క్వార్టర్సులో వున్న 30 పడకల ఆసుపత్రులను అభివృద్ధి చేసేందుకు వెంటనే నిధులు కేటాయించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

హాస్పిటల్ ఎడ్వయిజరీ కమిటీ ఛైర్మన్లుగా ఎంఎల్ఏలను నియమించడం జరిగింది . అది కేవలం అలంకారప్రాయం తప్ప వారికి అధికారాలు లేక, నిధులు లేక, యంత్రాంగం లేక నామ మాత్రమయిన పరిస్థితి నెలకొని ఉంది . తాలుకా, నియోజకవర్గ ఆసుపత్రులను పరిపుష్టి చేయడానికి వీటికి వెంటనే నిధులు మంజూరు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

డా . ఎస్ . అరుణ : గ్రామీణప్రాంతాలలోని మన ప్రజలకు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను సమకూర్చే నిమిత్తం, ప్రభుత్వం ఈ క్రింది ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసింది .

కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు 51, అప్‌గ్రేడెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 53, 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రులు 67, ప్రాజెక్టు ఆసుపత్రులు 6, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 1386 .

929 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ట్యూబెక్టమీ ఆపరేషన్లను నిర్వహించడం కోసం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోనూ, సర్వీసు సెంటర్లలోనూ ఆపరేషన్ థియేటర్లను ఏర్పాటు చేయడమయింది . కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, అప్‌గ్రేడెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నింటిలో ఎక్స్ -రే మెషీన్లను ఏర్పాటు చేయడమైనది .

రాష్ట్రంలో 1386 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు వున్నాయి . వాటిలో 759 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రభుత్వభవనాలలో వున్నాయి .
ఉ.11.10

మిగిలిన 627 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రైవేటు భవనాలలో వున్నాయి. ప్రపంచ బ్యాంకు అందించే రు.349.00 కోట్ల రుణ సహాయంతో, ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక పునర్నిర్మాణ ప్రాజక్ట్ (ఆరోగ్య అంశం) క్రింద ప్రభుత్వం 627 ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణాన్ని చేపట్టింది. ఈ భవనాల నిర్మాణాన్ని 1999 జనవరిలో ఆరంభించడమైనది. ప్రభుత్వం ఇప్పటికే 474 భవనాలను పూర్తి చేసింది. మిగిలిన 153 భవనాల నిర్మాణం వివిధ దశలలో వుంది. 2001, జూన్ నాటికి అవి పూర్తి కాగలవని ఆశిస్తున్నాము. ఈ ప్రాజక్ట్ కాల పరిమితి 2004, మార్చి వరకు వుంది. నీటి నిర్మాణం నిర్ణీత గడువు కంటె చాలా ముందుగానే వుంది. ఈ ప్రాజక్ట్ సివిల్ పనులకై రూ.181.00 కోట్లను కేటాయించగా, ఇప్పటికే రు.117.00 కోట్లను ఖర్చు చేయడమైనది. ప్రాజక్ట్ క్రింద ప్రస్తుతం వున్న పరికరాలను అధికం చేయడం కోసం రు.58.44 కోట్లను కేటాయించడమైంది. ప్రాజక్ట్ ఇప్పటికే రు.4.59 కోట్ల విలువ చేసే పరికరాలు, ఫర్నిచర్, ఔషధాలు, మున్నగు వాటిని కొనుగోలు చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేసింది.

ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు క్రింద 82 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు వున్నాయి. అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ప్రభుత్వ భవనాలలోనే వున్నాయి. ప్రతి ఆరోగ్య కేంద్రానికి ఒక 100 ఎం.ఎ. ఎక్స్-రే మెషిన్‌తోపాటు, ఒక మైనరు, మరొక మేజరు ఆపరేషన్ల కోసం పూర్తి హంగులతో రెండు ఆపరేషన్ థియేటర్లు వున్నాయి.

గౌరవ సభ్యులు గద్దె బాబూరావుగారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్ని ఎక్స్-రే మెషిన్లు వున్నాయని అడిగారు. తన నియోజక వర్గంలో పెట్టిన ఎక్స్-రే మెషిన్‌ను వెనుకకు తీసుకోవడం గురించి ప్రస్తావించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వైద్య విధాన పరిషత్తులో వున్న 82 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌కు అన్నిటికీ, అలాగే డైరక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలో వున్న 51 హెల్త్ సెంటర్స్‌కు, 53 అప్‌గ్రేడెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎక్స్-రే మెషిన్లు వున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్తులోని పిహెచ్‌సిలలో 100 ఎం.ఎ. ఎక్స్-రే మెషిన్లను ఏర్పాటు చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇంతవరకు వున్న అన్ని మెషిన్లను కూడా 100 ఎం.ఎ. ఎక్స్-రే మెషిన్లగా మార్చడం జరుగుతోంది. ఇదివరలో డైరక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలోని ఆసుపత్రులకు 56 ఎక్స్-రే మెషిన్లను ఫినెక్స్ సంస్థ ద్వారా కొనుగోలు చేయడానికి ఆర్డర్స్ ప్లేస్ చేయడం జరిగింది.

ఆ సంస్థ 39 మెషిన్లను మాత్రమే సప్లయ్ చేయవలసి వుండగా, 35 మెషిన్లను ఇన్‌స్టాల్ చేసారు. అవి అంచెలంచెలుగా చేస్తూ వచ్చినపుడు ఫినెక్స్ సంస్థ వారు విప్రో సంస్థ ద్వారా 27-12-99న 14 మెషిన్లను సప్లయ్ చేయడం జరిగింది. కాని ఈ సంస్థకు ప్రభుత్వ ఆదేశాలు లేనందువల్ల వీటిని తిప్పి పంపించడం జరిగింది. ఫినెక్స్ సంస్థ ఇన్‌స్టాల్ చేసిన 35 మెషిన్లలో కొన్నిటికి రిపేర్ చేయవలసి వున్నందున, ఇన్‌స్టాల్ చేయని 4 మెషిన్లను, అట్లాగే పాడైపోయిన మెషిన్లను తప్పనిసరిగా సరిచేయడం కోసం, వాటిని ఇన్‌స్పెక్ట్ చేయాల్సిందిగా చెబుతూ, వారికి ఇవ్వవలసిన రు.24,14,494/- ఆ కంపెనీ రిపేర్లను చేపట్టనందువల్ల నిలుపుదల చేయడం జరిగింది. వారికి రు.69,56,420/- చెల్లింపు చేసాము.

పాడైన మెషిన్లను రిపేర్ చేయడానికి, ఇన్‌స్టాల్ చేయడానికి, పరిశీలన కోసం సంస్థ వారితో కలిసి డైరక్టర్, హెల్త్ వారితో జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అతి త్వరలో జాయింట్ ఇన్‌స్పెక్షన్ అయిపోయిన తరువాత రిపేర్ చేయవలసిన మెషిన్లను రిపేర్ చేసి, కొత్తగా తీసుకోవలసిన 14 మెషిన్లను తీసుకుని, అతి త్వరలో ప్రభుత్వం ఆ కేంద్రలకు సప్లయ్ చేస్తుంది. ఈ కొత్త మెషిన్లను కొనడానికి కూడా ప్రభుత్వం దగ్గర ఫండ్స్ వున్నాయని కూడా గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే పి.హెచ్.సి.లలో అనస్తీషియా సరిగా లేదని కొంతమంది గౌరవ సభ్యులు చెప్పడం జరుగుతోంది. జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, తమ దగ్గర ఆర్థో పెడిక్ టేబుల్ లేదని చెప్పడం జరిగింది. జగిత్యాలలో వున్న హాస్పిటల్‌లో ఆర్థోపెడిషియన్ పోస్ట్ లేనందువల్ల ఆర్థోపెడిక్ టేబుల్ సప్లై చేయలేదు. గౌరవ సభ్యులు ఇంకా ఏమన్నారంటే, హాస్పిటల్స్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగా లేనందువల్ల పి.హెచ్.సి.లు సరిగా లేవు, ఎక్కడో మద్రాసులో చాలా బాగుందని అన్నారు. కాని ఆంధ్ర ప్రదేశ్‌లో, చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం వచ్చిన తరువాత 1386 పి.హెచ్.సి.లలో 627 పి.హెచ్.సి.లకు కొత్త భవనాలను మీరందరూ ఓపెన్ చేసుకుంటున్నారు. ప్రతి మండలంలో 1, 2 హాస్పిటల్స్ వుంటున్నాయి. అలాగే ఇంకా 600 కొత్త భవనాలను నిర్మించవలసిన అవసరం వుంది. వాటి నిర్మాణానికి డి.ఎఫ్.ఐ.డి.పి.కి ఒక ప్రపోజల్ ప్రభుత్వం నుంచి చేస్తున్నాము.

అలాగే, ఇప్పుడున్న బిల్డింగ్స్‌లో ఎక్కడైనా థియేటర్స్ బాగోనట్లయితే, వాటి కోసం రు.5.7 కోట్ల నిధులను మంజూరు చేసాము. 775 హాస్పిటల్స్‌కు ఎక్కడైనా థియేటర్లు కాని, లేబర్ రూమ్స్ కాని కావాలంటే, వాటిని కూడా రెడీ చేసి పెడుతున్నాము. ఈ రోజున అన్ని పి.హెచ్.సి.లలో కూడా ఆపరేషన్ థియేటర్స్ వచ్చాయి. కొత్తగా కట్టిన 627 పి.హెచ్.సి.లలో ఆపరేషన్ థియేటర్స్‌ను ఏర్పాటు చేసాము. వాటికి కావలసిన అన్ని సౌకర్యాలను కల్పించాము. రాబోయే కాలంలో ఈ ఆపరేషన్లను ఎ.పి.వి.వి.పి. క్రింద, అన్ని సౌకర్యాలు వున్న హాస్పిటల్స్‌లో చేస్తున్నాము.

రాజయ్య గారు మాట్లాడుతూ, నకెరెకల్‌లో వున్న 30 బెడెడ్ హాస్పిటల్‌కు స్టాఫ్ లేరని చెప్పారు. దానికి స్టాఫ్‌ను రీ-డిప్లాయ్ చేసి ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది, అన్ని సౌకర్యాలనూ ఇస్తుంది. స్టాఫ్‌ను, డాక్టర్స్‌ను, పారా మెడికల్ స్టాఫ్‌ను ప్రతి చోటా, ఎక్కడా కొరత లేని విధంగా చేయడం కోసం రాబోయే కాలంలో కాంట్రాక్ట్ బేసిస్‌లో ఎపాయింట్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. ఇక మందుల కొరత అంటున్నారు. 1, 2, 3 క్వార్టర్లకు నిధులను ఇవ్వడం జరిగింది. మందుల కొరత ఎక్కడా లేదు. ఎక్కడైనా ప్రత్యేకంగా వున్నట్లయితే, నా దృష్టికి తీసుకువస్తే, తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీ కాగిత వెంకట్రావు (మల్లేశ్వరం) : అధ్యక్షా, ఇప్పటి వరకు డాక్టర్లను పి.హెచ్.సి.లలో కాని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో కాని ఎంత మందిని నియమించాము, ఇంకా ఎంతమందిని నియమించాల్సి వుంది? ఎక్స్-రే యూనిట్స్‌ను తీసుకొచ్చిన తరువాత 11 మాసాలు మన దగ్గర పెట్టిన తరువాత వాటిని రిటర్న్ చేయడం జరిగింది. అలా ఎందుకు రిటర్న్ చేసారు? దానికి గల కారణాలు ఏమిటి? ఎప్పటిలోగా ఎక్స్-రే యూనిట్స్‌ను ఇన్‌స్టాల్ చేస్తారు?

అదే విధంగా మచిలీపట్నంలో హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి వుంది. ఈ నాటికి అక్కడ 7,8 మంది డాక్టర్స్ లేరు, బెడ్స్ లేవు, ఫర్నిచర్ లేదు. అది పెద్ద హాస్పిటల్. ఈ మధ్య రు.9.5 కోట్ల వరల్డ్ బ్యాంక్ ఎయిడ్‌తో కన్‌స్ట్రక్ట్ చేసి, ప్రారంభోత్సవం చేయడం జరిగింది. దానికి కావలసిన ఫెసిలిటీస్ అన్నీ ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు? ఫోర్త్ క్లాస్ స్టాఫ్ తక్కువగా వున్నారు. అలాగే, మిగిలిన స్టాఫ్‌ను కూడా రిక్రూట్ చేసుకోవలసిన పరిస్థితి వుంది. ఆ స్టాఫ్‌ను ఎప్పటిలోగా భర్తీ చేసే ఆలోచన చేస్తారు?

నా నియోజక వర్గమైన మల్లేశ్వరంలోని, పెడన మండలంలో పి.హెచ్.సి. ఏర్పాటుకు కావలసిన సైట్ ఇచ్చాము, అగ్రిమెంట్ కూడా అయిపోయింది. పి.హెచ్.సి. బిల్డింగ్ కన్‌స్ట్రక్ట్ చేయడానికి కావలసిన ఫండ్స్ ఇస్తామని అన్నారు, ఇప్పటిదాకా ఇవ్వలేదు. దానికి ఫండ్స్ ఇవ్వమని కోరుతున్నాను. 85 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ వున్నాయి. డాక్టర్లు హెడ్‌క్వార్టర్స్‌లో వుండే విధంగా, వారికి కావలసిన క్వార్టర్స్‌ను కట్టించి, వారు అక్కడే వుండే విధంగా చూడవలసిన అవసరం వుంది. ఎందుకంటే, ప్రతి ఒక్కరికీ కూడా వైద్యం అందుబాటులో వుండాలనేది ఈ ప్రభుత్వ విధానం కాబట్టి, తప్పనిసరిగా ఎప్పుడు వెళ్లినా వారికి వైద్యం అందుబాటులో వుండడానికి హెడ్‌క్వార్టర్స్‌లో డాక్టర్స్ వుండే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.20

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా , మంత్రిగారు మాట్లాడుతూ, 82 కమ్యూనిటి హెల్త్ సెంటర్స్‌కి , కొన్ని న్యూ హాస్పిటల్స్‌కి ఇతరవాటికి ఫండ్స్ తగినంత ఉన్నాయని అన్నారు. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఏ విధంగా ఉందని అంటే, ఆపరేషన్ సక్సెస్, పేషంట్ డైడ్ అనే పద్ధతిలో ఉంది. ఈ మధ్య కాలంలో, నిజామాబాద్ జిల్లాలో పి.హెచ్.సిని కట్టారు. ఈ విషయమై భాస్కరరెడ్డిగారికి ఒక లెటర్ పంపించాము. ఒక నెల రోజులు అయ్యింది. అక్కడ రెండు కోట్ల రూపాయలతో కట్టడం జరిగింది. టోటల్ ఫండ్స్ అంతా మిస్‌యూజ్ అయినాయి. నాకు తెలిసిన సమాచారాన్ని మంత్రిగారి దృష్టికి లెటర్ ద్వారా పంపించడం జరిగింది. అది వారి దృష్టికి వెళ్లిందో లేదో తెలియదు. డిపార్ట్‌మెంట్‌వారు ఇచ్చిన ఎక్‌నాలెడ్జ్‌మెంట్ ఉంది. కోట్లాది రూపాయలు ఈ విధంగా అవుతూ ఉంది. కరప్షన్ గురించి మాట్లాడుతూ ఉన్నాము. ఈ నాడు మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో కరప్షన్ ఉంది. నేను మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. ఎక్కడయితే మనిషి ఆరోగ్యం కాపాడతారో ఆ డిపార్ట్‌మెంట్‌లోనే ఈ విధంగా ఉంటే ఇక మీరే ఆలోచించండి. మంత్రిగారు మాకు ఇచ్చిన స్టేట్‌మెంటే మళ్లీ చెప్పారు. అది మాకు అవసరం లేదు. ఎక్కడయితే ఈనాడు పి.హెచ్.సిలలో వారు ప్రొవైడ్ చేయవలసిన ఎక్స్‌రే యూనిట్స్, అదే విధంగా 24 గంటల డాక్టర్ సర్వీసెస్, హాస్పిటల్స్ మెయిన్‌టెనెన్స్ విషయం మొదలయిన వాటి విషయంలో శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది.

ఉస్మానియా ఆసుపత్రిలో సి.టి స్కాన్ లేదు. అప్పుడు మంత్రిగా ఉన్న జనార్ధనరెడ్డిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వారు మాతోపాటు అక్కడికి వచ్చి చూడడం జరిగింది. మా ఉద్దేశ్యం ఏమిటంటే, ఇంత పెద్ద ఆసుపత్రిలో సి.టి స్కాన్ లేకపోతే ఎలా? మంత్రిగారు మాట్లాడుతూ, కోట్లాది రూపాయలతో పి.హెచ్.సి సెంటర్స్‌లో అన్నీ ప్రొవైడ్ చేస్తామన్నారు. అది ఎంత వరకు కరెక్టో నాకు తెలియదు. ముఖ్యంగా ఈ డిపార్ట్‌మెంట్‌లో కరప్షన్ పెద్ద ఎత్తున జరుగుతోంది. మెడిసిన్స్ కొనుగోలు విషయంలో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్నాయి. పి.హెచ్.సిలలో ఎక్స్‌రే మిషన్స్ కొనుగోలు విషయంలోనూ అవకతవకలు జరుగుతూ ఉన్నాయి. ఉస్మానియా ఆసుపత్రిలో సి.టి స్కాన్ లేదు. ఈ డిపార్ట్‌మెంట్‌లో జరిగే కరప్షన్‌ని ఎరాడికేట్ చేయడానికిగాను ఏమి చర్యలు గైకొంటున్నారు.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి (పెద్దపల్లి) : అధ్యక్షా,మంత్రిగారు అనేక విషయాలు చెప్పారు. పేదలకు అనారోగ్యమయితే వారిని ఏ విధంగా ప్రభుత్వ ఆసుపత్రులద్వారా ఆదుకుంటున్నారనేది మంత్రిగారు రిపోర్ట్ ద్వారా చెప్పింది సరయినది కాదు. కరీంనగర్

జిల్లా కేంద్రంలో రు.8 కోట్లతో పెద్ద ఆసుపత్రి భవనాన్ని నిర్మించారు. కాని అందులో ఎటువంటి పరికరాలు లేవు. కనీసం ఎక్స్‌రే ప్లాంట్‌కూడా పని చేయని పరిస్థితిలో ఉంది. డాక్టర్స్ లేరు. ఆక్సిడెంట్‌లో ఏదయినా ప్రమాదం జరిగితే ఆ మనిషికి అక్కడ వైద్యం చెసే పరిస్థితి లేదు. ఈ మధ్య కాలంలో అక్కడొక పెద్ద ఆక్సిడెంట్ జరిగింది. ఆక్సిడెంట్‌పాలైన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళితే, ఎక్స్‌రే తీయడానికిగాను కన్సల్టెంట్ డాక్టర్ లేకపోవడం, ఈ విధంగా పోస్టులుఖాళీగా ఉండడం జరుగుతోంది. ఈ సంధర్భంగా నేను కొన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచాను.

నా నియోజకవర్గంలోని శ్రీరాంపురం మండలంలో 30 పడకల ఆసుపత్రి ఉంది. దానికి ప్రభుత్వపరంగా 5గురుడాక్టర్లు ఉండాలి. కానీ ఒకే డాక్టర్ పోస్ట్ ఉంది. 45 మంది సిబ్బంది ఉన్నారు. డాక్టర్స్ లేకుండా సిబ్బంది వేతనాలకు లక్షల రూపాయలు అవుతోంది. ఒక్క డాక్టరే ఉన్నారు. వారు కూడా వారానికి ఒకసారి వస్తారు. ఈ విధంగా ఉంటె ఇక పేదలకు వైద్యం ఏ విధంగా జరుగుతుంది. ఏ విధంగా అయినా వైద్యం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అంటూ ఉంటారు. కాని ఇదేమిటి? ఈ మధ్యకాలంలో ఒక చిన్నపిల్లవాడికి గుండెకి సంబంధించి సమస్య వచ్చినప్పుడు నిమ్స్ ఆసుపత్రి ముందు 5 రోజులు ఉండవలసి వచ్చింది. ప్రధాన మంత్రి ఫండ్ నుండి రు.20,000 లు, ముఖ్యమంత్రి నుండి రు.25,000లు, తల్లిదండ్రులు తమ భూమిని అమ్మి రు.20,000 లు, మొత్తం ఈ విధంగా రు.84,000/-లు పోగు చేస్తే, రు. 24,000/-లు లేదని నిమ్స్ ఆసుపత్రి ముందు 5 రోజులు వారిని ఉంచడం జరిగింది. ఈ విధంగా అయితే పేదలకు ఏ విధంగా వైద్యం జరుగుతుందనేది ఆలోచంచవలసిన అవసరం ఉంది.

నగరంలోని నీలోఫర్ విషయంలో చూసినట్లయితే, అది కూడా చాలా ఇబ్బందికరంగా ఉంది. అక్కడ స్కానింగ్ మిషన్ లేదు. అక్కడికి వెళ్లి చూసినట్లయితే, అది మరొక యమలోకం . ప్రభుత్వం ఇద్దరు పిల్లలు చాలని చెబుతోంది. అక్కడ పిల్లలకు సరయిన వైద్య సహాయం లేక వారు చనిపోతూ ఉంటే, తల్లిదండ్రుల పరిస్థితి ఒక్కసారి ఆలోచించాలి. వైద్యం చేసే ప్రక్రియ గురించి కూడా ఒక్కసారి ఆలోచించాలి. సుల్తానాబాద్ ఆసుపత్రిలో ఎక్స్‌రే మిషన్ లేదు. అయితె ఎక్స్‌రే టెక్నీషియన్ ఉన్నారు. సూపర్‌విజన్ సక్రమంగా లేదు. అటువంటివన్నీ జరుగుతున్నాయి. మంత్రిగారు దయచేసి ఈ విషయాలన్నీ పరిశీలించాలని తమద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ బి. గోవర్ధన్ (ఆర్మూరు) : అధ్యక్షా, ఆర్మూరు నియోజకవర్గంలో సమస్య తీవ్రంగా ఉంది. తమరి ద్వారా మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్‌గారిని కోరేదేమంటే, చాలా సంవత్సరాల నుండి ఆర్మూరు హెడ్ క్వార్టర్స్‌లో 30 పడకల ఆసుపత్రి ఉంది దానిని 100 పడకల ఆసుపత్రి చేయాలని అన్నాము. రెండవది భీమ్‌గల్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న 10 పడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా చేయాలనే ప్రపోజల్ ఉంది. ఈ నియోజక వర్గం నుండి రెండు నేషనల్ హైవేస్ పోతున్నాయి. ఎన్.హెచ్.7, ఎన్.హెచ్. 16. ఇక్కడ ఆక్సిడెంట్స్ ఎక్కువగా జరుగుతూ ఉన్నాయి. ఆక్సిడెంట్‌కి లోనైన పేషెంట్స్‌ని నిజామాబాద్‌కి తీసుకురావాలి. ఎందుకంటే ఇక్కడ ఏ మాత్రమూ వైద్యం అందుబాటులో లేదు. ఈ రెండు ఆసుపత్రులకు అప్‌గ్రేడ్ విషయంలో ల్యాండ్ కూడా ప్రొవైడ్ చేయడం జరిగింది. కాబట్టి 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలనీ, ఎన్ని రోజులలో చేస్తారో కూడా చెప్పాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడుః అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో పేదవారికి సరయిన వైద్య సదుపాయం అందించడానికి మన ప్రభుత్వం చాలా చర్యలు తీసుకుంటోంది. కొత్తగా భవనాలు కట్టడంలోనూ, కొత్తగా పి.హెచ్.సిలు మంజూరు చేయడంలోనూ, డాక్టర్లనుభర్తీ చేయడంలోనూ అన్ని విషయాల్లో మనందరం ముఖ్యమంత్రిగారిని అభినందించవలసి ఉంది. అయితే వీటన్నింటిలోనూ సమగ్రంగా పనులు జరిగేటట్లు చేయడం, సరయిన పద్ధతిలో ప్రజానీకానికి వైద్యాన్ని అందేటట్లు చేయడం ప్రభుత్వ బాధ్యత. ఈనాడు కొత్త ఆపరేషన్ థియేటర్ల గురించి మాట్లాడుతున్నాము. తమ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి

తీసుకువచ్చేది ఏమిటంటే, ఈనాడు ఉన్న ఆపరేషన్ థియేటర్లు సక్రమంగా పని చేయకపోవడంవల్ల చాలా ఇబ్బందులకు ప్రజలుగురవుతున్నారు. కాబట్టి అవి సక్రమంగా పని చేసేటట్లు చేయవలసిన కార్యక్రమం ప్రభుత్వానిదే.

ఉ.11.30

గత రెండు సంవత్సరాల క్రితం రాష్ట్రములోని కొన్ని పి.హెచ్.సి. లను 30 పడకల ఆసుపత్రిగా మంజూరు చేశారు. దానికవసరమైన విధంగా పరికరాలుగానీ, డాక్టర్స్‌ని కానీ, సిబ్బందిని కానీ మంజూరు చేయలేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీటికి అవసరమైన విధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని, డాక్టర్స్‌ని, సిబ్బందిని మంజూరు చేయాలని కోరుతున్నాము.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు) :- అధ్యక్షా, పేద ప్రజలకు ఉచిత వైద్యం అనేది నేడు అధికార యంత్రాంగ నిర్వాకములో ఒక ప్రహసనంగా మారిపోయింది. దీనికి ఉదాహరణగా జి.ఓ. నెం. 373 ద్వారా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ఆశుపత్రుల నియంత్రణ, బాధ్యతలను వైద్య సలహా సంఘాలకు అప్పగించి ఈ ప్రభుత్వం తప్పుకొందని తెలియజేస్తున్నాను. నిధులను ఆ సంఘాలే సమకూర్చుకొని నిర్వహించుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక ఉచిత వైద్యమనేది ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కడ నిర్వహిస్తున్నారో చెప్పండి. 1997 జూలైలో 283 నెంబరుతో ఒక జి.ఓ. జారీ చేసింది. దీని వల్ల రాష్ట్రములో ఉన్న 10 శాతం ఆరోగ్య కేంద్రాలను ప్రయివేటు సంస్థలకు అప్పగించాలని టెండర్లు పిలవడం జరిగింది. దీనిని కొంతమంది ఉద్యోగస్థులు, ప్రజలు వ్యతిరేకించగా జి.ఓ.ని టెంపరరీగా నిలిపేశారు. ఆ సంబంధిత జి.ఓ.ని రద్దు చేయాలని నేను మీ ద్వారా కోరుతున్నాను. ప్రయివేటు సంస్థల వల్ల ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులు గా కాక కార్పోరేటు ఆసుపత్రులుగా మారే పరిస్థితి ఏర్పడుతోంది. దీనిని నివారించాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను. పి.హెచ్.సి. స్టాఫ్‌కి క్వార్టర్లు లేక పోవడం వల్ల వారు పి.హెచ్.సి. లలో ఉండడం లేదని తెలియజేస్తున్నాను.

డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి :- అధ్యక్షా, గతంలో ఉన్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మా జిల్లాకి సంబంధించిన వారైనా నా నియోజక వర్గానికి అన్యాయం చేశారు. అన్ని తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో కమ్యునిటి ఆసుపత్రులు ఉన్నాయి. నా నియోజకవర్గంలో లేవు. ఫేజ్డ్ మ్యానర్‌లో ఒక్కో గది కూలిపోతోంది. ప్రస్తుతం ఒక్క గది మాత్రమే ఉంది. అదే అవుట్ పేషంట్స్‌కి, ఆపరేషన్‌కి ఉపయోగిస్తున్నారు. జిల్లా మంత్రిగారు గతములో రూ. 350 కోట్లు వరల్డ్ బ్యాంక్ నుండి తీసుకువచ్చి బ్రహ్మాండముగా చేశామని చెప్పారు. నా తాలుకా చూస్తే అక్కడ డెవలప్‌మెంట్ అయ్యిందో లేదో మీకు అర్ధమౌతుంది. ఆ మంత్రి గారు చేసిన తప్పుని ఈ మంత్రి గారు సరిచేసుకోవాలి. మంత్రిగారు తక్షణమే స్పందించి ఎన్ని కోట్ల రూపాయలు విడుదల చేస్తారు? శంకుస్థాపన రాయి వేయడానికి గాను స్పెసిఫిక్‌గా తేదీని మెన్షన్ చేస్తే బాగుంటుంది. బ్రహ్మాండముగా పి.హెచ్.సిలు కట్టారు. ఇంకా 10 శాతం పనులు మిగిలిపోయాయి. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారు సంబంధిత డాక్టర్లకు హ్యాండోవర్ చేస్తామని లెటర్ పంపించారు. కానీ అక్కడ ఇంకా శ్యానిటేషన్, వాటర్ సప్లయ్, కాంపౌండ్ వాల్ తదితర పనులు కాలేదు. అవి పూర్తి కాకుండా చేస్తే ఎట్లా ఆసుపత్రిని నడుపుతారు. ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్ చేసి ఇవ్వాలి. రూ. 350 కోట్లకి గాను వడ్డీ కట్టాల్సి వస్తోందన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలి. ఉస్మానియా యూనివర్శిటీ సమీపములో ఒక వడ్డెర బస్తీ ఉంది. అక్కడ రూ.23 లక్షలతో 10 పడకల ఒక అర్బన్ హెల్త్ సెంటర్ని ప్రారంభించాలని నిర్ణయించారు. ఆ సైట్‌ని ఎస్టేట్ ఆఫీసరు హ్యాండోవర్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నాడు. ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఒక పెద్ద గ్రామమైన క్యాతూరులో ఈమధ్య ఒక పి.హెచ్.సి.ని ఏర్పాటు చేయడానికి సెలక్ట్ చేశారు. దీనికి సబంధించి జి.ఓ.ని జారీ చేసి ఎప్పటిలోపు శంకుస్థాపన చేస్తారు.

శ్రీ ఎన్. ఆంజనేయులు (ఎల్లరెడ్డి) :- అధ్యక్షా, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు మా జిల్లా డి.డి.ఆర్.సి ఛైర్మన్‌గా ఉండడం సంతోషదాయకం. ఎల్లారెడ్డి మండలంలో 30 పడకల కమ్యునిటీ హెల్త్ సెంటర్ ఉంది అక్కడ ఏడుగురు వైద్య

అధికారుల అవసరం ఉంది. కానీ అక్కడ కేవలం ఒక్క మహిళా వైద్యాధికారిణే ఉండడం వల్ల ప్రజలకు చాలా కష్టమౌతోంది. అక్కడ సివిల్ సర్జన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఎప్పటిలోపు భర్తీ చేస్తారు. దాదాపు మూడు వందల మంది రోజు ఔట్ పేష ంట్స్ మరియు 60 మంది ఇన్‌పేషంట్స్ ఉంటున్నారు. కాబట్టి, మిగతా వైద్యాధికారులను ఎప్పటిలోపు నియమిస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

డా. ఎస్. అరుణ :- అధ్యక్షా, మెడికల్ అండ్ హెల్త్ శాఖకి సంబంధించి అందరికీ కష్టాలు ఉంటాయి. అందరికి ఇండివిడ్యువల్‌గా ఆన్సర్ చేయడం కష్టం. మా పాలసీ ప్రకారముగా చేశాము. ఇండివిడ్యువల్‌గా ప్రాబ్లమ్ ఉంటే వాటిని సరిచేయడానికి మా శాఖ ద్వారా కృషి చేస్తాము.

(అంతరాయం )

అధ్యక్షా, వారు గాంధీ ఆసుపత్రి ని తరలించే విషయం అడిగారు. అది ఇబ్బంది కరం.678 మంది డాక్టర్లను అప్పాయింట్ చేయగా అందు 388 మంది డాక్టర్లు మాత్రమే జాయిన్ అయ్యారు. మారుమూల గ్రామాలకు డాక్టర్లు వెళ్లడం ఇబ్బందిపడుతున్న దృష్ట్యా రాబోయే కాలములో జిల్లాల వారీగా కాంట్రాక్ట్ బేసిస్‌లో ఒక కమిటీ డిస్ట్రిక్ట్ ఎలక్టీవ్ మరియు డి.ఎమ్.హెచ్.ఓ. లు కమిటీగా ఫామ్మై వారందరూ ఎప్పటికప్పుడు ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం స్టాండ్ తీసుకోబోతోంది. ఎంతోమంది ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మెటీరియల్స్ ఇవ్వలేదని అన్నారు.

ఉ.11.40

అలాగే మరి కొన్ని హాస్పటల్స్‌లో అవి అన్నీ కూడా ప్రొక్యూర్ చేస్తున్నారు. 80 శాతం వరకు ఈ రోజు హాస్పటల్స్‌లో అవసరమైన మెషినరీ అంతా యిస్తున్నాము. కొన్ని చోట్ల స్పెషల్ పోస్టులు ఖాళీగా వున్న మాట నిజమే. అవి డి.పి.సి.లు పెట్టి చాలావరకు ఫిలప్ చేశాము.

నాగేందర్ గారు అడ్వయిజరీ కమిటీల గూర్చి అడిగారు. అవి చాలా సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. అక్కడ వారు కూడా జాగ్రత్తలు తీసుకున్నట్లయితే హాస్పటల్స్ చాలా బాగుంటాయి. ఉదాహరణకు, అడ్వయిజరీ కమిటీ, డెవలప్‌మెంట్ కమిటీలు ‘కాకినాడ లో చాలా బాగా , సమర్థవంతంగా పనిచేయడం జరిగింది. అందువల్ల అక్కడ హాస్పటల్‌లోకి కావలసిన ఎ.సి. మెషీన్స్ , ఎక్సరే మెషీన్స్, సి.టి. స్కానింగ్ మెషీన్స్ వున్నాయి. వాటిని వారు ముందుగానే సప్లై చేసుకున్నందున చాలా సమర్థవంతంగా పనిచేస్తున్నాయి.

అచ్చన్నాయుడు గారు, వివేకానంద గారు, రవీందర్‌రెడ్డి గారు కొన్ని ప్రశ్నలు అడిగారు. వారడిగిన ప్రశ్నలన్నిటికి కూడా, వారికి కావలసిన సదుపాయాలు చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ముందుకు వస్తున్నది. యాక్చ్యువల్‌గా ఇంకా 600 హాస్పటల్స్‌కు కొత్త భవనాలు కట్టడానికి గాను ప్రభుత్వం నిధులు సమకూర్చవలసి వుంది. ఈ లోపు ఆపరేషన్ థియేటర్స్‌గానీ, లేబర్ రూమ్స్ గానీ, పి.హెచ్.సి.లలో లేనట్లయితే వెంటనే వాటిని చేయడం కోసం రూ.5.76 కోట్లు పెట్టడం జరిగింది. అలాగే

పి.హెచ్.సి.లకు ఎలక్ట్రిసిటీ, వాటర్ ప్రాబ్లమ్ వుంటే, ప్రతి పి.హెచ్.సి.కి రూ. 25 వేలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరు చేయడానికి రూ.1.76 కోట్లు నిధులు వున్నాయి. ఈ బిల్డింగ్స్ అన్నింటికీ రాబోయే కాలంలో ఫేజ్ వైజ్‌గా 600 భవనాలకు ప్రపోజల్స్ తయారు చేస్తున్నాము. వాటన్నింటికి కూడా డి.ఎఫ్.ఐ.డి. నుంచి , గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి , రెండవ ఫైనాన్స్ కమిషన్ నుంచి గవర్నమెంటుకు వెళ్లడానికి అన్ని ప్రపోజల్స్ తయారుచేసి, రాబోయే కాలంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నూటికి నూరు శాతం డెవలప్ చేయడానికి ముందుకు ప్రభుత్వం వెడుతున్నది.

CHAIRMAN: The second subject posted under rule 304 is postponed. The House is adjourned for "Tea Break".

(Then the House adjourned at 11.42 A.M., for Tea Break)

...

(సభ తిరిగి 11 గం .59 ని.లకు సమావేశమైనది.
డా. ఎం .వి.కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## 2001 -2002 సం. నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక
## సాధారణ చర్చ - మొదటి రోజు

చైర్మన్: జనరల్ డిస్కషన్ ఆన్ బడ్జెట్

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఈ బడ్జెట్‌పై చర్చ ప్రారంభం అయ్యే ముందు మాకు సప్లయి చేసిన 2 బడ్జెట్ స్పీచ్‌స్‌లో ఇంగ్లీషులో ఒకటి ఉన్నది, తెలుగులో ఒకటి ఉన్నది. Between English and Telugu there is a lot of difference. ఉదాహరణకు రెండు, మూడు మాత్రం చెబుతాను. పేరా 12 తీసుకొన్నట్లైయితే కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే రాబడులు కనుకు చూసినట్లైయితే తెలుగు బడ్జెట్ బుక్‌లో 4.75 శాతం అని వచ్చింది. ఇంగ్లీష్ బడ్జెట్ బుక్‌లో 4.82 శాతం అని వచ్చింది.

చైర్మన్: ఏ పేజీ

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, పేరా 12, పేజీ 6 అండీ, పేరాస్ బెటర్ అండీ . తెలుగు బ డ్జెట్ బుక్‌లో 4.75 శాతం అని చెప్పి ఉన్నది. ఇంగ్లీష్ బడ్జెట్ బుక్‌లో 4.82 శాతం అని చెప్పి వచ్చింది. అదే పేరాలో ఇంగ్లీష్‌లో ఉన్నటువంటి లాస్ట్ సెంటెన్సు తెలుగులో వచ్చేటప్పటికి గయిబ్ అయిపోయింది.

మ.12.00

అదేవిధంగా పేజి నంబరు 7, పేరా 14 (తెలుగు) 5 వ లైన్‌లో "ప్రభుత్వ టాక్సేతర రెవెన్యూ రూ. ............" అని ఉంది. ఆవిధంగా చుక్కలు పెడితే మేము ఏమని చదువుకోవాలి? దాని క్రింద రెండవ లైన్‌లో "కేంద్ర పన్నులవాటా రూ.4416 కోట్లు" అని తెలుగులో ప్రచురించిన పుస్తకంలో ఉండగా ఇంగ్లీష్‌లో ప్రచురించిన పుస్తకంలో రూ.4417 కోట్లు అని ఉంది. అదే పేరాలో చివరలో ఇంగ్లీష్ బుక్‌లో ఉన్న సెంటెన్స్ తెలుగు బుక్‌లో లేదు. ఇంగ్లీష్‌లో " plan outlay of Rs. 8.991 crores. This includes, among othere schemes, capital expenditure of Rs.3,802 crores and a cash subsidy of Rs.1626 crore for the power sector restructuring." తెలుగులో ఆ రూ.8,991 కోట్లు అసలు కన్పించటంలేదు. తెలుగులో పేరా 13లో 21వ లైన్‌లో "7.82 శాతం తగ్గాయి" అని ఉండగా ఇంగ్లీష్‌లో "7.82 పెరిగినట్లు" ఉంది. ఇంగ్లీష్ పుస్తకంలో పెరిగినట్లు, తెలుగు పుస్తకంలో తగ్గినట్లు ఉంది. అధ్యక్షా, పేరా 19లో ఇంగ్లీష్‌లో ఉన్న చివరి సెంటెన్స్ తెలుగులో లేదు. " we are also deliberating for a long-term policy framework with an appropriate mitigation strategy to meet major calamities like the Orissa cyclone and Gujarat earthquake." You can rectify this mistake, no problem. 34వ పేజిలో గృహనిర్మాణంకు సంబంధించిన 107వ పేరాలో "గృహ నిర్మాణ పథకాన్ని మరింత విస్తృతపరుస్తూ ప్రధానమంత్రి గ్రామోదయ యోజన (పి.ఎం.ఆర్.వై.) పేరుమార్చి కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది" అని ఉంది. పేర్లు మారుస్తారని చాలా సంవత్సరాలనుండి మేము చెబుతూనే ఉన్నాము. ఈ విషయాన్ని తెలుగులో ఒప్పుకున్నారు, ఇంగ్లీష్‌లో ఒప్పుకోలేదు. ఇంగ్లీష్‌లో " a new programme called Prime Minister Gramodaya Yojana (PMGY) has also been proposed for implementation. పేరా 40లో ఇంగ్లీష్‌లో ఉన్నటువంటిది తెలుగులో మిస్ అయినది. పేరా 69లో ఫిగర్ ఛేంజ్ అయినది. తెలుగులో పేరా 73లో 2వ లైన్‌లో ప్రభుత్వరంగసంస్థలు "రూ.1894 కోట్ల మేర నష్టాలతో నడుస్తున్నాయి" అని ఉండగా ఇంగ్లీష్‌లో ఈ రూ.1896 కోట్లు అనే పదమే లేదు. 5 వ లైన్‌లో "రూ. 250 కోట్ల మేర నష్టాలు పేరుకుపోయాయి" అని ఉండగా ఇంగ్లీష్‌లో రూ.250 కోట్లు అనే పదమే లేదు. ఇదే రకంగా పేరా 80, పేరా 103, పేరా 110లో కొన్ని తప్పులు ఉన్నాయి. ఇంగ్లీష్‌లో పేరా 110లో రూ.1841 కోట్లు అని ఉండగా తెలుగులో అది రూ.1844 కోట్లు అని వ్రాశారు. అదేవిధంగా 114వ పేరాలో కూడా కొన్ని తప్పులు ఉన్నాయి. వీటిని తప్పులు అని నేను అనను. అయినా ఫైనాన్స్ మినిష్టర్‌గారు ఇక్కడే ఉన్నారు. ఏది కరెక్ట్, దేనిని మేము తీసుకుని మాట్లాడాలో చెప్పాలి. అందుకనే డెలిబరేట్‌గా చేశారనే అభిప్రాయంతో మేము ఉదయం ఈ విషయమై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. స్పీకర్‌గారు ఆలోచిస్తామని చెప్పారు. ఇప్పుడు డిస్కస్ చేయాలంటే తెలుగులో ఉన్నది తీసుకోవాలో, ఇంగ్లీష్‌లో ఉన్నది తీసుకోవాలో అర్థంకావటంలేదు. ముందు దీనిని క్లియర్‌చేస్తే తరువాత డిస్కషన్ ప్రారంభించవచ్చు. I want a ruling from the Chair.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఒకటి, రెండు చోట్ల ఫిగర్స్ మిస్ అయినట్లు.............

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: నేను ఇప్పుడు 15 చోట్ల కరక్షన్స్ చెప్పాను.

శ్రీ వై. రామకృష్ణుడు: 15 ప్లేసెస్‌లో కరక్షన్స్ కావాలని ఇంద్రసేనారెడ్డిగారు చెప్పారు. ఆ 15 ప్లేసెస్ మేము కూడా వెరిఫై చేసుకుంటాము. 15 ప్లేసెస్ అన్నింటిలో తప్పులు ఉన్నాయని ఇంద్రసేనారెడ్డిగారు అన్నది కరెక్ట్ కాదు. పేరాగ్రాఫ్ 13 చూస్తే this became do not mean that it has risen or come down. That is one clarification. This is only for example. మీరు చదివిన దాని ప్రకారం, మీరు అండర్‌స్టాండ్ చేసుకున్నదాని ప్రకారం మీరు మాట్లాడితే రిప్లైలో నేను క్లారిఫై

చేస్తాను. పేరాగ్రాఫ్ 13లో '"this became" అని మాత్రమే చెప్పటం జరిగింది. Whatever you discuss on the Floor of the House, I will give suitable reply to your Debate also. మిగిలిన 15 ప్లేసెస్ డీటెయిల్డ్‌గా స్టడీ చేస్తాము. If there is any mistake or if there is any translation mistake, then we rectify the mistake.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: న్యూమరికల్ ఫిగర్స్ ఇంగ్లీష్‌లో ఒకరకంగా, తెలుగులో ఒకరకంగా ఉండవు కదా?

శ్రీ వై. రామకృష్ణుడు: అదేవిధంగా పేరా 19 గురించి చెప్పారు. ఒరిస్సా సైక్లోన్, గుజరాత్ భూకంపముకు సంబంధించి ప్రస్తావన తెలుగులో లేదని చెప్పారు. అది తెలుగులో 20వ పేరాలో వచ్చింది. పేరాగ్రాఫ్ నంబర్‌లో తేడా వచ్చింది.

మ.12.10

అందుచేత గౌరవ సభ్యులు పాయింట్ ఔట్ చేసినవన్నీ నోట్ చేసుకోవడం జరిగింది. వాటినన్నింటిని కరెక్ట్ చేయడం జరుగుతుంది అధ్యక్షా.

శ్రీ **ఎన్.ఇంద్రసేనా రెడ్డి:** అధ్యక్షా, ట్రాన్స్‌లేషన్ మిస్టేక్స్ అయితే నేను ఒప్పుకుంటాను. న్యూమరికల్ మిస్టేక్స్ సంగతేమిటి?ఫిగర్ డిస్క్రిపెన్సీస్ ఉన్నాయి. ఇంగ్లీష్ వర్షన్‌లో ఉన్న ఫిగర్స్‌కు తెలుగులో ఉన్న ఫిగర్స్‌లో కూడా తేడాలున్నాయి. కొన్ని తెలుగు వర్షన్‌లో ఉన్నవి ఇంగ్లీష్ వర్షన్‌లో లేవు. అట్లాగే ఇంగ్లీష్ వర్షన్‌లో ఉన్నవి తెలుగు వర్షన్‌లో లేవు. కొన్ని అసలు లేనే లేవు.మరి మేము ఇప్పుడు ఏ వర్షన్ మీద మాట్లాడాలి.

శ్రీ **వై. రామకృష్ణుడు:** అధ్యక్షా, గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి ఒకటి, రెండు పొరపాట్లు జరిగిన మాట వాస్తవమే.

శ్రీ **ఎన్.ఇంద్రసేనా రెడ్డి:** అధ్యక్షా, కనీసం ఇప్పుడయినా మేము చెప్పిన తప్పులను రెక్టిఫై చేయమని కోరుతున్నాను. అట్లా చేస్తే రేపటి నుండయినా సభ్యులు మాట్లాడడానికి వీలుగా ఉంటుంది. అధ్యక్షా, మరి మేము ఏ వర్షన్ పై మాట్లాడమంటారో చెప్పండి.

**చైర్మన్:** మంత్రిగారు ఇంగ్లీషులోనే బడ్జెట్ చదివారు కాబట్టి మీరు కూడా ఇంగ్లీషు వర్షన్ మీదనే మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య: ఏమిటి సార్ ఇది ఒకదానికి ఇంకొక దానికి పొంతన లేదు.

డా.ఎం .వి.మైసూరా రెడ్డి: సభనే మిస్ లీడ్ చేస్తే ఎలా సార్?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: మేము గవర్నమెంటు నుండి ఆశించేది ఏమంటే కనీసం సభ అయిపోయే లోపల మిస్టేక్స్ ఏమున్నాయో వాటిని కరెక్ట్ చేస్తే కనీసం రేపు మాట్లాడే వారికి వీలుగా ఉంటుంది.

డా. ఎం .వి.మైసూరా రెడ్డి: ఇ. గవర్నెన్స్ గురించి ప్రభుత్వం ఎప్పుడూ మాట్లాడుతుంటుంది. తప్పులతో కూడిన ఫిగర్స్‌ను సభలో పెట్టిన మంత్రి గారిని మందలించాలి.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డిః అధ్యక్షా, మొన్న మేము రూల్ 148 క్రింద నోటీసు ఇవ్వడం జరిగింది. We have given a privilege notice under rule 148 which relates to the fact that the Annual Economic Survey is a confidential document. Iti is a matter of privilege it leads to Budget being selectively leaked. We are awaiting your ruling.

CHAIRMAN: The Hon'ble Speaker will give a ruling. Now, I request the Leader of the Opposition to initiate the debate on the Budget.

DR.Y.S. RAJASHEKARA REDDY: Chairman Sir, I rise befor you to discuss the Budget for the year 2001-2002 and Economic Survey for the year 2000-2001 which has been presented to this august House on 20th. అధ్యక్షా, ఇంతకుముందు గౌరవసభ్యులు చెప్పారు. In a casual way, the Budget has been prepared. పూర్తిగా తప్పుల తడకగా ఈ బడ్జెట్ వుండడం చాలా దురదృష్టకరం . ఎటువంటి లెగసీ ఈ రాష్ట్రానికి వుంది? ఇంతకుముందున్న ప్రభుత్వాలు ఎన్నో రకాలుగా ఆలోచనలు చేసి బడ్జెట్లు ప్రజెంట్ చేశాయి, ఏవిధంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాయనే విషయాన్ని మనం తప్పనిసరిగా పరిశీలన చేయవలసిన అవసరం వుంది. స్టేట్ ఫైనాన్సెస్ గురించి ఒక అఫీషియల్ రిపోర్టులో during the first 23 years between 1956 – 57 and 1982-83, there were revenue surpluses in as many as 21 years and deficits only in six years. In fact, the later part of this period between 1971-72 and 1982-83. The period between 1974-75 and 1982-83 could in fact be termed as the Golden era in the fiscal management. During this period the revenue surpluses not only covered the entire repayment of public debt but also financed part of the Capital Outlay. The only exception of the year was 1981-82. Even in that year the revenue surplus financed upto 80 per cent of the repayment of the public debt. The era of large deficits started from 1983-84.

There is absolutely no direction and I can definitely say that this Budget is not development oriented one. ఈ రోజు ఈ బడ్జెట్ గురించి మాట్లాడవలసి వస్తే పోస్ట్ ఇండిపెన్స్ ఎరాలో గానీ, ఆంధ్రప్రదేశ్ ఫార్మ్ అయిన తరువాత గానీ లేకపోతే అంతకుముందున్న కాలంలో గాని ఇంత పనికి మాలిన బడ్జెట్ ఏ ఒక్క రోజున కూడా ప్రెజంట్ కాబడలేదని, ఈ బడ్జెట్‌కు ఒక డైరెక్షన్ లేదని రాష్ట్రాన్ని ఏవిధంగానూఅభివృద్ధి పథంలోకి తీసుకుపోలేని బడ్జెట్ అని ఖచ్చితంగా చెప్పవచ్చు. పోయిన సంవత్సరానికి వస్తే మొదటి ఆరు మాసాల కాలానికి, పోయిన సంవత్సరం అంటే కరెంట్ ఇయర్ అన్నమాట అంటే పూర్తవుతున్న సంవత్సరానికి మొదటి ఆరు మాసాలు పూర్తిగా బడ్జెట్ సెలవు ఇచ్చారు. టొబాకోకు క్రాప్ హాలిడే ఇచ్చినట్లు, స్కూళ్లకు, కాలేజీలకు సెలవులిచ్చినట్లు ఆవిధంగా ఆ సంవత్సరం మొదటి ఆరు మాసాల కాలానికి అంటే ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు పూర్తిగా అభివృద్ధికి సెలవు ఇచ్చారు.కారణమేమి చెప్పారంటే జీరో బేస్‌డ్ బడ్జెట్ అనేది వస్తుంది, దానిని ఆకాశం నుండి నేలకు తీసుకొస్తున్నాము, ఆ బడ్జెట్ వల్ల రాష్ట్రానికున్న అన్ని ఇబ్బందులు తొలగిపోతాయన్నారు.

మ 12.20

జీరో బేస్డ్ బడ్జెట్ సర్వరోగ నివారిణి అని, ఇది వస్తే ఖర్చు ఎక్కడ పెట్టాలనే విషయాన్ని జాగ్రత్తగా ఆలోచిస్తాం, ప్రయారిటీల గురించి చాలా కచ్చితంగా, చాలా గట్టిగా ఆలోచిస్తాం, ఎక్కడైనా గాని వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెండిచర్ వుండనే వుండదు, దీన్ని చాలా గొప్పగా చేస్తామని, we are going to break the Berlin wall అని అన్నారు. పోయిన సంవత్సరం బడ్జెట్ స్పీచ్‌లో చెప్పిన విషయాలు బహుశా రామకృష్ణుడి గారికి గుర్తు వుండే వుంటాయి . ఫైనాన్స్ డిపార్టుమెంటుకు, మిగిలిన డిపార్టుమెంట్లకు మధ్యన బెర్లిన్ వాల్ లాంటి ఒక గోడ అడ్డం వుంది. మిగిలిన డిపార్టుమెంట్లు ఏమి చేస్తున్నాయో ఫైనాన్స్ డిపార్టుమెంటుకు తెలియదు. కాబట్టి ఆ బెర్లిన్ వాల్ లాంటి గోడను బ్రేక్ చేస్తాం, ఈ జీరో బేస్డ్ బడ్జెట్ ద్వారా ఎన్నో రకాలుగా మేలు ఉంటుందని చెప్పారు. తీరా వచ్చేసరికి ఈ జీరో బడ్జెట్ ప్రక్రియ విఫలం అయింది. అసలు ఈ జీరో బేస్డ్ బడ్జెట్‌ను వచ్చే సంవత్సరం కొనసాగిస్తారా లేదా అనే విషయం చెప్పడం లేదు. ఆర్థిక శాఖా మంత్రిగారు ఒక చోట బయట అన్నారు, not in Assembly, జీరో బేస్డ్ బడ్జెట్‌ను కొనసాగించమని అన్నారు. కాని ముఖ్యమంత్రిగారైతే – లేదు, లేదు, దీన్ని కొనసాగిస్తామని అంటున్నారు. బడ్జెట్ బుక్‌లో

మాత్రం ఎక్కడా కూడా ఈ జీరో బేస్డ్ బడ్జెట్‌ను కొనసాగిస్తామనే మాట చెప్పలేదు. మొత్తం మీద ఈ సంవత్సరంలో మొదటి ఆరు మాసాలు బడ్జెట్‌కు, అభివృద్ధికి సెలవు ఇచ్చి కేవలం ప్రభుత్వోద్యోగుల జీతభత్యాల మెయిన్‌టెనెన్స్ వరకే పరిమితమై ఆఖరికి ఏవిధమైన ఆలోచన చేస్తున్నారు, ఎక్కడికి పోతున్నామనే విషయం చెప్పకుండా మాట్లాడుతున్నారు.

జీరో బేస్డ్ బడ్జెట్ కంటె ముందున్న బడ్జెట్ పూర్తిగా ఏమాత్రం పేద ప్రజలకు ఉపయోగపడలేదు, ఈ జీరో బేస్డ్ బడ్జెట్ వస్తే మనిషికి అంటే ఒక్కొక్క ఆంధ్రునికి కనీసం ఒక కేజీ బంగారం ఇచ్చే ఏర్పాటు చేస్తామని చెప్పారు. పూర్తిగా కలలు కన్నారు. They are dream merchants. ఆర్థిక మంత్రిగారు, ఆయనకంటె మరీ ఎక్కువగా ముఖ్యమంత్రిగారు పూర్తిగా కలలే ఆంధ్రరాష్ట్ర ప్రజలకు అమ్మారు. ఈరోజు గౌరవసభ్యులం ఇంతమందిమి ఇక్కడ వున్నాం ఆర్థికశాఖా మంత్రితో సహా . అసలు ఈ జీరో బేస్డ్ బడ్జెట్ వల్ల నిజానికి ఎటువంటి మేలు జరుగుతుందో చెప్పడానికి ఈ ప్రభుత్వం వారికి చేతనవుతుందా? అని అడుగుతున్నాను . చివరికి సగటు శాసనసభ్యులు కూడా ఈ విషయం గురించి పూర్తిగా క్లూ లెస్ గా వున్నారు. అసలు ఈ జీరో బేస్డ్ బడ్జెట్ ఎందుకు వచ్చింది? ఎక్కడ నుంచి వచ్చింది? దీనివల్ల ప్రయోజనం ఏమిటి? అనే విషయాలు ప్రభుత్వానికి తెలుసా? అని అడుగుతున్నాను. దీని గురించి పోయిన సంవత్సరం కూడా అడగడం జరిగింది. ఈ జీరో బేస్డ్ బడ్జెట్ అన్నది కొత్తగా వచ్చింది కాదు. 1984 లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావుగారు కూడా ఈ జీరో బేస్డ్ బడ్జెట్‌ను ఇంప్లిమెంట్ చేశారు. కాని ఆ తర్వాత కన్వీనియంట్‌గా దాన్ని మరచిపోయారు. అదే విధంగా చాలా రాష్ట్రాలు, చాలా దేశాలు దీన్ని ఇంప్లిమెంట్ చేశాయి, వాళ్లు కూడా తర్వాత మరచిపోయారు. దీన్ని గురించి చాలా పెద్ద ఎక్సర్‌సైజ్ చేసింది మార్గరెట్ థాచర్ . ఇంగ్లండ్‌లో ఆమె ప్రధానమంత్రిగా వున్న సమయంలో ఈ జీరో బేస్డ్ బడ్జెట్ ఎఫిషియంట్‌గా, ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ కావడానికి ప్రత్యేకంగా వేరే డిపార్టుమెంటును కూడా ఏర్పాటు చేశారు. అయినా ఇది లాభం లేదని చెప్పి మానేశారు. కాని మన ఆర్థిక శాఖామంత్రిగారు మాత్రం జీరో బేస్డ్ బడ్జెట్‌ను కొనసాగిస్తామని చెప్పకుండా పేజీ నెం .2, పేరా 6లో ఈవిధంగా చెబుతున్నారు. Currently, the Budget exercise is effectively limited to one year and is not equipped to present the fiscal picture over the medium term. Most programmes are of a continuing nature with more or less firm commitments on the resources of the future and many projects take more than a year to complete with major share of expenditure taking place only towards the end of the project . There is hardly any scope left for initiatives and there is a missing link between policy and the budget. Therefore, to provide the financing wherewithal for implementation of the Vision 2020 goals, Government has now proposed to put the annual budget preparation in multi-year context, by formulating a medium term rolling fiscal framework, updated annually and providing a guide for the annual budget preparation.ఇది ఎవరికీ తెలియనట్లు, తమకే తెలిసినట్లు మాట్లాడుతున్నారు. అధ్యక్షా, ఇరభై సంవత్సరాల క్రితం జయప్రకాశ్‌నారాయణ్ సంపూర్ణ విప్లవం తర్వాత వచ్చిన ప్రభుత్వాలు రెండేళ్ల కోసం పంచవర్ష ప్రణాళికలను తీసేసి రోలింగ్ ప్లాన్స్‌ను పెట్టారు. ఆవిధంగా వీళ్లు కూడా జీరో బేస్డ్ బడ్జెట్‌ను ఆపేసి రోలింగ్ బడ్జెట్ ఏమైనా పెడతారా? అని అడుగుతున్నాను. దయచేసి ఒకసారి గమనించండి, ఆర్థికశాఖా మంత్రిగారు మాట్లాడుతూ, ఈ బడ్జెట్ ద్వారా లాస్ట్ ఇయర్ చాలా గొప్పగా మెయిన్‌టెయిన్ చేశామన్నారు. రూ.1800 కోట్ల పెండింగ్ బిల్స్‌ను క్లియర్ చేశామన్నారు. మరొక చోట ఏమన్నారంటే బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో రూ. 3800కోట్ల రెవెన్యూ లోటు వుంది, రివైజ్డ్ ఎస్టిమేట్స్ వల్ల అది కేవలం రూ. 3100 కోట్లకు వచ్చింది, దాదాపు ఏడెనిమిది వందల కోట్ల రూపాయలను మిగిల్చామని చెప్పారు. ఏవిధంగా మిగిలించారు? షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, బ్యాక్‌వర్డ్ క్లాసెస్, మైనారిటీస్‌కు సంబంధించిన కేటాయింపులను తీవ్రంగా తగ్గించడం వల్ల . షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, బ్యాక్‌వర్డ్ క్లాసెస్, మైనారిటీస్‌కు సంబంధించి అంచనా కేటాయింపులు రూ.407కోట్లు వుంటే, రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో రూ. 171కోట్లు మాత్రమే వుంది. వీరి అభివృద్ధికి సంబంధించి చేసిన కేటాయింపుల్లో దాదాపు రూ. 238కోట్లు తగ్గిపోయింది. మెడికల్ అండ్ హెల్త్‌కు సంబంధించి బడ్జెట్ ఎస్టిమేట్స్ రూ. 353కోట్లుంటే, రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో దాన్ని రూ. 243కోట్లు చేయగా, సుమారు రూ.110కోట్లు తగ్గిపోయింది. అర్బన్ డెవలప్‌మెంటుకు సంబంధించి బడ్జెట్ ఎస్టిమేట్స్ రూ. 151కోట్లు వుండగా, రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో దాన్ని రూ.82 కోట్లు చేశారు, అంటే దాదాపు రూ. 72కోట్లు తగ్గించారు. రూరల్ డెవలప్‌మెంట్ బడ్జెట్ ఎస్టిమేట్స్

రూ.424 కోట్లుంటే, రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో అది రూ. 180కోట్లుంది, అంటే దాదాపు రూ.244 కోట్లు తగ్గింది. అలాగే రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌లో కూడా అర్బన్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి రూ.189కోట్లు తగ్గింది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన కులాల అభివృద్ధికి సంబంధించి రూ.238కోట్లు తగ్గింది. విద్యకు సంబంధించి రూ. 330కోట్లు తగ్గింది. వైద్యరంగానికి సంబంధించి రూ.137కోట్లు తగ్గింది. మరి ఈవిధంగా తగ్గిస్తే తప్పనిసరిగా రూ.1800కోట్లు మేరకు పెండింగ్ బిల్స్‌కు సంబంధించి పేమెంట్స్ చేయడానికి అవకాశం వుంటుంది. ఈవిధంగా రూ.1800కోట్ల మేరకు పెండింగ్ బిల్లులకు పేమెంట్స్ చేయగలిగారంటే దానికి కారణం జీరో బేస్డ్ బడ్జెట్ కాదు, జీరో బ్యాంక్ బ్యాలెన్స్ అని మనవి చేస్తున్నాను.

తొమ్మిదవ ప్రణాళికకు సంబంధించి 99-2000 సంవత్సరంలో బడ్జెటెడ్ ఫిగర్స్ ఏమిటి? యాక్చువల్స్ ఏమిటి? అనే విషయానికి వస్తే, 99-2000 సంవత్సరానికి రూ. 5490కోట్లు ప్లాన్ అవుట్‌లే అయితే, నిజానికి ఖర్చు అయింది రూ.4528కోట్లు. 2000-2001సంవత్సరానికి ప్లాన్ అవుట్‌లే రూ.8228 కోట్లు కాగా, నిజానికి మీ లెక్కల ప్రకారం ఖర్చు అయింది రూ. 7692కోట్లు . అదేవిధంగా 2001-2002 సంవత్సరానికి రూ.8991 కోట్లు ప్లాన్ అవుట్‌లే అని చూపిస్తున్నారు, అందులో ఎంత నిజంగా ఖర్చు పెట్టగలరో చూడవలసివుంది. ప్రతిరోజూ ప్రొద్దున లేచినప్పటి నుంచి మళ్లీ రాత్రి పడుకునేంతవరకు విజన్-2020 గురించే మీరు మాట్లాడతారు. దేశంలోగాని, ప్రపంచంలోగాని ఏ ఒక్కరూ కూడా కనీసం ఆలోచన చేయలేని కాన్‌సెప్ట్ ఇది, కేవలం మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు మాత్రమే ఏర్పాటు చేయగలిగారని చెబుతున్నారు.

మ.12 .30

దీనికి సంబంధించి ఒక పెద్ద అమెరికన్ కంపెనికి అప్పచెప్పారు . 14 పర్సెంటు గ్రోత్ , 22 క్విక్ స్టార్ట్సు చూపించింది . ఎక్కడా లేని విధంగా క్విక్‌స్టార్టులు ద్వారా మేము రాష్ట్రాన్ని విపరీతరా ముందుకు తీసుకుపోతున్నాము అంటున్నారు .

(అంతరాయం )

దీనికి సంబంధించిన పెట్టుబడులు ఈ 20 సంవత్సరాలలో 30 లక్షల కోట్లు కావాలని అన్నారు . ఈ విజన్ 2020 మొదలు అయి సంవత్సరం, 2 సంవత్సరాలు అయింది . ఇప్పటికి ఏమేరకు పెట్టుబడులు తీసుకొచ్చారు . ప్రభుత్వం ఏమేరకు క్యాపిటల్ అవుట్‌లేస్ ద్వారా, ఖర్చుపెట్టగలిగింది . ఏమేరకు ప్రైవేట్ నిధులు, పెట్టుబడులను ఆకర్షించగలిగారనే విషయాన్ని ఎక్కడగాని డ్జెట్‌లో మాట్లాడరు . ఎందుకు మిట్లాడరు అంటే, ఏమి చేయలేకపోయారు కాబట్టి . మన వాగ్దానాలు ఏమిటి? మనం ప్రజలకు ఏ విధమైన వాగ్దానాలు చేశాము అందులో ఏమేరకు ఆచరణీయమనే విషయాన్ని ప్రజలకు చెప్పలేకపోతే, ఇది తప్పు అని మటుకు మనవిచేస్తున్నాను . ఒకటి గమనించండి? రాష్ట్రంలో నిరుద్యోగులైన యువకులు చాలా ఆశాగా ప్రభుత్వంవైపు చూస్తున్నారు . ఉద్యోగావకాశాలు కల్పించండి? నిరుద్యోగులు బ్రతకడానికి ఇబ్బంధిపడుతున్నాము అంటున్నారు . వారిక ఇ ఏవిధమైన ఆశలు తీరడం లేదు . ముఖ్యమంత్రిగారు మాట్లాడిన ప్రతి రోజు కూడా విపరీతంగా విదేశాల నుంచి ఇన్‌వెస్టుమెంట్సు వస్తున్నాయి అని శ్రీ కె . విద్యాధరరావుగారితో సహా అంటున్నారు . బ్రహ్మాండంగా వస్తున్నాయి - అమెరికా నుంచి ఇంగ్లండు నుంచి, దావోస్ నుంచి, మలేషియా నుంచి, సింగపూర్ నుంచి, చైనా నుంచి, దుబాయి నుంచి ప్రతిరోజూ చెప్పుతూనే వుంటారు . అవి ఎక్కడా కనిపించడం లేది . అసలు బడ్జెట్‌లో - కొంచెం జాగ్రత్తగా గమనించండి? ఏమేరకు ఈ బడ్జెట్ ప్రజారంజకంగా వుందని ఖచ్చితంగా ఆలోచన చేయాలి . ఈ డ్జెట్ ఇంత అన్యాయమైన పరిస్థితిలో వుందంటె, ఈ రాష్ట్రప్రభుత్వం వుండడానికి కారణం ఏమిటంటె, విపరీతమైన రెవిన్యూ డెఫిషిట్ వుండడం . రెవిన్యూ ఖర్చులు విపరీతంగా పెరిగాయి . రెవిన్యూ ఆదాయం విపరీతంగా తగ్గింది . అంటె, ఖర్చులను కంపేర్ చేసుకుంటె, ఈ రెవిన్యూలోటు ధ్రవ్యలోటు కాదు . ద్రవ్యలోటు వుంటె

ఇబ్బంధిలేదు . ద్రవ్యలోటు అంటె, అప్పులు,సప్పులు చసి, ఆ అప్పులు తీసుకువస్తుంటె, ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తే ఏమాత్రం ఇబ్బంధి లేదు . ఇంతకు ముందు కాంగ్రెసు పార్టీ కూడా అప్పులు తీసుకువచ్చింది . మేము తీసుకువచ్చిన అప్పు 100 అయితే, దానికి 20 – 40 రెవిన్యూ సర్ప్లస్ కలిపి బాక్రానంగల్, శ్రీశైలం, నాగార్జునసాగర్ కట్టాము . సీలేరు ప్రాజెక్టు కట్టాము . సింగరేణి , విటిపిఎస్ , ఆర్‌టిపి కట్టాము . ఇవి కాంగ్రెసు పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అధ్యక్షా . కాని, ఇ మీరు అయితే, మీరు తీసుకువస్తున్న అప్పులు మీరు స్నో, పౌడర్లు వ్రాసుకోవడానికే పనికివస్తుంది . మీరు తీసుకువచ్చిన అప్పులతో అభివృద్ధి కార్యమాలు జరగడంలేదని మా బాధ . Our revenue deficit for the year 1999-2000 has 24.77% of fiscal deficit. 1999 – 2000 సంవత్సరానికి 24 . 77 శాతం వుంటె , ఈ సంవత్సరానికి అ 43 .12 శాతం అయింది . అంటే, వటుడింతింతై అన్నట్లుగా పెరుగుతున్నది ఇక్కడ . ఇది ఏదో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం తగ్గుతున్నది, ఏమి చేస్తారని కాదు . రెవిన్యూ డెఫిసిట్ ఉండకతప్పదు, చాలా రకాలైన ఇబ్బంధుల్లో వున్నది అనుకోవడానికి కారణం ఏమిటంటె, ఈ రాష్ట్రం It has the dubious distinction of being the highest tax extracting State in the entire country. As per the Budget statement, the State's own revenue receipts were Rs.5,048 crores in 1995-96, which was 6.32% of GSDP. This became 7.82% in 1998-99. Revenue receipts have shown a good performance for the last two years with an average growth rate of 13.75%. In the current year, we anticipate to have revenue receipts of Rs.11,922 crores amounting to 8.74% of GSDP. For the year 2001-02, we estimate Rs.13,204 crores towards revenue receipts**.** ఏవరేజ్ గ్రోత్ గత 5 – 6 సంవత్సరాలలో ప్రతి సంవత్సరం 13. 7 శాతం గ్రోత్ వచ్చింది . ఎలా వచ్చింది? ఎలా పెరిగింది? రెండురూపాయిలకు కిలో బియ్యం ఇవ్వాలి -- పూర్తిగా మద్యపానసెషేధం అమలుపరచాలి . పరిపూర్ణంగా మద్యపాననిషేధం అమలు పరచాలని శ్రీ చంద్రబాబునాయుడు కాదు, శ్రీ ఎన్ .టి . రామారావుగారు కనీసం హెల్తు పర్మిట్స్ ఇవ్వము, లిక్కర్ సరఫరా చేయము , రైతులకు 5 హెచ్‌పికి రు . 50 లకు కరెంటు సరఫరా చేస్తామని, అందుకోసం కొంతలో కొంత అయినా త్యాగాలు చేయకతప్పదు రాష్ట్రప్రజలు అని ఒకే ఒక సంవత్సరంలో 3,000 కోట్లు అదనంగా పన్నులు వేశఘారు . ఆ పన్నుల వల్ల ఆదాయాలు పెరిగాయి . పన్నులు వేసిన తరువాత సంపూర్ణమద్యపాన నిషేధం గాలిలో కలిసిపోయింది . రెండురూపాయల కిలో బియ్యం ఆరు రూపాయలు అయింది . రైతులకు ఇచ్చే 50 రూపాయలకరెంటు 400 – 500 ఒక హెచ్‌పికి అయింది . ఈవిధంగా పెంచారు . కాని, మీరు ఏమైనా పన్నులు తగ్గించారా అంటె తగ్గించలేదు . అందుకే ఈ పన్నులు జిఎస్‌డిపిలో మొత్తం రాష్ట్రానికి సంబంధించిన ఆదాయంలో 1995 – 96 సంవత్సరానికి 6 .32 పర్సెంటు వుంటె, ఈ సంవత్సరం అది 8 . 74 శాతానికి పెరిగింది . వందకు రెండున్నర శాతం పెరిగింది . ప్రతిసంవత్సరం కనీసం 3000 కోట్లు అదనంగా ఆదాయం వస్తున్నది . పోయిన సంవత్సరం 10 వేల కోట్లు పన్నులు అయితే, 13 వేల కోట్లరూపాయలు వచ్చే సంవత్సరం 16 వేల కోట్ల రూపాయలు ఈ విధంగా కనీసం అంటే, ప్రతి సంవత్సరం 3వేల కోట్లరూపాయలు రాష్ట్ర ప్రజలను దోచుకుంటున్నారు . దోచుకుతింటున్నారు . ఆవిధంగా వస్తే, మీరు మటుకు సక్రమంగా ఏమైనా ఖర్చు పెడుతున్నారా అంటె అదీ లేదు . పూర్తిగా, ఇంత డబ్బు వచ్చిన తరువాత కూడా రెవిన్యూ డెఫిసిట్ చూపిస్తున్నారు అంటె, ఇది న్యాయమా యని అడుగుతున్నాను . అధ్యక్షా, 1994 –95 సంవత్సరం నుంచి 2001 – 2002 సంవత్సరానికి అంటె, మీ బడ్జెట్ వచ్చే సంవత్సరం వరకు మొత్తం మీద ఆర్థిక లోటు 16,280 కోట్లు చూపిస్తున్నారు . అంటే, ద్రవ్యలోటు అలా వున్నది . ఇఇది 44 .48 శాతం అధ్యక్షా . మీరు అప్పుచేసిన డబ్బుల్లో కనీసం అంటె, 55 శాతం ఈ రెవిన్యూ డెఫిసిట్‌కు పోతుంది . ఆర్థిక లోటుకు పోతుంది .

మ. 12.40

మిగతా 45 శాతం మాత్రమే ఎంతో కొంత అసెట్స్ రూపంలో మిగులుతోంది. దీనిని ప్రభుత్వం గమనించాలి. మనం బయట నుంచి తెచ్చే డబ్బు రు. 100 అయితే దానికి మనం మన డబ్బుని రు. 40, లేదా రు. 50 పెట్టి, ఖర్చు చేసి, ఫిక్స్డ్, టాంజబుల్ అసెట్

క్రియేట్ చేసి, దాని వల్ల అదనపు ఆదాయం సంపాదించుకుని, మనం చేసిన అప్పు తీర్చడం అనేది ఒక కుటుంబంలో కానీ ప్రభుత్వంలో కానీ చెయ్యాలి. ఆ రకంగా చేస్తే నాలుగు కాలాల పాటు మనగలుగుతాము. ఆ విధంగా కాకుండా తీసుకువచ్చిన అప్పులో కొంత లేదా సగానికి తక్కువ లేకుండా స్నోలు, పౌడర్లు రాసుకోడానికి వాడుకుని, మిగతా సగం ఆస్తికి ఏర్పాటు చేస్తే, ఆ ఆస్థి నుంచి అప్పులు ఏ విధంగా తీర్చగలుగుతాము అనేది ఒక్క నిమిషం ఆలోచించాలి. కుటుంబానికయినా ఇదే, రాష్ట్రానికయినా ఇదే సమస్య అనేది గమనించాలి. ఇటువంటి పరిస్థితి ఈ 5,6 సంవత్సరాలలో ఉంది. ఈ ప్రభుత్వం ఓన్ స్టేట్‌మెంట్ ప్రకారం ఎకనమిక్ సర్వే 2000-2001కి సంబంధించి పేజి 17, పేరా 3 (12) prudent fiscal management demands that there should be a surplus on the revenue account to finance a part of the capital expenditure. Contrary to this, revenue receipts have cut into capital expenditure which is mostly financed by borrowings thus increasing the indebtedness. అన్నీ మీరే మాట్లాడుతారు. అప్పులు తెస్తారు. తెచ్చినవి సక్రమంగా వాడరు. ఏమంటే, 5 సంవత్సరాల కోసం ఎన్నిక కాబడినాము, మా ముందు ఎవరూ మాట్లాడరాదు అని అంటారు. ఇది న్యాయమా? Are we not supposed to discuss this? మేము ఎత్తిచూపితే రాజకీయం చేస్తున్నారని అంటారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా ఈ పరిస్థితి లేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గడచిన 6 సంవత్సరాలలో 2000-2001 బడ్జెట్‌ను కూడా కలుపుకుని చూస్తే, పెరిగిన అప్పులు రు. 30,901 కోట్లు. బయట నుంచి బారోయింగ్స్, ప్రయివేట్ ఫండ్ రు. 5000 కోట్లు. ఇదంతా ఈ రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన బాటమ్‌లెస్ పిట్ అంటే బొక్కసం అట్టడుగుకు పోతోంది. ఈ విధంగా రు. 35 వేల కోట్ల అప్పులు తీసుకువస్తే, దానికి సంబంధించి ఆస్తులు ఏర్పాటయింది కేవలం రు. 16 వేల కోట్లు మాత్రమే. ఆ అసెట్,లయబిలిటీ రేషియో చూస్తే 0.45ః 1 ఉంది. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వంలో అసెట్, లయబిలిటీ రెషియో 1.01ః1 ఉంది. అంటే ఆ రోజులలో అప్పుల కంటే ఆస్తుల విలువ ఎక్కువ ఉంది. ఈ రోజున ఆస్తులు తగ్గిపోతున్నాయి. అప్పులు పెరుగుతున్నాయి. దీనిని ఏమంటారు? రాష్ట్రప్రభుత్వం దివాలా తీసింది అనడంలో తప్పు ఏమయినా ఉందా అనేది ఆలోచించాలి. చివరకు పరిస్థితి ఏ రకంగా వచ్చిందంటే, అప్పులు తీర్చడానికి తిరిగి మనం అప్పులు చేస్తున్నాము. అప్పులకు పడే వడ్డీలను తీర్చడానికి సరిపోతుంది చేస్తున్న అప్పు. మరొక భయంకరమైన విషయం ఏమంటే, ముఖ్యమంత్రిగారు ఎదురుగా నిలబడి, '' మేము చాలా తక్కువ వడ్డీకి అప్పు చేస్తున్నాము, ఇంతకంటే తక్కువ వడ్డీకి మీరేమయినా తెస్తారా'' అని చాలా సార్లు అడిగారు. ఇవ్వడానికి మాకు చేతకాదు, తీసుకురావడానికి మా వద్ద ప్రభుత్వాలు లేవు. కానీ 6 సంవత్సరాల క్రితం ఈ రాష్ట్రానికి సంబంధించిన మొత్తం అప్పుల మీద వడ్డీ రు. 10 వేల కోట్ల వరకూ ఉంది. ఆ వడ్డీ 11 శాతం అయితే ఈ రు. 40 వేల కోట్లకు పెరిగిన అప్పు - అదనంగా పెరిగిన రు. 30 వేల కోట్ల అప్పుకు సంబంధించిన వడ్డీ 13.5 శాతం అయితే దీనిని ప్రూడెంట్ ఫిస్కల్ మానేజ్‌మెంట్ అంటారా? దీనిని బట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం చాలా గట్టిగా రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలను సక్రమంగా చేస్తోందని అనుకుంటున్నారా? దయచేసి ఆలోచించాలి. పోనీ తీసుకువచ్చిన అప్పులలో సగమయినా, 45 శాతం అయినా ఆస్తుల మీద ఖర్చు చేస్తున్నారా అంటే ఆస్తుల మీద ఖర్చు చెయ్యడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా గర్వంగా చెప్పుకుంటున్నాము, నాగార్జునసాగర్, శ్రీశైలం, మాచ్‌ఖండ్ ప్రాజెక్టులు కట్టాము. కానీ ఈ రోజున ఈ ప్రభుత్వం చేస్తున్నది ఏమిటి? దురదృష్టవశాత్తు ఈ లెక్కల ప్రకారం ఫ్లై ఓవర్స్ కట్టినా అది క్యాపిటల్‌కు వస్తుంది. రోడ్ వైడెనింగ్ చేసినా, క్యాపిటల్ లెక్కకు వస్తుంది. ఈ రాష్ట్రంలో గడచిన సంవత్సరంగా 14 వందల కి.మి రోడ్డుకు దాదాపు రు. 16 వందల కోట్లు అప్పు తెచ్చి, వైడెన్ చేస్తున్నారు. అవి నేషనల్ హైవేస్ కాదు. వాటిని వారు చేసుకుంటారు. అనవసరంగా ట్రాఫిక్ డెన్సిటీ లేని చోట రోడ్డు డబుల్ చెయ్యడం ఎందుకు? డబుల్ చెయ్యాలన్నా, 1 కి. మికు రు. 10 లక్షలు ఖర్చవుతుంది. రు. 10 లక్షలు ఖర్చు చేస్తే, ట్రాఫిక్ డెన్సిటీ ప్రకారం సక్రమంగా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ మేనేజిమెంట్ చెయ్యగలుగుతారు. అటువంటి రోడ్డుకు రు. 1 కోటి 10 లక్షలు ఖర్చు చేసి, దానిని ఇంప్రూవ్ చేశామని అంటారు. అంతేకాక దానిని మెయిన్‌టెయిన్ చెయ్యవలసిన అవసరం కూడా ఉంటుంది. ఇటువంటి రోడ్లు ఎవరి కోసం? ముఖ్యమంత్రిగారు ప్రపంచ బ్యాంక్ ఛైర్మన్‌గారు ఇక్కడకు వస్తే, ఇంకెవరయినా వస్తే, వారికి చూపించి '' మా రాష్ట్రం బ్రహ్మాండంగా ప్రగతి పథంలోకి పోతోంది'' అని చెప్పడానికి తప్ప దేనికయినా పనికివస్తుందా? ఆఖరుకు తీసుకువచ్చిన అప్పు వరకైనా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఉందా అంటే అదీ లేదు. బడ్జెట్‌లో చెబుతారు. ఓవరాల్ బడ్జెట్ అవుట్‌లుక్ 2000-2001 లో పేరా 14లో అంటారు. Madam Speaker, I want to take this opportunity to highlight an important aspect of our annual

budgeting exercise that brings out the stark reality of our fiscal constraints. ఎవరి ద్వారా వచ్చింది? 6 సంవత్సరాలుగా ప్రభుత్వం నడిపింది ఎవరు? ఇంత ఇబ్బంది పడడానికి కారకులు తమరు కాదా? ట్యాక్స్ రెవెన్యూస్ జీతాలను చెల్లించడానికే పోతోందట. నాన్ ట్యాక్స్ రెవెన్యూస్ నాన్ ప్లాన్ నాన్‌శాలరీ ఒ అండ్ ఎం ఎక్స్‌పెండిచర్‌కు పోతోందట. సెంట్రల్ ట్యాక్సెస్ వడ్డీలకు పోతోందట. ఇంకా ఏదయినా అదర్ సెంట్రల్ గవర్నమెంట్ నుంచి వచ్చేవి వీకర్ సెక్షన్ ప్రోగ్రామ్స్‌కు సరిపోతుందట. " మా వద్ద ఏ విధంగాను ఆల్టర్‌నేటివ్ లేదు, ప్లాన్ డబ్బు కోసం, ప్లాన్ ముందుకు పోవాలంటే, ప్లాన్ ఇంప్లిమెంట్ కావాలంటే తప్పకుండా అప్పులు చెయ్యాలి" అంటారు. This leaves us with no other alternative but to borrow Rs.8,429 crores to finance our plan outlay of Rs.8,991 crores. రు. 8429 కోట్లు క్రొత్తగా అప్పులు చెయ్యవలసి వస్తున్నది అంటారు. అంతవరకూ అభ్యంతరం లేదు. ప్లాన్‌కి సంబంధించి మొత్తం డబ్బు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ అవుతుందా అంటే అదీ లేదు. రు. 8991 కోట్లు ప్లాన్‌లో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కేవలం రు. 3802 కోట్లు మాత్రమే. అంటే ప్లాన్‌లో కూడా జీతాలకే ఎక్కువ పోతోంది. ఎలక్ట్రిసిటీ సబ్సిడీ కూడా ప్లాన్ అంటారు, ఇదెక్కడి న్యాయం? సబ్సిడీ ప్లాన్ ఎట్లా అవుతుంది? దానిని ప్లాన్‌లో చూపిస్తారు. ఈ రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితి ఉంది. ఇర్రిగేషన్ వంటి డిపార్ట్‌మెంట్స్‌లో కూడా 55 శాతం జీతాలకు పోతోంది. నిజంగా పనుల మీద ఖర్చు చేసే డబ్బు కేవలం 45 శాతం మాత్రమే ఉంటోంది. 2,300 కోట్లు ఇర్రిగేషన్ బడ్జెట్ అయితే దానిలో కేవలం రు. 1100 కోట్లు మాత్రమే పనులకు ఖర్చు అవుతోంది.

మ.12.50

రు.1200 కోట్లు ఉద్యోగస్థుల జీతభత్యాలకు పోతుంటే ఇక అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో దయచేసి మీరే చెప్పాలి. ఇంతకు ముందు మనం అందరమూ అనుకుంటున్న, చేయగలిగిన ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏ విధంగా వస్తాయో, ఏ విధంగా రాగలవో దయచేసి ఒక్క క్షణం ఆలోచన చేయమని కోరుతున్నాను.

అధ్యక్షా, 1996 సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు, అన్ని ప్రయారిటీ ప్రాజెక్టులు ఇవన్నీ 3, 4 సంవత్సరాలలో పూర్తి చేస్తాము అన్నారు. ఇది వారు 1996 లో చెప్పిన ఉవాచ. ఇవ్వాళ 2001 లో ఉన్నాము. ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు కనీసం ఒక్కటి అయినా పూర్తి చేయగలిగారా? కొత్త ప్రాజెక్టులు ఒక్కటైనా టేకప్ చేయగలిగారా? ఇంత పెద్ద ఎత్తున ఈ రాష్ట్రం ఆర్థిక లోటులో పడిపోవడానికి కారణం ఏమిటి? ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి తనకు తానుగా చెప్పుకుంటారు. ఐ ర్రుబ్బుజ్జీ ఛ్ఛట్టు ఇఉ్ఞ అంటారు. ఒక పెద్ద కంపెనీకి ఒక గొప్ప ఎమ్‌డి ఎలాగో ఈరాష్ట్రానికి ఆ విధంగా ఒక మంచి సిఇఒ ని, ఒక మంచి ఎమ్‌డి ని అని చెప్పుకుంటారు. ఈ రాష్ట్రానికి సంబంధించిన మేలైన, అన్నిటికంటే చాలా ప్రధానమైన పబ్లిక్ అండర్‌టేకింగ్ ఎలక్ట్రిసిటీ బోర్డు. ఈ ఎలక్ట్రిసిటీ బోర్డును నేను ప్రతి రోజు గమనిస్తున్నాను. అమెరికాలో ఉన్నా, దావోస్‌లో ఉన్నా, సింగపూర్‌లో ఉన్నా, మలేషియాలో ఉన్నా ల్యాప్‌ట్యాప్ కంప్యూటర్ ద్వారా ఏ పర్టిక్యులర్ రిజర్వాయర్‌లో ఎంత నీటి మట్టం ఉందీ, ఏ మేరకు కరెంటు జనరేట్ అవుతున్నది, ఆర్‌టిపిపి లో ఏ మేరకు వస్తున్నది, విటిపిఎస్ లో, కెటిపిఎస్‌లో ఏ మేరకు కరెంటు వస్తున్నది, ఏ రైతుకైనా, ఎక్కడైనా వోల్టేజ్ కట్స్ ఉన్నాయా, పవర్ షార్టేజ్ ఉన్నదా అన్న విషయాలు ప్రతి రోజూ గమనిస్తూనే ఉంటాను అన్నారు. ప్రతి రోజు నేను 18 గంటలు, 20 గంటలు పని చేస్తాను అంటున్నారు. మహా ప్రభో – గమనించి, గమనించి మీరు రోజూ 18 గంటలు, 20 గంటలు పని చేసి ఒక్క ఎలక్ట్రిసిటీ బోర్డు మటుకు - at the cost of repetition I have to repete. రిపీట్ చేయక తప్పదు. This is a budjet excercise. మీరు ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకుపోగలుగుతున్నారో ప్రజలకు చెప్పగలగాలి. మీరు ఏ విధంగా అభివృద్ధికి బదులు తిరోగమనంలోకి తీసుకు పోతున్నారో మేము ప్రజలకు చెప్పాలి.

అధ్యక్షా, మొత్తం 1994-2000 సంవత్సరానికి ఆర్థిక లోటు రు.9586 కోట్లు అయితే ఇదే సంవత్సరంలో కేవలం ఎలక్ట్రిసిటీ బోర్డుకు వచ్చిన మొత్తం నష్టం రు.9315 కోట్లు. అంటే ఈ రు.9315 కోట్లు ఎలక్ట్రిసిటీ బోర్డుకు నష్టం రాకుండా ఉంటే దాదాపు ఆర్థిక లోటు ఈ రాష్ట్రంలో లేకుండా ఉండేది. ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఆ విధంగా ఈ నష్టం రావడానికి కారణం ఎవరు? 1994 సంవత్సరం వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంతవరకూ కూడా ఆఖరి సంవత్సరంలో కూడా return of equity 3 పర్సెంట్ ఖచ్చితంగా ఉంది. ఎలక్ట్రిసిటీ బోర్డు లాభాలలో ఉంది. అది మీ చేతి గొప్పతనమా? చేతి వాటమా? దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ బోర్డు విషయం ఆలోచన చేస్తే నిజంగా బాధ కలుగుతోంది. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ చెప్పారు. ప్రతి సంవత్సరం మీరు జి.వి.కె, స్పెక్ట్రమ్ అనే రెండు ప్రైవేటు విద్యుత్తు ఉత్పత్తి దారులకు రు.240 కోట్లు అధికంగా చెల్లిస్తున్నారు. ఎపిజిపిసిఎల్ అనే ఒక క్వాసీ గవర్నమెంట్ సంస్థకు ఇస్తున్న రేటు కంటే ఈ ప్రైవేటు సంస్థకు మీరు ఇంత ఎక్కువగా ఇస్తున్నారు. దాని వల్ల ఎలక్ట్రిసిటీ బోర్డు కు విపరీతమైన నష్టాలు వస్తున్నాయి. దయచేసి ఈ అగ్రిమెంటును రీ నెగోషియేట్ చేయండి అని గడచిన మూడు సంవత్సరాలుగా కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ సుప్రీం కోర్టు న్యాయమూర్తికి సమాన హోదా కలిగిన కేంద్రప్రభుత్వ సంస్థకు సంబంధించిన అధినేత చెబుతుంటే, ఘోషిస్తూ ఉంటే మీరు పట్టించుకోకపోవడానికి కారణం ఏమిటి? ఈ రు.240 కోట్లలో మీ భాగం ఎంత? మీకు ఎంతో కొంత ఆదాయం లేకపోతే ఎందుకు పట్టించుకోకుండా ఉన్నారు.

అధ్యక్షా, ఎన్‌టిపిసి తక్కువ రేటుకు పవర్ ఇంటెన్సివ్ ఇండస్ట్రీస్‌కు సరఫరా చేస్తున్నది. మామూలుగా ఎన్‌టిపిసి వారు చేసే వ్యవహారాలకు పూర్తి విరుద్ధంగా మీరు ఏ విధంగా తీసుకు వచ్చారో ?కేంద్ర ప్రభుత్వం ఎన్‌టిపిసిని ఒప్పించి మేము ఇక్కడ ఉత్పత్తి చేసే ఫెరోఅలాయిస్ పవర్ ఇంటెన్సివ్ ఇండస్ట్రీస్ ఉత్పత్తులు ఎగుమతులు చేయాలి – ఎగుమతులు చేయడానికై లెవల్ ప్లేయింగ్ ఫీల్డు కావలసినఅవసరం ఉంది అని తక్కువ రేటుకు కరెంటు కావలసిన అవసరం ఉంది అని మీ ఎక్స్‌పోర్ట్ కమిట్‌మెంట్స్ నిలబెట్టుకోవడం కోసం చేశారు. ఎక్సపోర్ట్ చేయడం వల్ల మొత్తానికి దేశానికి మేలు జరుగుతుంది. విదేశీ ఆర్థిక నిలువలు పెరుగుతాయి. కాబట్టి తక్కువ రేటుకు ఇవ్వాలి. వారి దగ్గర తీసుకు వచ్చి ఏ మాత్రం కమిట్‌మెంట్స్ నిలబెట్టుకోకుండా అసలు ఎక్సపోర్ట్ చేయకుండా ఉన్నా ఆ ఎన్‌టిపిసి ద్వారా తక్కువ రేటుకు వీరికి కొనసాగించడానికి ఏ మతలబో ఉంది. ఇందులో మీకు వాటా ఉందా?

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా హిందూజాస్‌కు సంబంధించి కోల్ బేస్డ్ పవర్ ప్రాజెక్టు 1000 మెగావాట్లకు సంబంధించి ఒక పవర్ ప్రాజెక్టు విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇన్ ప్రిన్సిపుల్ అరేంజ్‌మెంట్ 1000 మెగా వాట్లు రు.2250 కోట్లఖరీదుతో ఏర్పాటు చేసెందుకు ఒక ఒప్పందం కుదిరింది. అదీ పోయింది. యాజిటీజ్ గా ఇంప్లిమెంట్ అయి ఉంటే ఈ పాటికి ఆ యూనిట్ ద్వారా కనీసం రు.800 కోట్లు యూనిట్‌కు రు.1.70 ల కాస్ట్‌తో వచ్చి ఉండేది. కానీ గడచిన 8, 9 సంవత్సరాలుగా ఈ యూనిట్‌ను 13 సార్లు దానికి టైం అయిపోయినా టైం ఎక్స్‌టెండ్ చేశారు. ఇష్టం వచ్చినట్లు రు.2250 కోట్లతో మేము ఈ యూనిట్ ను కట్టగలుగుతాము అన్న వారు ఈ ఫ్యాక్టరీని కట్టగలుగుతాము అన్న వారు ఇవ్వాళ దాదాపు రు.6000 కోట్లు అయితే మాకు ప్రొడక్షన్ కాస్ట్ అవుతుంది అంటే మీరు తలలు ఊపుతున్నారు. దీనికి కారణం ఏమిటి? మీరు ఆ హిందూజాస్ ను సక్రమంగా చక్కగా ప్రెజరైజ్ చేసి లేకపోతే హిందూజాస్ ఆ కార్యక్రమం చేయలేకపోతే ఎలక్ట్రిసిటీ బోర్డుతో చేయించో లేక ఎన్‌టిపిసితో చేయించో ఆ యూనిట్ తీసుకు వచ్చి ఉంటే ఈ రోజు ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఇన్ని రకాల ఇబ్బందులు ఉండేవి కాదు.

అధ్యక్షా, ఇదే విధమైన పరిస్థితి మరొక మూడు పవర్ ప్రాజెక్టుల విషయంలో కూడా జరిగింది. జివికె, బిబిఐ వారికి సంబంధించి కూడా మీరు ఎందుకు ప్రెజరైజ్ చేసి ప్రొడక్షన్‌లోకి తీసుకు వచ్చే ప్రయత్నం చేయలేదు? హిందూజాస్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించిన ల్యాండ్ అక్వయిర్ అయింది. కోల్ లింకేజెస్ జరిగాయి. సంవత్సరాలలో పూర్తి చేయవలసిన పనులు

పూర్తి చేసి హిందూజాలకు అప్పచెబితే గడచిన 7, 8 సంవత్సరాలుగా వారికి ఎక్స్‌టెన్షన్ ఇస్తున్నారు. వారికి సంబంధించిన కాస్టే పెంచుతున్నారు తప్ప మీరు ఏ మాత్రం వాటిని ముందుకు తీసుకు వెళ్లాలో ఆలోచన చేయడం లేదు. చెప్పడానికి బాధాకరంగా ఉంది.

షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. నాఫ్తా ద్వారా కరెంటు ప్రొడక్షన్ చేయడం చాలా కాస్ట్‌లీ అఫైర్ అన్న విషయం దేశం అంతా, ప్రపంచం అంతా తెలిసినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియలేదు. ఒకే ఒక సంవత్సరం 1995 సంవత్సరంలో దాదాపు 2500 మెగావాట్ల అగ్రిమెంట్‌కు సంబంధించి సంతకాలు చేసుకున్నారు. ఆ అగ్రిమెంట్‌లో ఈరోజు ఒక్కొక్కరు ప్రొడక్షన్‌లోకి పోతుంటే దాని వల్ల సంవత్సరానికి రు. 300, 400 కోట్లు నష్టం వస్తుంటే దిక్కు తోచని పరిస్థితిలో ఎలక్ట్రిసిటీ బోర్డు ఉంది. కొండపల్లి ప్రాజెక్టు దానికి ఉదాహరణ. రు.400 కోట్లు దానికి ఎక్కువగా పే చేయవలసి వస్తున్నది. మానుకుందామా అనుకుంటే వారికి ఉన్న అగ్రిమెంట్ ప్రకారం ఫిక్స్‌డ్ కాస్ట్ వారికి కట్టవలసి వస్తుంది. ఎక్కువ కాస్ట్‌కు వారి దగ్గర కరెంటు తీసుకోవడం నష్టమా? వారికి ఫిక్స్‌డ్ కాస్ట్ కట్టినట్లయితే తక్కువ నష్టం వస్తుందా అని ఎలక్ట్రిసిటీ బోర్డు ఆలోచించుకోవలసిన పరిస్థితి వచ్చింది.

మ. 1.00

ఇలా చాలా, చాలా వున్నాయి. తక్కువ రేట్లతో ఎలక్ట్రిసిటీ బోర్డు ఎక్కడెక్కడైతే కరెంటు ఉత్పత్తి చేయగలుగుతుందో అనే విషయాన్ని పూర్తిగా మరచిపోయారు. జూరాల హైడ్రో పవర్ ప్రాజెక్టు గురించి పూర్తిగా మర్చిపోయి, కనీసం బడ్జెట్ స్పీచ్‌లో కూడా మెన్షన్ చేయలేదు. జూరాల లాంటి హైడ్రో పవర్ ప్రాజెక్టు దాదాపు 200 మెగావాట్ల హైడ్రో పవర్‌ప్రాజెక్టు కనీసం అంటే ఏ అప్పులు తీరి పోయిన తరువాత యూనిట్‌కు 12 పైసల చొప్పున కరెంటు వస్తుంది. పవర్ కార్పొరేషన్‌కు సంబంధించి గ్రాంట్లు చాలా వస్తాయి. ఇలాంటి పవర్ ప్రాజెక్టులను కూడా తీసుకోవాలి. రాష్ట్రానికి సంబంధించి మేలు కలుగుతుందనే విషయాన్ని మర్చిపోతున్నారు. ఎంత సేపు ఎక్కడెక్కడ స్వంత ఆదాయం వస్తుంది, స్వంత జేబులు నిండుతాయా అనేదే వారి ఆలోచన తప్ప వేరొక ఆలోచన లేదు. అలాంటి ఆలోచన లేనప్పుడే రాష్ట్రానికి ఇబ్బందులు వుండవు. 2003వ సంవత్సరానికి పవర్ సర్‌ప్లస్‌గా వుంటుందని బడ్జెట్ స్పీచ్‌లో చెప్పారు. మరొక్క మూడు సంవత్సరాలకల్లా ఈ రాష్ట్రం పవర్ సర్‌ప్లస్ స్టేట్‌గా వుంటుందనే నమ్మకం మాకు పూర్తిగా వున్నది. కారణం ఈ విధంగా కరెంటు రేట్లు యూనిట్‌కు రూ. 4, రూ. 5, రూ.6, రూ.7 లు వున్నది. రూ. 8లు కూడా అవుతూ వున్నది. అందుచేత కరెంటు వాడే పరిస్థితులలో ఏ ఒక్కరు వుండరు. ఒక్క ఫ్యాన్ వేసుకునే వాడు కూడా ఫ్యాన్ అపు చేసుకుంటాడు. ఫ్రిజ్ వున్న వాళ్లు కూటికి, నీళ్లకు లేకుండా తూకానికి అమ్ముకుంటారు. ఆ విధంగా ఎవ్వరం కరెంటు వాడుకోకుండా మరల రాతి యుగంలోకో లేకపోతే కిరోసిన్ లాంతర్లు పెట్టుకునో బ్రతుకులు వెళ్లబుచ్చే పరిస్థితి వస్తుంది. ఎఫర్డబుల్ రేటుకు కరెంటు లభ్యం లేకపోతే వారి దగ్గర ఎంత కరెంటు వున్నా వాడుకోలేము కాబట్టి యాజిటీజ్‌గా ఆంధ్రప్రదేశ్ పర్ క్యాపిటా పవర్ కంజప్షన్ చాలా తక్కువగా వున్నది. ఈ విధమైన అన్ ఎఫర్డబుల్ రేటుకు వారు కరెంటు ఇవ్వగలిగినా కొనుక్కునే పరిస్థితిలో మేము లేము కాబట్టి వారు కరెంటు విషయంలో మూడు సంవత్సరాలకల్లా సర్‌ప్లస్‌లో వుంటారు. ఎందుకంటే ఇప్పుడున్నరేట్లకు కనీసం రెట్టింపు అవుతాయి. ప్రపంచ బ్యాంకుకు సంబంధించి అగ్రిమెంట్ వ్రాయించారు. ప్రతి సంవత్సరం కనీసం 15 శాతం పెంచాలి. ఈ సంవత్సరం కూడా ఈపాటికి పెంచి వుండే వాళ్లు. మరో రెండు మూడు మాసాలలో పంచాయతీకి సంబంధించిన ఎన్నికలు వస్తాయనే ఉద్దేశ్యంతో కొంచెము ఆగారు. మాకు తెలుసు. లేకపోతే మరొక ఆలోచన కూడా చేసుకోవచ్చు. అప్పుడప్పుడు నెలకొక వారమో, నెలకు ఒక నాలుగు రోజులో బ్యాక్ టు బేసిక్స్ అని ప్రజలు అడవులలోకి పోతారు. అక్కడ మామూలుగా రాళ్లతో పొయ్యి పెట్టుకుని కట్టెలతో వంట చేసుకుంటారట. లేదా అమెరికాలో మాదిరి క్యాంపింగ్ అని 10 రోజులో 15 రోజులో ఇళ్ల తలుపు వేసి వెళ్లే అవకాశం వున్నదో ఆలోచిన చేసి చెప్పండి.

Economic Survey Para 1.3 adequately sums up the health and perfrmance of this Government. Agriculture did not show significant increase over that of previous year. There is significant deceleration in the industral sector. పారిశ్రామిక రంగంలో తిరోగమనం నబడుతున్నది. The service sector

continues to show impressive growth. ఇది నాకు అర్థమే కాదు. అగ్రికల్చం మరియు ఇండస్ట్రీ సెక్టార్‌లో ముందుకు పోలేకపోతే సర్వీస్ సెక్టార్‌లో ఏ విధంగా ముందుకు పోతున్నది? ఇది ఇంపాజిబుల్. వ్యవసాయంలో ఉత్పత్తి చేయాలా, లేక పరిశ్రమల ద్వారా ఉత్పత్తి చేయాలా? ఆ ఉత్పత్తి చేసిన వస్తువులకు సంబంధించిన సర్వీసు చేయడంలో ఈ సర్వీసు సెక్టార్ ముందుకు రావాలి. అగ్రికల్చర్ పోతున్నది. సర్వీసు సెక్టార్ ఏ విధంగా Thanks to the recent Pay Commission-- ఉద్యోగస్థులకు సంబంధించి పెరిగిన జీతాలన్నీ ఈ సర్వీసు సెక్టార్‌లోకలిసిన దాని వలన సర్వీసు సెక్టారు బాగా బయాంట్‌గా కనబడుతున్నది తప్ప నిజంగా సామాన్య మానవుడికి ఏ విధంగాను మేలు కనబడడం లేదు. గడచిన నాలుగైదు సంవత్సరాలుగా జాతీయ పారిశ్రామిక పెరుగుదల 5 శాతం అయితే మన ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి పెరుగుదల 1.7 శాతం. ఇంతకంటే గొప్ప విషయం ఏదైనా వుంటుందా అని అడుగుతున్నాను. స్టేట్ యావరేజ్ యాన్యువల్ గ్రోత్ రేటు వ్యవసాయం, సర్వీసు, ఇండస్ట్రీస్ ఇవన్నీ కలుపుకుని రాష్ట్రం మొత్తానికి సంబంధించిన పూర్తి ఆదాయం పెరుగుదల రేటు 5.2 శాతం అయితే దేశానికి సంబంధించిన పెరుగుదల రేటు 6.6 శాతం. విజన్ 2020 అంటారు. వారి పెరుగుదల చాలా గొప్పగా వుంటుందంటారు. మలేషియాతో, చైనాతో, సింగపూర్‌తో పోలుస్తున్నామంటారు. కనీసం నేషనల్ యావరేజ్‌కి కూడా రీచ్ కాలేకపోతున్నారు. గడచిన ఆరు సంవత్సరాలుగా వారి ప్రభుత్వమే అధికారంలో వున్నది. ఇది సిగ్గుతో తలవంచుకునే విషయం అవునా, కాదా యనమల రామకృష్ణుడుగారు దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

(కాంగ్రెస్ పార్టీ నుంచి షేమ్, షేమ్ అనే నినాదాలు)

అసలు ఈ ప్రభుత్వంలో అధికారంలో వున్న వాళ్లకు అగ్రికల్చర్ కమోడిటీయొక్క మినిమమ్ సపోర్ట్ ప్రైజ్ ఏమిటో తెలుసా అని అడుగుతున్నాను. . దయచేసి ఒక్క క్షణం ఆత్మపరిశీలన చేసుకోమని మనవిచేస్తున్నాను.

గుజ్రాల్‌గారు ఈ దేశంలో ప్రధానమంత్రిగా వున్నప్పుడు జలంధర్ నుంచి పోటీ చేద్దామనుకున్నప్పుడు గోధుమలకు రూ. 70 లు కనీస మద్దతు ధర పెంచారు. అంతకు ముందు గోధుమలకు, బియ్యానికి వున్న తేడా కేవలం రూ. 10లు . ఆయనకు అభినందనలు. ఆయన ఒక్కసారి రూ. 80లు పెంచితే ఇవాళిటికి కూడా మద్దతు ధర గొధుమలకు బియ్యానికంటే రు. 90లు పెరిగితే ఈ రాష్ట్రానికి సంబంధించిన మొత్తం వ్యవసాయదారులు ఈ రాష్ట్రంలో పండే ధాన్యంలో 100కి 90 శాత ఎక్కువ బియ్యమే. ఈ రాష్ట్రానికి సంబంధించి బియ్యం పండించే రైతులకు సంబంధించిన మొత్తం నష్టం కనీసం రెండు లేదా మూడు వందల కోట్ల రూపాయలు వుంటుంది. రెండు, మూడు సంవత్సరాల క్రితమే ఈ విషయం ఆంధ్రరాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రస్తావిస్తే ఇంతకు ముందు ఏ విధంగా రు. 10లు తేడా వున్నదో అదే విధమైన తేడావుండాలని కేంద్రాన్ని కోరుతానని, ఉత్తరం వ్రాశానని అన్నారు. ఈవిషయానికి సంబంధించి టెలీ కాన్ఫరెన్స్ , వీడియో కాన్ఫరెన్స్ గ్యారెంటీగా చేసే వుంటారు. కానీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడనే వున్నది.

మ. 1.10

ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి దయాదాక్షిణ్యాలతో గడచిన రెండు, మూడు కేంద్ర ప్రభుత్వాలు మనుతున్నాయనే విషయం, మనుగడ సాగిస్తున్నాయనే విషయం తెలుసు. ఆయన తన స్వంతానికి అక్కడున్న ప్రభుత్వాలను వాడుకుంటున్నారు తప్ప ఈ రాష్ట్ర ప్రజల మేలు కోసం ఈయన గారి మనసులో స్పందన లేదనేదానికి యింతకంటే తార్కాణం లేదని మనవి చేస్తున్నాను. దయచేసి చెప్పమనండి. ఈ రాష్ట్రానికి సంబంధించి ఏ ఒక్క సంవత్సరం కనీవినీ ఎరుగని విధంగా ధరలు పడిపోయాయి. ధాన్యం ధరలు

పడిపోయాయి. టొబాకోకు పూర్తిగా క్రాప్ హాలిడే యిచ్చారు. గుంటూరులోని కోల్డ్ స్టోరేజ్‌లో వందల కోట్ల రూపాయల విలువ గల మిర్చి ముక్కిపోతోంది. వేరుశనగకాయకు ధర లేదు. కొబ్బరికాయలకు ధర లేదు. మొక్కజొన్నకు ధర లేదు. ధాన్యానికి కానివ్వండి, ఏ ఒక్క వ్యవసాయోత్పత్తులకు ధర లేకపోతే, ఈ రాష్ట్రంలో అధికారంలో వున్న తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులు ముఖ్యమంత్రి ఆదేశానుసారం పార్లమెంట్‌లో ధర్నా చేయడానికి కూడా ముందుకు వచ్చారు. ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రానికి సంబంధించిన సమస్యల విషయంలో కాంగ్రెస్ పార్టీ వారు ధర్నాలు, ఉద్యమాలు చేయడానికి ఒప్పుకోరు . కేంద్రంలో వున్న ప్రభుత్వాన్ని ఒప్పించడం కోసం ధర్నా చేయవలసిందిగా తన పార్టీ ఎంపీలను కోరారు. అవసరమైతే వెల్‌లో కూర్చోండని అన్నారు. పాపం వారంతా అలాగే కూర్చున్నారు. ప్రధానమంత్రి దగ్గరకు కూడా వెళ్లారు పాపం . ఈయనది రెండు నాల్కల ధోరణి కాదా? వారు ధర్నాలు చేస్తే కేంద్రప్రభుత్వం ఒప్పుకున్నది. పంజాబులో బియ్యం ధర నిలబెట్టడం కోసం ఏవిధంగానయితే కేంద్రప్రభుత్వ యింటర్‌ఫియరెన్స్‌తో , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అవసరమైన మేరకు ధాన్యం కొంటున్నారో, అదే మాదిరిగా యిక్కడ కూడా కొంటామని అన్నారు. డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి , ఈ మూడు మాసాల్లో మొత్తం 30 లక్షలకుగాను 10 లక్షల టన్నులు కేంద్రం కొంటామంది. రాష్ట్ర ప్రభుత్వం 2/3 వంతు, అంటే 20 లక్షల టన్నులు కొనవలసి వుంది. కానీ ఆమేరకు కొనడానికి మన దగ్గర క్యాష్ లేదు. అది కూడా రిజర్వ్ బ్యాంక్ అప్పు పెట్టింది. కేంద్ర ప్రభుత్వ యిన్‌ఫ్లుయెన్స్‌తో రిజర్వ్ బ్యాంక్ అప్పు యిచ్చింది. క్రాప్ లోన్‌గా వచ్చిన రు. 180 కోట్లు ఎక్కడికి పోయిందో తెలీదు కానీ 20 లక్షల టన్నుల ధాన్యాన్ని కొని రాష్ట్రాన్ని ఆదుకునే కార్యక్రమం మాత్రం చేయలేదు. యనమల రామకృష్ణుడు గారి బడ్జెట్ ప్రసంగం ప్రకారం 91,964 టన్నులు మాత్రమే కొన్నారు. ఈ రాష్ట్ర ప్రజల పట్ల, వారి యిబ్బందుల పట్ల ఏమేరకు రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమంత్రిగారికి స్పందన వుందనేది దీన్నిబట్టి తేటతెల్లం అవుతుంది.

అధ్యక్షా, మొన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ డబ్ల్యుటివో ను సమర్థిస్తోందని అన్నారు. అధ్యక్షా, వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్‌కు సంబంధించిన ఎగ్రిమెంట్‌ను పి.వి. నరసింహారావుగారు ప్రధాన మంత్రిగా వుండగా సంతకం చేశారు. ఆరోజు నుండి ఈరోజు వరకు మిగిలిన దేశాల్లో ఏవిధమైన పరిస్థితులు వున్నాయో, అటువంటి పరిస్థితులను మనదేశంలో కూడా నెలకొల్పడానికి కేంద్రప్రభుత్వాలు కానీయండి, రాష్ట్ర ప్రభుత్వాలు కానీయండి పూర్తిగా కృషిచేయవలసి వుండె. విదేశాల్లో వున్న విధంగా ఎగ్రికల్చర్ సబ్సిడీ పెరగవలసింది, పెరగలేదు. ఒక ఎకరానికి పంట వేసుకుంటే అమెరికాలో రు. 10 వేలు సబ్సిడీ యిస్తారు. పంట వేయకపోతే రు. 8 వేలు సబ్సిడీ యిస్తారు. అక్కడ వడ్డీ రేట్లు రెండు శాతమో, మూడు శాతమో వుంటాయి. మనకు యిక్కడ పవర్ యూనిట్ రేట్ నాలుగు రూపాయల నుండి ఐదు రూపాయల వరకు వుంటుంది. అక్కడ పవర్ రేట్ అర్థరూపాయో, ముప్పావలానో వుంటుంది. గడచిన ఐదారు సంవత్సరాల కాలంలో అటువంటి పరిస్థితులను క్రియేట్ చేస్తే డబ్ల్యుటివో ఒప్పందం మేరకు విదేశాల నుండి దిగుమతులు వచ్చినా తట్టుకొని వుండేవారము. మన ప్రొడక్టివిటీ పెరిగివుంటే, విదేశాలతో సమానంగా మనం కూడా ముందుకు పోయి వుంటే బెటర్ సీడ్, బెటర్ ఫెర్టిలైజర్, ఈ రకంగా ప్రతి విషయంలో ముందుకు పోయి వుంటే డబ్ల్యుటివో ఒప్పందం మూలంగా ఎటువంటి నష్టం వచ్చివుండేది కాదు. ఆ విధమైన కార్యక్రమాలు గడచిన నాలుగైదు సంవత్సరాల్లో అధికారంలో వున్న రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్మాలు కానీ చేశాయా అని ప్రశ్నిస్తున్నాను. ఆవిధంగా చేయలేకపోతే లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్స్ క్రియేట్ కాకపోతే , ఆమేరకు రైతులకు, ఇండస్ట్రీస్‌కు ప్రొటెక్షన్ యివ్వవలసిన అవసరం వుందా, లేదా అని అడుగుతున్నాను. కరెన్సీ రేటు విపరీతంగా పడిపోతూ, డాలర్ విలువ విపరీతంగా పెరిగిపోతూ వుంటే పామోలిన్ కానీయండి, ఆహారధాన్యాలు కానీయండి, ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో డంప్ అవుతూ వుంటే , విపరీతంగా వచ్చి పడిపోతూ వుంటే, ఈ రాష్ట్రంలో ఈ దేశంలో పండించే రైతుల పంటల ఉత్పత్తి ధరలు తగ్గుతూ వుంటే దాన్ని గురించి పట్టించుకునే అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి వుందా, లేదా అని అడుగుతున్నాను. పామోలిన్ ఆయిల్ తక్కువ రేటుకు లభ్యం అవుతోంది. కొబ్బరికాయ ధర గత సంవత్సరం రు. 4 వుంటే, ఈ సంవత్సరం రూపాయి, రూపాయిన్నర కూడా లేదు. వేరుశనగ రేటు విపరీతంగా పడిపోయింది. ఎందుకు దీని గురించి పట్టించుకోవడం లేదు? ఆఖరికి కోదాడలో రైస్ బ్రాన్ ఆయిల్ తయారు చేయడం కోసం బ్రాన్ అంటే తౌడును మలేసియా నుండి దిగుమతి చేసుకోవడం జరిగింది. ట్రాన్స్‌పోర్టు

కూడా కలుపుకున్నా యిక్కడి కంటే అక్కడ తక్కువ రేటుకు దొరుకుతోంది తౌడు. ఇక్కడకు పళ్లు, సీతాఫలాలు కూడా విదేశాల నుండి వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో మన రాష్ట్రానికి సంబంధించిన రైతులను ఆదుకోవలసిన అవసరం వుందా లేదా, దయచేసి చెప్పండి. ఎప్పుడో ఆరు సంవత్సరాల క్రితం డబ్ల్యుటివో ఒప్పందం మీద సంతకం ఈ దేశం చేసింది కాబట్టి, ఆరోజు అధికారంలో వున్న ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీకి చెందిన పి. వి. నరసింహారావు గారు కాబట్టి దీని పాపం మీదేనని వారంటే మాది ఎట్లా అవుతుందని అడుగుతున్నాను. ఆరోజు నుండి ఈ రోజు వరకు వున్న పరిస్థితులను మార్చుకోలేకపోయారు మీరు. ఇప్పటికీ మార్చుకోకుండా , తగు నివారణ చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనక్కు పోతున్నారు? 252 కమోడిటీస్‌కు సంబంధించిన క్వాంటిటేటివ్ రిస్ట్రిక్షన్స్ తీసివేయడానికి 2003 సంవత్సరం వరకు, అంటే మరొక మూడు సంవత్సరాల సమయం వుంది. క్వాంటిటేటివ్ రిస్ట్రిక్షన్స్‌ను మూడు సంవత్సరాల ముందుగానే తీసివేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? కారణం, కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ వాణిజ్య సంస్థకు, వరల్డ్ బ్యాంకుకు తొత్తులు కావడమే. ప్రపంచ బ్యాంకు వారు తమ యిష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వుంటే, మీరు మాట్లాడలేకపోతున్నారు. అవసరమైన మేరకు యింపోర్ట్ డ్యూటీస్ ఎందుకు వేయలేకపోయారు? 300 శాతం మేరకు యింపోర్ట్ డ్యూటీస్ వేయవచ్చు. ఎందుకు వేయలేకపోయారు? దయచేసి చెప్పవలసిందిగా అడుగుతున్నాను. సామాన్య మానవునికి, దేశానికి, రాష్ట్రానికి సంబంధించిన అంశాలు, రైతులకు, పారిశ్రామిక కార్మికులకు , సామాన్య మానవునికి మేలు చేస్తున్నాయా లేదా అనే విషయం గమనించ వలసిన అవసరం అధికారంలో వున్న ప్రభుత్వానికి వుందా, లేదా అని అడుగుతున్నాను. సామాన్యునికి మేలు చేయలేని పరిస్థితిలో వుంటే గెట్ ఔట్ ఫ్రాం ది డబ్ల్యుటివో . దాన్ని క్యాన్సిల్ చేయండి. ప్రపంచ దేశాలు విపరీతంగా ఒత్తిడి తెచ్చినా మనం సిటిబిటి మీద సంతకం చేయడం లేదు. అదే విధమైన పద్ధతుల్లో సంతకం చేసినటువంటి డబ్ల్యుటివో ఒప్పందాని ఒప్పందం నుండి కూడా బయటపడవచ్చు. బయటపడతామని చెప్పండి. మన జిఎమస్‌డిపి కంటే గ్రాస్ నేషనల్ డొమెస్టిక్ ప్రొడక్షన్ ఎక్కువ వుంది. మనం విదేశాలకు చేసే ఎగుమతులు దిగుమతుల విలువ 70 బిలిమన్ డాలర్స్. ఇంత పెద్ద దేశానికి సంబంధించిన ఎగుమతులు దిగుమతులు రెండూ కలిపి 70 బిలియన్ డాలర్స్ మాత్రమే. జర్మనీ లాంటి చిన్న దేశానికి సంబంధించిన ఎగుమతులు దిగుమతులు కలిపి 400 బిలియన్ డాలర్స్. మన దేశానికి సంబంధించి యింత తక్కువ మొత్తంలో ట్రేడ్ వున్నందునఅవసరమైతే ఎటువంటి ఛాలెంజెస్‌కు అయినా సిద్ధపడాలి. కానీ రాష్ట్రానికి, దేశానికి సంబంధించిన సామాన్య మానవులకు రైతులకు, కార్మికులకు వచ్చే యిబ్బందులను పట్టించుకోకపోతే ఎలా? ముఖ్యమంత్రిగారూ, దయచేసి తమతో మనవి చేస్తున్నాను.కేంద్రంలో అలా జరుగుతోందని అంటారు. మీరు కింగ్ మేకర్, రింగ్ లీడర్ . ఈ రాష్ట్రానికి, దేశానికి సంబంధించిన సామాన్య మానవుల పరిస్థితి చూడండని కోరుతున్నాను.

మ.1.20

అధ్యక్షా, ఈమధ్య కాలంలో ముఖ్యమంత్రిగారికి ప్రపంచ బ్యాంక్ అంటేనో, విదేశాలకు సంబంధించిన పరిస్థితులంటేనో విపరీతమైన ప్రేమ పుట్టుకొచ్చింది. ఆయనగారి కుప్పంలో కంట్రాక్టు ఫార్మింగ్ కొంత మొదలుపెట్టారంట. ఇజ్రాయిల్ తరహా వంటి వ్యవసాయం చేపడుతున్నారంట. ఫైన్. కాని అధ్యక్షా, ఈ కంట్రాక్టు ఫార్మింగ్‌లో రైతుల నుండి పొలాల్ని గుత్తకు కాని, లీజింగ్‌కు కాని తీసుకొంటున్నారు. ఆ విధంగా గుత్తకు, లీజుకు తీసుకున్న కంపెనీలు మొదటి సంవత్సరం అయితే డబ్బులిచ్చారు కాని ఆ తరువాత తరువాత రైతులకు ఇవ్వవలసిన లీజు పైకం సక్రమంగా ఇవ్వడం లేదు. జస్టిస్ చౌదరీ రిపోర్టు ఏదో ఉందంటా దయచేసి దానిని చూడండి. మీరు చాల తొందరగా ఏదో చేద్దామనుకొంటున్నారు. ఈ రాష్ట్రానికి సంబందించి ల్యాండ్ సీలింగ్స్ సంబంధించిన సంస్కరణల్ని పూర్తిగా తుంగలో తొక్కే ప్రయత్నం చేయవద్దండీ . దయచేసి ఆలోచన చేయండి. ఈ రాష్ట్రానికి సంబంధించి రైతులు రైతు కూలీలుగా మారిపోతున్నారు ఈ ప్రపంచీకరణ వల్ల. దయచేసి ఆలోచన చేయండి. You have more of interaction on this, please don't be in a haste.

అధ్యక్షా, ఆహారధాన్యాల ఉత్పత్తి విషయానికి వస్తే, 1993-94 సం .లో ఈ రాష్ట్రం యొక్క మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి 122 లక్షల టన్నులు అయితే, 2000-2001 సం .లో 140 లక్షల టన్నులు . ఈ మధ్య సంవత్సరాల్లో ఒక సంవత్సరం 117 లక్షల

టన్నులు, మరో సంవత్సరంలో 116 లక్షల టన్నులు, ఇంకొక సంవత్సరం 136 లక్షల టన్నులు, మరో సంవత్సరం 108 లక్షల టన్నులు, గడిచిన రెండు, మూడు సంవత్సరాలుగా 149,130,140 లక్షల టన్నులు. అధ్యక్షా, ఇదంతా చూసుకున్నా కూడ, ఆహారధాన్యాల సగటు అభివృద్ధి కేవలం 2 శాతం . మరి దేశానికి సంబంధించి సగటు అభివృద్ధి రేటు 4 శాతం అయితే, మన రాష్ట్రంలో కేవలం రెండు శాతం మాత్రమే. అంటే మీరు విజన్ 2020లో చెప్పినట్లుగా 5.7 శాతం కావాలనుకొంటున్నప్పుడు గడిచిన సంవత్సరంగా ఏమి చేశారు? గడిచిన రెండేళ్లుగా ఏమి చేశారు? గత ఆరు సంవత్సరాలుగా తమరే కదండీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. అటువంటప్పుడు ఈ కార్యక్రమాన్ని మీరు ఎందుకు ముందుకు తీసుకొ పోలేకపోయారో దయచేసి మీరు చెప్పగల్గుతారా? దయచేసి ఒకటి గమనించండి. ఈ రాష్ట్రానికి సంబంధించి ఆహారధాన్యాల ఉత్పత్తి బాగా పెరగాలంటే, సేద్యపు నీటి రంగానికి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలతోబాటు పర్ యకరేజ్ ఈల్డ్ కూడ పెంచాలి. ప్రతి చోట కూడ ఈవేళ రైతులు విపరీతంగా ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఒక్కొక్క సంవత్సరం ఈ రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడం వల్ల సంవత్సరానికి ఏడు, ఎనిమిది, తొమ్మిది వేల మంది గ్రామీణ బీదలు ఆత్మహత్యలకు గురవుతున్నారు. గడిచిన మూడు, నాలుగేళ్లుగా దాదాపు 25 వేల మంది గ్రామీణ బీదలు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్యలకు గురవుతున్నారు. ప్రతి సంవత్సరం వందలాది మంది రైతులు ఆత్మహత్యలకు గురవుతున్నారు. వారికి సంబంధించిన భూముల్లో ప్రొడక్టివిటీ పెంచే కార్యక్రమం చేసి ఉం డి ఉంటే, ఈ పరిస్థితి నుండి ఎంతో మంది బయటపడే పరిస్థితి వచ్చేది. మన రాష్ట్రం చాల గొప్ప రాష్ట్రమని, అన్నపూర్ణ దేశమని మన చంకలు మనమే చరచుకొంటాం .కాని...

(గౌరవ సభాపతి అధ్య క్ష స్థానంలో ఉన్నారు)

అధ్యక్షా, గడిచిన ఇన్ని సంవత్సరాలుగా ఈ రాష్ట్రానికి సంబంధించి, ప్రధాన పంట వరి పంట. ఎకరానికి వరి పంట కేవలం 2700 కిలోలు మాత్రమే ఉంది ప్రొడక్టివిటీ ఏ కొంచెం కూడ పెరగడం లేదు. ప్రక్కనే ఉన్న తమిళనాడులో 3443 కిలోలు పర్ హెక్టార్. పంజాబ్‌లో 3152 కిలోలు ఉంది. సరే, పంజాబ్ అంటే మొట్టమొదటి నుండి కూడ అగ్రేరియన్ స్టేట్. కాని తమిళనాడు రైతుల్ని మనం రైతులుగానే గుర్తించమే. అటువంటి రైతులు పర్ హెక్టార్ కనీసం 700 నుండి 1000 కిలోల వరకు ఎక్కువ ధాన్యం పండించగల్గుతున్నారంటే, [illegible] మీరు చేస్తున్న అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ వర్క్ ఏమిటి? ఒక డిపార్టుమెంట్ ఉంది. ఆ డిపార్టుమెంట్ ఏ మేరకు పనిచేస్తున్నది? అధ్యక్షా, రిలేటివ్ టర్మ్స్ ప్రకారం చూసుకొంటే, ఆంధ్రప్రదేశ్‌లో రైస్ ప్రొడక్టివిటీకి సంబంధించి వెస్ట్‌బెంగాల్, కర్ణాటక, మహారాష్ట్రాల కంటే కూడ తక్కువుగా ఉంది . పైగా వాళ్లకి వరి పంట పండించేందుకుగాను కావలసిన ఇరిగేషన్ ఫెసిలిటీ కూడ చాల తక్కువ. వెస్ట్ బెంగాల్‌లో వరి పంట భూములకు సంబంధించి ఇరిగేషన్ కవరేజ్ 26 శాతం కాగా, కర్ణాటకలో 68 శాతం, మహారాష్ట్రలో 23 శాతం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే, 95.6 శాతం మేరకు ఇరిగేషన్ ఫెసిలిటీస్ ఉన్నాయి. ఇక షుగర్‌కేన్ విషయంలో కూడ అదే పరిస్థితి. తమిళనాడులో అయితే పర్ హెక్టార్ 134 మెట్రిక్ టన్నుల చెరుకు ఉత్పత్తి అవుతుంటే, కర్ణాటకలో 91 మె.ట., మహారాష్ట్రలో 88 మె.ట. ఉంటే, మన రాష్ట్రంలో ఎకరానికి కేవలం 78 మె.ట.లు మాత్రమే ఉంది . అదే విధంగా రిలేటివ్ టర్మ్స్‌ల్లో చూసుకొన్నట్లయితే, పంజాబ్, తమిళనాడులో చాల హెవీ ఈల్డ్స్ ఉన్నాయి.

అధ్యక్షా, మరి ఏ విధంగా ఈ రాష్ట్రానికి సంబంధించి, ఈ రాష్ట్రానికి సంబంధించిన రైతులకు సంబంధించి ఏ కొంచెం కూడ వారి బాగోగులు చూడటం లేదు అన్నది తేటతెల్లంగా అర్థమవుతున్నది. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రే స్వయంగా తన పార్టీ మీటింగుల్లోనూ, బయట మాట్లాడుతున్నాడు– వ్యవసాయానికి, సేద్య పు నీటి రంగానికి అసలు పెట్టుబడులే దండుగ అని. అసలు వ్యవసాయం చేయడమే దండుగ అంటారు ఆయన. ఆయనగారు వ్యవసాయం మీద ఆధారపడే కుటుంబం నుండి వచ్చిన వారు. పూర్తిగా రైతాంగానికి సంబంధించిన కుటుంబం నుండి వచ్చిన వారు. అటువంటి రైతే ఈనాడు ఈ రాష్ట్ర రైతుల్ని ఇంత అన్యాయ పరిస్థితిలో వదలిపెట్టడానికి కారణం ఏమిటి? ఈ విధంగా ఈ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలతో పోల్చే ఈ

ముఖ్యమంత్రి కనీసం మన పొరుగున ఉన్న రాష్ట్రాలతోనైనా పోల్చుకోకపోవడం విచిత్రంగా ఉంది. ఈ రాష్ట్రానికి సంబంధించి అగ్రికల్చర్ డిపార్టుమెంట్ ఒకటి ఉంది. ఆ డిపార్టుమెంట్‌లో అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ ఉన్నారు. ఆ ఆఫీసర్స్ ఉండవలసిన సంఖ్యలో లేరు. కనీసం 1500 మంది ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ తక్కువుగా ఉన్నారు. దాదాపు సగం మండలాల్లో ఇటువంటి ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ ఏ ఒక్క చోట కూడ పనిచేయడం లేదు. అసలు లేరు. మీరు అపాయింట్ చేయలేదు. ఎందుకంటే, మీకు అసలు వ్యవసాయమే పనికి రాదు. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ వర్క్‌ను ప్రయివేట్ వాళ్లకు అప్పజెప్పుతున్నారు. మొత్తం ప్రయివేట్ రంగానికి అప్పజెప్పేయండి. ఈ రాష్ట్రానికి సంబంధించి రైతులను ప్రయివేట్ వాళ్లకు అప్పజెప్పేయండి.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఇప్పటికీ కూడ నూటికి 69,70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. మొత్తం జి.ఎస్.డి.పి.లో 30 శాతం వ్యవసాయ రంగం నుండే వస్తున్నది. అయితే ఒక్కొక్క సంవత్సరం వ్యవసాయం తగ్గిపోతూ, ఈ రాష్ట్రానికి సంబంధించిన జి.ఎస్.డి.పి. మైనస్ 1.7 శాతానికి తగ్గిపోతున్నది వ్యవసాయానికి సంబంధించి ఉత్పత్తులు తగ్గిపోయినపుడు. ఈ మైనస్ 1.7 శాతాన్ని కాంపౌండింగ్‌గా చేసుకొని, మరుసటి సంవత్సరం జి.ఎస్.డి.పి. 10 శాతం అభివృద్ధి సాధిస్తే, , దానిని చూచి యనమల రామకృష్ణుడుగారు చంకలు చరచుకుంటున్నారు-- మేమే ఈ 10 శాతం అభివృద్ధి చేశామంటున్నారు. అంతకు ముందు సంవత్సరానికి సంబంధించి మైనస్ 1.7 శాతం గురించి కన్వీనియంట్‌గా మరచిపోయే పరిస్థితులున్నాయి.

మ.1.30

ఒకవైపు పరిశ్రమలు మూతబడుతున్నాయి. కొత్త పరిశ్రమలు రావడం లేదు. ఆఖరుకి మన రాష్ట్రానికి, ఉదాహరణకు కాదు గానీ, అజంతా క్లాక్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ, అహ్మదాబాదులో, world's largest clock manufacturing company ఉంది. It also produces calculators and telephones. ఈ దేశంలో వర్క్‌చేయడానికి లేబర్ కాస్టు చాలా ఎక్కువ ఉందని, చైనాలో తక్కువ ఉందని, వారికి సంబంధించిన బేస్‌ను ఈ దేశం నుంచి మార్చుకుంటున్నారు. దాదాపు రూ.200 కోట్ల కంపెనీ అది. మన రాష్ట్రానికి, దేశానికి సంబంధించిన పరిశ్రమలు ఈ విధంగా ఇతర దేశాలకు తరలిపోతున్నాయి. మరోవైపు పరిశ్రమల నుంచి ప్రజలు వ్యవసాయానికి మారిపోయే పరిస్థితులు వస్తున్నాయి. పరిశ్రమల నుంచి అగ్రికల్చర్‌కు గిట్టుబాటవుతుందని మారిపోతున్నారు. మీరు పరిశ్రమలను కాదు, వ్యవసాయాన్ని కూడా పట్టించుకునే పరిస్థితి లేదు.

ఇరిగేషనుకు సంబంధించి ప్రయారిటీస్ మీకు లేవు. 1996వ సంవత్సరంలో మాకు ఆనోగోయింగ్ ప్రాజెక్టుల మీద ప్రయారిటీ ఉందన్నారు. ఇప్పటికీ ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి కావు. గోదావరికి సంబంధించిన ప్రాజెక్టులను నేషనల్ ప్రాజెక్టులుగా పరిగణించడానికి కేంద్రప్రభుత్వానికి ఉత్తరం రాశామంటున్నారు. ఉత్తరం రాయడంతోనే పని పూర్తయిపోయింది. కృష్ణా నది మీద ప్రాజెక్టులు, వెనుకబడిన ప్రాంతాలైన మహబూబునగర్, నల్గొండ, రాయలసీమ ప్రాంతాలను ముందుకు తీసుకువెళ్లవలసిన ఉద్దేశం మీకు లేదు. 5 – 6 సంవత్సరాలయ్యింది. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేశారా? హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులను కేవలం మంచినీటి ప్రాజెక్టులుగానే పెడతామంటున్నారు. అవి గాలిలో ఉన్నాయి గాని భూమి మీద లేవు.

ఈ విధంగా అన్ని రంగాలలో పూర్తిగా వైఫల్యమైన మిమ్మల్ని మా ఖర్మ కొద్దీ పెద్ద విజనరీగా చెబుతున్నారు. మరి ఆ విజన్ కనబడాలి కదా. గత 5 – 6 సంవత్సరాలుగా ఇంత అన్యాయమైన పరిస్థితులు ఉంటే దానికి కారణం నూటికి నూరు పాళ్లు మిమ్మల్ని మీరు సి.ఇ.ఓ. గా, విజనరీగా పబ్లిసిటీతో మేనేజ్ చేసుకోగలుగుతున్నారు. కేవలం పబ్లిసిటీతో. గడచిన రెండు మూడు సంవత్సరాలలో, నాకు తెలుసు, ఈ రాష్ట్రాన్ని కనీసం వందమంది విదేశీ డెలిగేట్సు వచ్చి విజిట్ చేశారు బిల్ క్లింటన్ నుంచి బిల్‌గేట్సు వరకూ. సింగపూర్ ప్రధాన మంత్రి, Vice-Chairman of Chinese Communist Party, World Trade Organisation Director General Woodrock, మీకు సన్నిహితుడు, వరల్డ్‌బ్యాంక్ ఛైర్మన్ ఉల్ఫెన్‌సన్, ఇంకా చాలా చాలా

మంది వచ్చారు. మీ అంతట మీరు దావోస్‌కి మూడు సార్లు వెళ్లివచ్చారు. మూడేళ్లలో సింగపూరు, మలేషియా, అమెరికా, చైనా, జపాన్ వంటి దేశాలు వెళ్లి వచ్చారు. వీలైన చోట్లన్నీ తిరుగుతూ ఉన్నారు.

కాకపోతే, ఫారెన్ డెలిగేట్సు వచ్చినపుడు ఒకటి ఖచ్చితంగా జరుగుతోంది. సిల్వర్‌తో గాని, సిల్వర్ కోటింగ్‌తో గాని చేసిన చార్మినార్ బొమ్మలు మాత్రం విపరీతంగా అమ్ముడు పోతున్నాయని మెమెంటో షాప్సు వాళ్లంటున్నారు. షాల్స్ దుకాణాల వారు చెబుతున్నారు. వాళ్ల వ్యాపారం మాత్రం బాగా సాగుతోంది.

ముఖ్యమంత్రి గారు ఏమంటున్నారంటే, ఇన్‌ఫర్మేషను టెక్నాలజీలోనూ, టూరిజంలో మటుకే ఉద్యోగాలు వస్తున్నాయని. 10 లక్షల ఉద్యోగాలు ఐ.టిలో ఇస్తామంటున్నారు. మాకు అభ్యంతరం లేదు. ఇవ్వండి. ఎంత ఎక్కువ వీలయితే అంత ఇవ్వండి. కాని బేసిక్ స్ట్రక్చర్సుని మాత్రం ఇగ్నోర్ చేయకండి. ఐ.టి.లో ఉద్యోగం ఎట్లా వస్తుంది; ఐ.టి. ఏ మేరకు సామాన్య మానవుడికి ఉపయోగపడుతుంది, ఇవన్నీ ఎగ్జామిన్ చేస్తే సంతోషం. మీకు అతి సన్నిహితులలో ఒకడైన బిల్‌గేట్సు ఈ మధ్యకాలంలో "లండన్ అబ్జర్వర్" లో 2000 Novermber 5th, Sunday _ఒక రిపోర్టు వచ్చింది. రెండు నిమిషాల్లో చదివి వినిపిస్తాను అధ్యక్షా.

Gates loses faith in computers. They cannot cure world's ills, admits Microsoft Boss. Edward Hellmore,New Yark and Robin Makni, London Observer, Sunday November, 5, 2000 writes: Microsoft Boss Bill Gates has renounced the machine that has made him the world's richest man. In a startling proclamation, Gates has announced that computers can do little to solve the planet's gravest social ills. The world's poorest people desperately need health-care and not Laptaps. The Declaration represents a major personal transformation for Gates who has sent software to America Hi-tech business community. Had Pope renounced capitalism, the surprise would not have been greater. Speaking in Seetal at a conference of using computers to help third world countries, Gates said, he has still had faith in the ideal that could bring about a better world, but added that he doubted that global computers or global capitalism could solve the most immediate catastrophe facing the world's poorest people. People who thought that developing countries could benefit from the e-economy had no idea what it meant to live on one dollar a day with no electricity, says Gates. You are just trying to buy food. You are trying to stay alive. The Billionair technologist became postively vitriolic about idea of using computers in the third world. The mothers are going to walk right upto the computers saying 'my children are dying. What can you do?' They are not going to sit there like a goose, e-mail or something. What they want is for their children to live. Do you really have to put in computers to figure it out. The man who is benefitted more than any one from the IT Revoluation says. This re-appraisal is extra-ordinary and comes up to several months of growing dis-illusionment in Gates about the state of the planet and the potential for technology to help it out of its current crisis.

అధ్యక్షా, నాకేమీ అభ్యంతరం లేదు. ఐ.టి. వల్ల ఏ మేరకైనా దేశంలో గాని, రాష్ట్రంలో గాని మేలు పొందగలిగితే పొందండి. గాని please don't neglgect the core sectors. please don't neglect agriculture. Please don't neglect irrigation. Please don't neglect power. Please don't neglect industry. Please don't neglect the social welfare of the down-trodden. సమాజంలో అతి పేదవాడు ఎలా బ్రతుకుతున్నాడనేది ఆలోచన చేయండి. కేవలం, Endless talk of e-Governance, e-Mail, e-Commerce and so many other related phrases of IT. కేవలం వీటితో మా కడుపులు నిండవు. మీ ప్రోపగాండా వల్ల ఆఖరుకు హైదరాబాదు వచ్చినపుడు బిల్‌క్లింటన్‌ను నమ్మించారు. Through the use of Internet డ్రైవింగ్ లైసెన్సెస్ వస్తున్నాయని నమ్మించారు. బిల్ క్లింటన్‌గారు అమెరికాలో మాట్లాడుతూ, హైదరాబాదు పేరు గుర్తుకు రాలేదనుకుంటా, I had gone to another city in India. There, one can get through e-Mail his driving licence. One need not go to Revenue Office to buy it, అన్నాడు. అక్కడైతే డ్రైవింగ్ లైసెన్సులు రెవెన్యూ ఆఫీసులో కొనే పద్ధతేదో ఉందట.

మ . 1 .40

DR. Y.S.RAJASEKHAR REDDY: 'In India he had gone to another city where through e-Mail you will get driving licence' అని ఆయన అన్నప్పుడు బాబు ఆయనను కూడా ఫూల్ చేశారంటే మరి, it is a wonderful game.

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు ః ప్రపంచంలో అందరినీ మెప్పించగలుగుతున్నాను, భారతదేశంలో అందరినీ మెప్పించగలను గానీ రాజశేఖర రెడ్డిగారిని మెప్పించడం మా వలన కావడంలేదు . మా వలన కాదు .

DR. Y.S.RAJSEKHAR REDDY: Thanks a lot for the compliment of the Chief Minister. మన ఇద్దరికీ గడిచిన 23, 25 సంవత్సరాల నుండి సంబంధం వుండడం వలన మీ పుట్టుపూర్వోత్తరాల నుండి ఈరోజు వరకు మీ పరిస్థితులు నాకు తెలుసు కాబట్టి మీరు నన్ను ఈ జీవితంలో ఫూల్ చేయలేరు . మరో జన్మ అంటూ వుంటే అప్పుడు చేస్తారేమో గానీ ఇప్పుడు మాత్రం చేయలేరు . ఎంతమందిని ఎన్ని రకాలుగా మోసం చేస్తారు మీరు ? ఎప్పుడూ కూడా ఏ దేశానికి సంబంధించిన పెద్ద ఇండస్ట్రియలిస్ట్ ఎవరు దొరుకుతారా అప్పుడు ఏవిధంగా ముందుకు పోదాము అని ఆలోచిస్తారు . బిల్ గేట్స్, బిల్ క్లింటన్ గార్ల కంపెనీలలో ముఖ్యమంత్రిగారు ఉండాలని కోరుకుంటారు గానీ దేశానికి సంబంధించిన సామాన్య మానవుడి కంపెనీ వుండాలని కోరుకోరు . ముఖ్యమంత్రిగారి ఆఫీసులో ఎవరికయినా వెంటనే అపాయింట్‌మెంట్ దొరకాలంటే వారు మంచి ఇండస్ట్రియలిస్ట్ అయి వుండాలి . మంచిదే . ఇక్కడ కూడా రాహుల్ బజాజ్ , అంబానీ వంటి వారికి వీలున్న చోటల్లా ప్రెజెంటేషన్ చేస్తారు . ప్రెజెంటేషన్ చేయడంలో బాగా గొప్ప . ఏదో ఒకవిధంగా ఈ ప్రెజెంటేషన్లన్నీ చూచిన సోమనాథ్ చటర్జీగారు అన్నారు, ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా ఉందనే ఇంప్రెషన్‌లో వారు వున్నారు . ఈ ఎకనమిస్ట్ చెప్పేది 'No. No.How can it be? Such a high-flying Chief Minister you have. How can that be? I am quite sure that sizeable portion of foreign direct investments must have flown into Andhra Pradesh.' అంటారు సోమనాథ్ చటర్జీ, the Floor Leader of Communist Party of India (Marxists) in Lok Sabha. నిజంగా ఎవరన్నా పంపితే They can get carried away by the banners, and arches inviting them to the IT Capital. వారి తలలు మొత్తం బ్రెయిన్‌వాష్ చేస్తారు . అందులో ఏమాత్రం ఇబ్బంది ఉండదు . నిజంగా ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఏమేరకు వచ్చింది అనే విషయాన్ని గమనించితే పేజి 68 లో .....

(అంతరాయం )

విప్‌గారూ, మీరు ఇచ్చిన బుక్ తప్ప నా స్వంత కవిత్వం ఏమీ లేదు . మీరిచ్చిన బుక్‌లలోని పనికిమాలిన సమాచారమంతా చెబుతున్నాను . గడచిన 4 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని ఎక్కడ నుండి ఎక్కడకు దిగజార్చారు అనేది మీరు ఇచ్చిన పుస్తకం నుండి కోట్ చేస్తున్నాను .

మేడమ్ స్పీకర్ ః కన్‌క్లూడ్ చేయండి .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః సరే కూర్చుంటాను . రేపు అవకాశం ఇస్తారా ?

మేడమ్ స్పీకర్ ః ముగించండి . ఇప్పటికే ప్రారంభించి గంటన్నర అయింది . How much time you want?

DR. Y.S.RAJASEKHAR REDDY: I may require half-an-hour or one-hour.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I want to make a submission through you.

The time of the House is divided according to the strength of the Party in the House. This is the accepted Parliamentary practice. If the Leader of Opposition wishes to talk for 4 or 5 days he may be permitted to speak within the time allotted to their Party. Then he may be a single speaker from their Party. We have no objection to that.

Besides that, I want to bring the Parliamentary practice on this aspect to your notice. New Edition page 706 says, 'During the general discussion on the Budget, the Speaker normally prescribes time limit for speeches. The time limit is usually 15 minutes for each member excepting the Leaders of Parties and the Finance Minister. The former can have 30 minutes within the overall time limit available to the Parties while the Finance Minister is allowed as much time as he likes for his reply to the debate.' We are Parliamentarians. ....

మేడమ్ స్పీకర్ ః త్వరగా ముగించండి . 15 నిముషాలలో ...

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః 15 నిముషాలలో కాదమ్మా

మేడమ్ స్పీకర్ ః రేపు అవకాశం ఇవ్వడం కుదరదు . 15 నిములలో కన్‌క్లూడ్ చేయండి .

డా . వై . ఎస్ రాజశేఖర రెడ్డి ః గడచిన 5 సంవత్సల నుండి ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ విషయం ప్రస్తావన చేస్తే 1995 లో మొత్తం ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ రు . 6720 మొత్తం దేశానికి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు వచ్చింది రు 56 కోట్లు . 1996 లో రు 8431 కోట్లు ఇండియాకు వస్తే ఆంధ్రప్రదేశ్‌కు వచ్చింది రు 725 కోట్లు . 1997 లో రు 12,000 కోట్లు వస్తే మన ఆంధ్రప్రదేశ్‌కు రు 240 కోట్లు రావడం జరిగింది . 1998 లో మొత్తం రు 8400 కోట్లు వస్తే ఆంధ్రప్రదేశ్‌కు రు 188 కోట్లు, 1999 లో రు 9000 కోట్లు వస్తే ఆంధ్రప్రదేశ్‌కు రు 390 కోట్లు వచ్చింది . మొత్తం మీద గడిచిన 5 సంవత్సరాల ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ మన హై ఫ్లైయింగ్ చీఫ్ మినిస్టరుగారు గురించి గానీ, ప్రాపగాండ గురించి చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు విపరీతంగా పెట్టుబడి వచ్చినట్లు కనబడుతుంది . విపరీతంగా ఆంధ్రప్రదేశ్, ఆర్థికంగా, పారిశ్రామికంగా, సాంకేతికంగా ముందుకు పోతుంది అనుకుంటారు ఎవరయినా కూడా కానీ గడిచిన 4 సంవత్సరాలలో రు 44,669 కోట్లు ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ వస్తే మన రాష్ట్రానికి కేవలం రు 1603 కోట్లు అంటే కేవలం 3 .59 శాతం వచ్చింది . ఇది మన జనాభానిష్పత్తిలో వచ్చిందా, ఏరియాకు సంబంధించి వచ్చిందా, రాష్ట్రానికి సంబంధించి వచ్చిందా చెప్పమనండి. Even in attracting investments, మిగిలిన ప్రాంతాల నుండి అంటే ఇతర రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి వచ్చిన ఒక గ్రీన్ ఫీల్డ్ మానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీ శూన్యం . మిగిలిన రాష్ట్రాలలో ఐతే రకరకాల ఇండస్ట్రీస్ రావడం జరిగింది . తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో అయితే, కొండియా, వోల్వో, ఫోర్డ్ ఇలా అదీ ఇది అనకుండా విపరీతంగా ఇండస్ట్రీలు వస్తే మన విద్యాధర రావుగారు మటుకు, ముఖ్యమంత్రిగారితో సహా విదేశాలు వెళతారు .

ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రెన్యూర్ మెమొరాండం అని సెంట్రల్ సెక్రటేరియట్‌లో ఉంటుంది . అక్కడ కొన్ని వేల కోట్ల రూపాయలతో ఇండస్ట్రీలు పెడతామని వారు వచ్చి రిజిస్టర్ చేసుకుంటే ఆ కాకి లెక్కలు చూస్తూ వచ్చాయని అనుకొని విపరీతంగా సంతోషపడి పోతుంటారు . మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రానికి సంబంధించి ఇది ఐటి క్యాపిటల్ అంటారు . దేశంలో ఐటి క్యాపిటల్ ఆంధ్రప్రదేశ్ అనే విషయంగా చెబుతారు . మన రాష్ట్రానికి సంబంధించి ఐటి ఎక్స్‌పోర్ట్స్ భారతదేశంలో 5 .88 శాతం ఉందని తెలుసు . 99-2000 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ కేవలం రు 1000 కోట్ల

మటుకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించి ఎక్స్‌పోర్ట్ చేసింది . భారతదేశం మొత్తం మీద రు 17,000 కోట్ల మేరకు చేయడం జరిగింది .
ను. 1.50

బెంగుళూరు 43% ఎక్స్‌పోర్ట్స్ చేసింది, నోయిడా 25% ఎక్స్‌పోర్ట్స్ చేసింది, తమిళనాడు 11% ఎక్స్‌పోర్ట్స్ చేసింది, మహారాష్ట్ర 6% ఎక్స్‌పోర్ట్స్ చేసింది. మనం కేవలం 5.88%లో మాత్రమే వున్నాము. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఐ.టి. సేవీ ముఖ్యమంత్రి. 5 సంవత్సరాల క్రితం ఈ రాష్ట్రం దేశంలో మూడవ స్థానంలో వుంటే, గడచిన 5 సంవత్సరాలుగా ఈయన ఎంతో కష్టపడీ, పడీ, 3వ స్థానం నుంచి 5వ స్థానానికి దిగజార్చారు, ఆఖరుకి ఐ.టి.ఎక్స్‌పోర్ట్స్‌లో కూడా.

(కాంగ్రెస్ బెంచెస్ నుంచి 'షేమ్, షేమ్' )

ఎంత కాలం కేవలం ప్రాపగాండతో, మిస్-ఇన్ఫర్మేషన్‌తో, సత్యదూరాలతోను, అర్థ సత్యాలతోనూ కాలం వెళ్లబుచ్చుతారో ఆలోచించమని కోరుతున్నాను. ఇంకొక ఇంపార్టెంట్ పారామీటర్ ఏమిటంటే, ఇండస్ట్రీస్ విషయంలో మనం చాలా అన్యాయమైన పరిస్థితులలో వున్నామని చెబుతున్నాను. Industrial employment in Andhra Pradesh is 17.43 lakhs, Karnataka 28.24 lakhs, Tamilnadu 33.38 lakhs. పారిశ్రామికంగా మొత్తం మన ఆంధ్ర రాష్ట్రంలో కార్మికులు 17.43 లక్షలు వుంటే, మన కంటె చిన్న రాష్ట్రమైన కర్ణాటకలో 28.24 లక్షల మంది వున్నారు. తమిళనాడులో మన కార్మికుల సంఖ్య కంటె రెట్టింపు వున్నారు. మన దగ్గర మొత్తం 17.43 లక్షల మంది వుంటే, అక్కడ 38,38,766 మంది ఇండస్ట్రియల్ ఎంప్లాయ్‌మెంట్‌లో వున్నారు.

గడచిన 3 సంవత్సరాలలో తమిళనాడులో దాదాపు లక్ష స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కొత్తగా వస్తే, మన రాష్ట్రంలో, మీ లెక్కల ప్రకారమే, కేవలం 10,000 వచ్చాయి. ఒక ప్రక్క 10,000 కొత్త ఇండస్ట్రీస్ వస్తే, నాకు తెలిసి, 50 నుంచి 60,000 వరకు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మూత పడ్డాయి. ఇదీ మన గొప్పతనం. 19-12-1995 నాడు, అంటే, 5 సంవత్సరాల కంటె ముందుగానే, ఈ అసెంబ్లీలో మీరు ఒక ఇండస్ట్రియల్ పాలసీ ఇస్తూ, వచ్చే 5 సంవత్సరాలలో దాదాపు రు.1.00 లక్ష కోట్ల పెట్టుబడులు వస్తాయని అన్నారు, 'టార్గెట్-2000' క్రింద. నిజంగా ఎన్ని పెట్టుబడులు వచ్చాయండీ? రు.1.00 లక్ష కోట్ల రూపాయలు టార్గెట్‌గా పెట్టుకుంటే, అందులో నిజంగా వచ్చింది రు.5,600/- కోట్లు. మన రాష్ట్రానికి సంబంధించిన ఇండస్ట్రియల్ పాలసీ పోయిన సంవత్సరం మార్చి నెలలో ఎక్స్‌పైర్ అయిపోతే, కనీసం 9, 10 మాసాలు, ఎక్స్‌పైర్ అయిపోయిన ఇండస్ట్రియల్ పాలసీని మళ్లీ కొత్తగా తీసుకుని వచ్చే ఆలోచన చేయలేకపోయారు.

మీ ఇష్టం వచ్చిన విధానాలను ఇష్టం వచ్చిన రోజున చెబుతారు. సంవత్సరంన్నర క్రితం చెప్పారు, కొత్తగా ఎవరైనా పారిశ్రామికవేత్త వస్తే, తనంతట తానుగా తన పరిశ్రమకు సరిపడే క్యాప్టివ్ పవర్ జనరేషన్‌ను తానే జనరేట్ చేసుకుంటామంటే ఒప్పుకోము అని అన్నారు. మళ్లీ రెండు నెలల క్రితం ఒప్పుకున్నామని అన్నారు. పిచ్చి తుగ్లక్ వ్యవహారం కాదా ఇదని అడుగుతున్నాను. మరి ఏరకంగా పరిశ్రమలు ప్రగతి పథంలో పోతాయి, కొత్త పరిశ్రమలు వస్తాయో ఒకసారి ఆలోచించండి. ఎవరైనా పవర్ జనరేషన్ చేసుకుందామంటే, డీజిల్ వైపు చూస్తే, డీజిల్ పైన మన రాష్ట్రంలో సేల్స్ టాక్స్ 16 % వుంది. ప్రక్కనే వున్న మహారాష్ట్రలో 4% వుంది. ఆ రకమైన పరిస్థితి వుంటే, 16 శాతం సేల్స్ టాక్స్ పెట్టి ఇక్కడ పరిశ్రమను ఎవరైనా నెలకొల్పుతారా లేకపోతే ప్రక్కన వున్న మహారాష్ట్రకు పోతాడా అనేది ఒకసారి ఆలోచించండి.

ఇంత అన్యాయం, అడ్డుగోలుగా పరిస్థితులు వున్నపుడు, మీరు చేసుకునే ప్రాపగాండను చూస్తే, ఏ మాత్రం తగ్గరు. 'కన్‌ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ' వారు ఇక్కడ ఒక పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ పెట్టారు. వారు బేసికల్‌గా ఇండస్ట్రియలిస్ట్స్. వారికి డబ్బులు తక్కువ అవుతాయేమోనని చెప్పి, రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు ఉదారంగా ఇస్తుంది. వారు దాదాపు రు.27,000/– కోట్లకు సంబంధించిన పరిశ్రమలు ఆ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ద్వారా వస్తాయని అనుకున్నారు. ముందు ఎం.ఒ.యు.లు ఏర్పాటు అవుతాయి. అందులో అన్నిటికంటె పెద్ద ఇండస్ట్రీ కాకినాడ ఎల్ అండ్ జి. ఒక్కటే రు.19,000/– కోట్లు అయితే, మిగిలినవి అన్నీ కలిపి రు.8,000/– కోట్లు. ఆ రు.19,000 కోట్ల కాకినాడలోని ఎల్ అండ్ జి కంపెనీకి సంబంధించిన అగ్రిమెంట్స్ పోయిన సంవత్సరం ఆగస్టులో అయిపోయాయి. ఇప్పుడు దానికి సంబంధించిన ఎం.ఒ.యు.లు ఎంటర్ అవుతారు. మాకు తెలిసి, ముందు ఎం.ఒ.యు.లు అవుతాయి, తరువాత అగ్రిమెంట్లు అవుతాయి. ప్రతి విషయంలోనూ అలాగే వుంది.

పరిశ్రమలకు సంబంధించిన కార్మికుల పరిస్థితి అలా వుంటే, ఆఖరికి, గ్రామాలలో వుండే రైతు కూలీల పరిస్థితి ఇంకా చాలా దయనీయంగా వుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎంప్లాయ్‌మెంట్ అస్యూరెన్స్ స్కీమ్ వుంది. కేంద్ర ప్రభుత్వం గ్రామాలలోని బీద వర్గాల వారికి పార్షియల్ ఎంప్లాయ్‌మెంట్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఇచ్చే ఎంప్లాయ్‌మెంట్ అస్యూరెన్స్ స్కీమ్‌ను కూడా మీకు మేలు కలిగే విధంగా అన్వయించుకుంటున్నారు తప్ప, గ్రామాలలోని పేద రైతు కూలీలకు మేలు వచ్చే పరిస్థితిని కలుగజేయడం లేదని మనవి చేస్తున్నాను.

ఎంప్లాయ్‌మెంట్ అస్యూరెన్స్ స్కీమ్‌కు సంబంధించిన పనిని ఎస్కవేటర్లతో చేయిస్తున్నారు. ఆ ఎస్కవేటర్లతో పనులు చేయడంవల్ల గ్రామీణ రైతు కూలీల నోళ్లు కొడుతున్నారు. నిజంగా గ్రామాలలోని రైతు కూలీలకు మేలు చేసే విధంగా ఈ కార్యక్రమం వచ్చింది కాని ఆ విధంగా కాకుండా ఎస్కవేటర్లతో పనులను చేయిస్తున్నారు కాబట్టి మీరు కేంద్ర ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. ఆ లాభాలు మాత్రం ఆ పనులు చేసే తెలుగుదేశం పార్టీ వారి జేబులలోకి వెళుతున్నాయి. మనుషులు చేస్తే, రు.100/– అయ్యే పనిని మెషిన్‌తో కేవలం రు.49.00 లతో చేయించి, మిగిలిన రు.51/– తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పచ్చ చొక్కా సోదరుల జేబులు నింపడానికి ఏ మాత్రం తక్కువ లేకుండా చేస్తున్నారు.

జన్మభూమి కార్యక్రమం మరీ అన్యాయంగా వుంది, జన్మభూమికి సంబంధించి, ఒక్క పని కూడా సక్రమంగా జరగడంలేదు, దీని ద్వారా కేవలం ప్రజలను మోసం చేస్తున్నారు, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు, రు.100/– పనులకు రు.200/–, రు.300/– కు ఎస్టిమేట్స్ చేయించుకుని, ఎస్టిమేట్స్‌ను బూస్ట్ అప్ చేయించుకుని, అందులో మా కంట్రిబ్యూషన్ కూడా వుందని అనిపించి, 30, 40 శాతం కంట్రిబ్యూషన్ వుందని అనిపించి, ఏ ఒక్క ఎర్రని ఏగాణి వారి సొంత డబ్బు ఖర్చు పెట్టకుండా, ఏ కంట్రిబ్యూషన్ లేకుండా రు.100/– పనిని రు.150/–, రు.160/– చూపించి బిల్లులు తీసుకొచ్చి తమ జేబులు నింపుకుంటున్నారు, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పచ్చ చొక్కాల వారని, దీనికి ఆడిట్ కూడా జరగడం లేదు మహా ప్రభో అంటే, మీరు పలకరు. ఇంతకు ముందు మీరెప్పుడూ ఒప్పుకోలేదు. ఈ మధ్య ముఖ్యమంత్రిగారు స్వయంగా ఒప్పుకున్నారు, జన్మభూమి పనులు సక్రమంగా జరగడం లేదని. రు.2,000/– కోట్ల రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ధారాదత్తం అయిపోయిన తరువాత తెలుగుదేశం పార్టీ పచ్చ చొక్కాల వారి జేబులు నిండిన తరువాత, ఈ వాళ ఒప్పుకుంటున్నారు. ఈవాళ ఒప్పుకునీ ప్రయోజనం లేదు.

ఎవరైనా జన్మభూమి పనులు చేయాలంటే, 50% బై వే ఆఫ్ క్యాష్, ప్రభుత్వం దగ్గర, అంటే డిపార్ట్‌మెంట్ దగ్గర డిపాజిట్ చేయాలంటే, ఒక్క రూపాయి కూడా డిపాజిట్ చేయలేదు. There were absolutely no takers. ఇది నిజం కాదా? నేను గడచిన 2, 3 సంవత్సరాల నుంచి ఘోషిస్తున్నది నిజం కాదా? దీనికి సంబంధించిన ఆడిట్ జరగడం లేదు మహా ప్రభో అంటే

పట్టించుకోలేదే? నిన్న మొన్నటి వరకు సైకిల్‌కు కూడా గతి లేని తెలుగుదేశం కార్యకర్తలు బులెట్ మోటార్ సైకిల్ మీద, మారుతి కార్లలో తిరుగుతున్నారు, ఎ.సి.లలో వుంటున్నారంటే, మీరు ఒప్పుకున్నారా, ఒప్పుకోలేదు. రు.2,000.00 కోట్లు కేవలం ఒక్క జన్మభూమి కార్యక్రమంలో అన్యాక్రాంతం అయిపోయిన తరువాత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జేబులు నిండిన తరువాత ఈ రోజు ఏ ఒక్కరైనా జన్మభూమికి సంబంధించిన పనులు కావాలంటే, కేవలం సరస్వతీ ప్రసన్నం చేస్తామంటే కాదు, లక్ష్మీ ప్రసన్నం చే యండి, డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అకౌంట్స్‌లో ఆ డబ్బును డిపాజిట్ చేయడంటే, ఎవరూ ముందుకు రారు. ఇప్పటికైనా అర్థమైందా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, ప్రతి విషయంలోనూ ఇదే పద్ధతి. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన నిధులను మీ ఇష్టం వచ్చినట్లు డైవర్ట్ చేస్తారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పథకాలను మీ సొంత పథకాలని అనిపిస్తారు. మొన్న ఈ మధ్య కాలంలో ప్రధాన మంత్రి 'గ్రామీణ సడక్ యోజన' అనే ఒక కార్యక్రమాన్ని అనౌన్స్ చేస్తే, ఇదేమిటి, వారెవరు అనౌన్స్ చేయడానికి, గ్రామాలలో ప్రజలకు నేరుగా మేలు చేయడానికి వారెవరు, వారు నేరుగా ఎన్నికైన రిప్రజెంటేటివ్స్ కాదని అన్నారు. మీరు మటుకు ఎన్నికైన రిప్రజెంటేటివ్స్. గ్రామాలలో సర్పంచ్‌లు పనులు చేయకూడదు. ఎన్నిక కాబడిన పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన వారికి ఏ విధమైన అధికారాలు వుండకూడదు. కేంద్రంలో ప్రధాన మంత్రికి అధికారాలు వుండకూడదు. కేవలం ముఖ్యమంత్రికి మటుకు సర్వాధికారాలూ వుండాలి. ఎవరు పనులు చేసినా, దానికి 'చంద్ర' అని పేటు వచ్చేటట్లు చేసుకోవాలి, సొమ్ము ఎవరిదైనా కాని. గొడ్డును ఎక్కడ కట్టినా సరే, మా దొడ్లోకి వచ్చి ఈన్తే సరి అంటారు. ఇదెక్కడి న్యాయం?
మ. 2.00

తెలుగుదేశం పార్టీకి సంబంధించి అధికారం దుర్వినియోగం ఎంత గొప్పగా జరుగుతుందో ఒక్కసారి ఆలోచించాలి. ఆఖరికి ప్రపంచ తెలుగు మహాసభను విశాఖపట్టణంలోపెడితే, అది ప్రపంచ తెలుగు మహాసభలా కాదు, ప్రపంచ తెలుగుదేశం మహాసభగా ఉందే తప్ప మరొకటి కాదు. తెలుగుదేశం పార్టీలోమెంబర్‌షిప్ చేసుకోవాలన్నా, ఆ గ్రామంలోని కార్యకర్తతో సంప్రదిస్తే, వారు చెప్పేది ఒకటే మీకు ఇల్లు కావాలా తెలుగుదేశంలో చేరండి, మీకు రోడ్లు కావాలా తెలుగుదేశంలో చెరండి, మీ మీద కేసులు ఎత్తివేయాలా తెలుగు దేశంలో చేరండి, ఉద్యోగాలు కవాలా తెలుగుదేశంలో చేరండి, చెక్ డ్యామ్‌లు కావాలా తెలుగుదేశంలో చేరండిఅని అంటున్నారు.

చేనేత పరిశ్రమ రాష్ట్రంలో అతి ముఖ్యమయినది. గ్రామీణ పేదలలో చేనేత కర్మికులు చాలా సైజబుల్ నంబర్‌లో ఉన్నారు. వారి ఇబ్బందులకు సంబంధించి అలనాటి మహాత్మాగాంధి దగ్గర నుండి ఈనాటి ప్రభుత్వం వరకు పట్టించుకోవలసిన అవసరం నూటికి నూరు పాళ్లూ ఉంది. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, చేనేత కార్మికులకు అన్ని రకాల చేయూతను అందించేది. వారికి సంబంధించి తక్కువ ధరకు నూలు ఇచ్చే ఏర్పాటు చేశాము. ప్రత్యేకంగా ఆప్కో సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. 1993–94 సంవత్సరంలో ఆ సంస్థ రు. 125 కోట్లు టర్నోవర్‌ను చేయగలిగింది. ఆ కాలంలో ఆప్కోలో కొన్న ప్రతీ వస్త్రానికి ప్రభుత్వం రిబేటు ఇచ్చేది. అది కూడా ప్రభుత్వ నిధుల నుండి ఆప్కో సరఫరా చేసేది. ఇప్పుడు అటువంటి రిబేట్ స్కీమ్స్ లేవు. చేనేత కార్మికులకు ఏ విధమయిన మేలు చేయాలని ఈ ప్రభుత్వానికి లేదు. సబ్సిడి లేక నూలు సరఫరా లేదు. సంవత్సరానికి రు. 125 కొట్లు టర్నోవర్ చేసిన ఈ సంస్థ ఇప్పుడు ఈ సంవత్సరంలో ఇప్పటివరకూ రు. 12 కోట్ల టర్నోవర్ కూడా చేయలేదు. పక్క తమిళనాడు రాష్ట్రానికి చెందిన కోఆప్‌టెక్స్ రు.200 కోట్ల టర్నోవర్ చేయగలిగింది. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా, 22 రకాల బట్టలు కేవలం చేనేత కార్మికులు మాత్రమే నేయవలసి ఉండింది. పవర్ లూమ్స్, ఇండస్ట్రీస్ వీటిని ఉత్పత్తి చేయకూడదని నిర్ధారణంగా చెబితె, ఈ మధ్య కాలంలో 22 రకాల బట్టలను, 11 రకాల బట్టలకే కుదించివేస్తే, అసలు ఆ 11 రకాల బట్టలు ఖచ్చితంగా చేనేత రంగం వారు ఉత్పత్తి చేస్తున్నారా, లేదా? రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగానూ పట్టించుకోవడం లేదు. ఆఖరికి చేనేత కార్మికులు ఆకలి చావులు చస్తూ ఉన్నారు. కుటుంబం అంతా ఉదయం

నుండి సాయంత్రం వరకూ పని చేసినా, వారికి రు.50, రు.60 కూడా గిట్టడం లేదు. అసలు ఇంతకన్నా దయనీయమయిన పరిస్థితి ఉందాఅని అడుగుతున్నాను.

ఇక లిటరసి రేటు చూసినట్లయితే మన రాష్ట్ర పరిస్థితి అర్థమవుతుంది. కేరళ 90 శాతం, తమిళనాడు 63 శాతం, కర్ణాటక 57 శాతం, ఆంధ్రప్రదేశ్ 45 శాతం మాత్రమే ఉంది. ఇక ఇక్కడ అక్షర సంక్రాంతులు ఏమయ్యాయి. అక్షర ఉగాదులు ఏమయ్యాయి? ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన ఘన కీర్తి ఈ విధంగా ఉంది. ముఖ్యమంత్రిగారు ఎప్పుడు పడితే అప్పుడు టెలి కాన్ఫరెన్సులు అంటారు. ఈ మధ్య కాలంలో ఇవి పెద్దగా ఉపయోగపడడంలేదని ఆయనే స్వయంగా ఒప్పుకున్నారు.

ఇన్ని రకాల ఇబ్బందులు ఈ రాష్ట్రంలో ఉంటే, మొన్నీమధ్యనే, ముఖ్యమంత్రిగారు దుబాయికి వెళ్లి గంగవరం పోర్ట్ ఎవరికో అమ్మాలని ఆలోచన చేశారట. ఇది పూర్తిగా తెలియదుకానీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ప్రభుత్వ ఆస్తులు ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ ఏ విధంగా అమ్ముతామనే ఉన్నారు. నాకు తెలిసినంతవరకూ ప్రపంచంలో ఇంతకన్నా బెటర్ సేల్స్‌మ్యాన్ ఎవరూ లేరని అంటున్నాను. కాకినాడ పోర్ట్ అమ్మారు. రాష్ట్రానికి సంబంధించి లాభం గడిస్తున్న పోర్ట్‌ని ఒక్క ఎగ్రిమెంట్ కూడా లేకుండా ఎవరికి అమ్మివేశారో, ఎల్ అండ్ టికని అన్నారు, మరొక విదేశీ సంస్థకని అన్నారు. ఆఖరికి ఆ ఆస్తి ప్రస్తుతం ఎవరి మేనేజ్‌మెంట్‌లో నడుస్తోందంటే, ఒక శ్రీనివాస్‌అనే రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తి వాణిజ్యశాఖామాత్యులకు అల్లుడు, ముఖ్యమంత్రిగారికి సన్నిహితుడు అయిన అతని ఆధ్వర్యంలో ఉంది. ఆయన ఆధ్వర్యంలోనే కాకినాడ పోర్ట్ నడుస్తోంది.

దాదాపు ఇదే కోవలో నిజాం షుగర్ ఫ్యాక్టరి అమ్మే కార్యక్రమాన్ని వదిలిపెట్టారు. గోదావరి ఫర్టిలైజర్స్ ఫ్యాక్టరీని అమ్మే కార్యక్రమం కూడా దగ్గరలోనే ఉందట. గంగవరం పోర్ట్‌ని అమ్మే కార్యక్రమం దుబాయిలో ప్రిలిమినరి అండర్‌స్టాండింగ్‌కి రీచ్ అయినట్లు సమాచారం వచ్చింది. కనీసం అసెంబ్లీ బిల్డింగ్‌ని, సెక్రటేరియట్ బిల్డింగ్‌ని మేము అధికారంలో ఉన్నంత వరకూ ఖచ్చితంగా అమ్మే సమస్య లేదని చెప్పగలుగుతారాఅని తమ ద్వారా వారిని ప్రశ్నిస్తున్నాను? దయచేసి ఈ విషయంలో ఒక్క అష్యూరెన్స్ మాకు ఇప్పించండని తమద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

అవినీతి విషయం గురించి చెప్పదలచాను. ఒక ఆరు మాసాల సమయం ఇవ్వండి, మా మంత్రులు సర్దుకుంటారని అంటున్నారు. 6 మాసాల్లో అవినీతి అంతమొందించనట్లయితే డిస్‌మిస్ చేస్తామంటారు. ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు స్వయంగానే అన్నారు. నాకు ఉన్నది ఒక్కడే కొడుకు. ఆయనకు కావలసినంత సంపాదించాను. ఇక ఎక్కువగా సంపాదించవలసిన అవసరం లేదు. నేను కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసం మేలు చేస్తానని అన్నారు. ఈనాడు మంత్రులు, శాసనసభ్యులు అంటున్నారు. ముఖ్యమంత్రిగారు వారి కొడుకుకు సంపాదించుకున్నంత మేమూ మా కొడుకులకు సంపాదించిన తరువాత, అవినీతిగా ఏ ఒక్క రూపాయి పంచుకోమని చెబుతున్నారు. ఆ కార్యక్రమం అయ్యేంతవరకూ కొంత మందికి 6 నెలలు, కొంత మందికి 1 సంవత్సరం ఇంకా పైన పట్టవచ్చు. కొంచెం సమయం వారికి ఇవ్వాలని కోరుతున్నాను.

ఈ రాష్ట్రంలో అవినీతి చూసినట్లయితే, ఒక లేబర్ ఆఫీసర్‌ని పట్టుకున్నప్పుడు వారి బ్యాంక్ లాకర్‌లో కోట్లాదిరూపాయలు ఉన్నాయి. జనార్ధన్ అనే విజిలెన్స్ ఇన్స్‌పెక్టర్‌ని పట్టుకున్నప్పుడు రు.75 లక్షలు బయటపడింది. ఈ విధంగా కరప్షన్‌కి అంతు లేకుండా పోయింది. ఏసిబికి సంబంధించి చాలా మంది కరప్ట్ ఆఫీసర్స్‌ని ఎవరయితే అవినీతికి పాల్పడ్డారో , వారి కేసు తేలేవరకూ వారికి పోస్టింగ్స్ ఇవ్వవద్దని అంటే, ముఖ్యమంత్రిగారికి లెక్క లేదు. వారికే ప్రైమ్ ప్లేసెస్ ఆఫ్ పోస్టింగ్ జరిగింది.ఇవన్నీ దయచేసి ఆలోచించవలసిన అవసరం ఉంది.

మ. 2.10

శాంతి భద్రతల విషయానికి వస్తే, రాష్ట్రములోని పోలీసులు ఎక్కడెక్కడైతే అక్రమాలు, అన్యాయాలు జరుగుతున్నాయో వాటిని ముందుగానే ప్రతి చోట పసిగట్టి వాటిని ఆపలేరు. ఆ ఆపే సంఖ్య కూడా లేదు. వీలు కూడా కాదు. కానీ, న్యాయం ధర్మం ప్రకారంగా సక్రమంగా జరుగుతున్నాయనే ఫీలింగ్ ఇస్తే, ఎక్కడైనా అక్రమాలు జరిగితే సక్రమమైన చర్యలు తీసుకొంటామని, రాగద్వేషాలకు అతీతంగా ఉంటామనే ఫీలింగ్ ఇస్తే తప్పనిసరిగా నూటికి నూరు పాళ్లు ఫ్యాక్షన్ ఏరియాల్లో కూడా విజయవంతం కావచ్చు. ఒక మంచి ఎస్.ఐ. ఉంటే అతని పరిధిలో ఏ ఒక్క ఫ్యాక్షన్‌కి సంబంధించిన సంఘటన, నేరం జరగదు. కానీ, నేడున్న పరిస్థితులేమంటే తెలుగుదేశం కార్యకర్తలపైన కేసులు మామూలుగా రిజిస్టర్ కావు. మర్డర్ తదితర కేసులు బుక్ అయినా కూడా కేసులు ఎత్తేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వారు తప్పులు చేయక పోయినా వారిపై కేసులు పెడుతున్నారు. వారికో చట్టం మాకొక చట్టం . పోలీసులు విపరీతముగా వన్ సైడెడ్‌గా ఉంటే, మంత్రో లేక శాసనసభ్యుని కనుసన్నలలో ఉంటే, వారు ఏన్ని రకాలైన అక్రమాలు చేసినా ఇబ్బంది లేదని అనిపించుకోవడం వల్లే వారు విపరీతంగా లంచగొండులౌతున్నారు. అన్యాయాలు, అక్రమాలు చేస్తున్నారు. కాబట్టే నేరాల సంఖ్య తగ్గడం లేదని మనవి చేస్తున్నాను. నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో 'సాకీ' అనే పులిని చంపితే ఇంతవరకు ఏ ఒక్కర్నైనా పట్టుకొన్న పాపానపోలేదు. ఏమి చేశారో తెలియకుండా పోతోంది. సత్యమంగళం అడవుల్లో వీరప్పన్ అనే గజదొంగ, సాండల్‌వుడ్ స్మగ్లర్ యొక్క సమస్య మాకు తెలియదు కానీ, లోయర్ ట్యాంకుబండ్ క్రింద ఉన్న 'ఇందిరాపార్క్' లో చందనపు చెట్లను కొట్టేస్తే అడిగే పరిస్థితి లేదు. దయచేసి గమనించండి. రాష్ట్రములో ఎక్కడపడితే అక్కడ గంజాయి విపరీతముగా అమ్ముడౌతోంది. విజయవాడ కనకదుర్గ అమ్మవారి నగలు మూడు సంవత్సరాల క్రితం దొంగిలించబడితే, ఆ విషయం శాసనసభలో చర్చకు వచ్చినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఏ విధంగానైనా కూపీ లాగి తప్పనిసరిగా సొమ్ము రికవరీ చేయిస్తామని చెప్పి సి.బి.సి.ఐ.డి కి యింక్వయిరీని అప్పగించారు. వారు యింక్వయిరీ చేసి, కూపీ లాగి పోయిన కనకదుర్గమ్మ సొమ్ములు ఇవే అని తెచ్చి ఇచ్చారు. తీరా చూస్తే అవి నకిలీ సొమ్ములు. ఆ రోజు కనక దుర్గమ్మ చంద్రబాబునాయుడు కలలోకి వచ్చి అడిగిందట. ముఖ్యమంత్రి చంద్రబాబు, మామూలుగా సాధారణ ప్రజలనే మోసం చేస్తావు అనుకొంటే ఆఖరుకి నన్ను కూడా మోసం చేశావే ! అన్నదట. అప్పుడు చంద్రబాబు అన్నాడుట '' మహా తల్లీ ఏమిచేయను నేను ఈ రాష్ట్రానికి అసలు ముఖ్యమంత్రిని కాను, నకిలీ ముఖ్యమంత్రిని, నేను నకిలీ నగలు కాకుండా అసలు నగలు ఎట్లా ఇస్తాను'' అన్నాడుట. దయచేసి ఆలోచించండి.

(అంతరాయం )

ఈ రాష్ట్రానికి సంబంధించి కనీసం గవర్నరుగారైనా, రాష్ట్రానికి ఇన్ని రకాలైన ఇబ్బందులు ఉంటే, అప్పుల ఊబిలో కూరుకుపోతుంటే ఏ ఒక్క రంగములో అభివృద్ధి సాగకపోతుంటే ప్రతి చోట తిరోగమనం కనిపిస్తుంటే, పెద్ద ఆర్థిక శాస్త్రవేత్తైన గవర్నరుగారు.... నేను గవర్నర్ ప్రసంగంపై మాట్లాడలేక పోయాను. వరల్డ్ రినౌన్డ్ ఎకానమిస్ట్, రిజర్వు బ్యాంకు గవర్నరుగా, ప్లానింగ్ బోర్డు మెంబరుగా, ఐ.ఐ.ఎమ్. (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ) డైరెక్టరుగా పని చేశారు. పెద్ద ఆర్థిక వేత్తగా మనందరకు తెలిసిన ఆయన ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రిని, ఆర్థిక మంత్రిని పిలిచి మీ పరిస్థితులు బాగాలేవు, ఈ రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక విధానం అస్తవ్యస్తముగా ఉందని ఎందుకు చెప్పలేకపోతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఆ కాలములో ఒకసారి నెహ్రూని ఆరోజు ఉన్న దేశాధ్యక్షులు శ్రీ సర్వేపల్లి రాధకృష్ణన్ పిలిచారుట. ఆయన పిలిచి చైనీస్ అగ్రెషన్ జరిగినప్పుడు భారతదేశం తీసుకోవాల్సిన చర్యలు తీసుకోలేకపోయింది. కాబట్టే భారత భూ భాగం కోల్పోవలసి వచ్చిందనీ, యుద్ధములో భారత సైన్యాలు ఇబ్బంది పడ్డాయని ఆయన చెప్పారుట. స్టేచరులో లెఖ్ఖేసుకొంటే సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి కంటే నెహ్రూ గారిదే పెద్ద స్టేచరు. అటువంటి నెహ్రూ లాంటి వారిని సర్వేపల్లి రాధాకృష్ణన్ పిలిచి, గన్ డౌన్ ఇచ్చి చెప్పగల్గినప్పుడు, ఇటువంటి పరిస్థితి వచ్చినప్పుడు మన గవర్నర్ గారు ఎందుకు చేయలేకపోయారు.

SRI K.VIDYADHAR RAO : Madam I have a point of order.

MADAM SPEAKER: What is your point of order?

SRI K.VIDAYADHARA RAO (Chintlapudi) : We have certain rules and guidelines. I am sure, the Leader of the Opposition is very well aware that Governor's name is not to be discussed in any Debate. If he goes on record questioning the credentials of the Governor and asking the Governor as to why he is not in a position to advise the Chief Minister, it is not good. It is also not in good taste. I did not interfere with him when he mentioned my name though he was misquoting without knowing anything as to what is happening in the surrounding States regarding procurement and other things because I did not want to waste the time. But now, he goes on Constitutional breakdown. It should not be allowed.

శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- నేను గవర్నర్ గార్ని విమర్శించడం లేదు. In fact, I am taking a similie with Dr.Sarvepalli Radhakrishnan. నేను గవర్నర్‌ని కొంచెం కూడా విమర్శించలేదు. నేను భారతంలో తిక్కన విరచిత ఒక పద్యం చెపుతాను. సారపు ధర్మమున విమల సత్యము, పాపము చేత, బొంకుచే భారము పొందలేక బెడ బారినదైన అవస్థ దక్షులు యవ్వారులు ఉపేక్ష చేసిరి, అవి వారల చేటుకు గాని, ధర్మ నిష్టామయ్యు, సత్య శుభదాయకమయ్యన్ దైవముండెడున్. అన్ని రకములుగా దేవుడు తప్పని సరిగా ఆదుకొంటాడు. ద్రౌపది వస్త్రాపహరణము జరిగినప్పుడు కూడా దక్షత, విజ్ఞత కల్గిన భీష్మ, ద్రోణ, కృపాచార్యుడు లాంటి పెద్దలు సత్యము, ధర్మం అభాసుపాలౌతున్నప్పుడు అక్కడే ఉండికూడా ఉపేక్ష చేస్తే, అది వారికి చేటు ఔతుంది. కానీ ఏదో ఒక రోజున భగవంతుడు సత్యాన్ని, ధర్మాన్ని నిలబెడతాడు. కానీ, ఆ నిలబెట్టలేకపోయిన దక్షులకు అపఖ్యాతి తప్ప మరొకటి కాదని చెపుతూ ఈ రాష్ట్రాన్ని అన్నివిధాలుగా ఆ భగవంతుడే కాపాడాలి. ఆ భగవంతుడే కాపాడే పరిస్థితి తొందరగా రావాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

MADAM SPEAKER: The House is adjourned to meet again tomorrow at 8.30 a.m.

(Then the House adjourned at 2.17p.m. to meet again at 8.30 a.m on 23rd February, 2001.)

-----